
ఆంధ్ర సచిత్ర వారపత్రిక

2-10-81
125 పైసలు



"బడికి వెళ్లే పిల్లల్లో పదింట ఏడుగురికి పిప్పి పళ్లున్నాయి."

—స్కూల్ సర్వే, మార్చి 1978
ఇండియన్ డెంటల్ అసోసియేషన్



పంటి నొప్పి దంత క్షయానికి సూచన. మీ నోటిలో ఉండే సూక్ష్మజీవులు ఆహారపు తునకలను హానికరమైన అమ్లాలుగా మారుస్తాయి. ఆ అమ్లాలు మీ పళ్లమీద దాడిచేసి వాటిని నొప్పి కలిగించే పిప్పి పళ్లుగా మారుస్తాయి.

వాడండి ఫ్లోరైడ్‌గల సిగ్నల్ 2 పిప్పిపళ్లను అరికడ్తుంది

ఫ్లోరైడ్ గల సిగ్నల్ 2 దంత క్షయాన్ని రెండు విధాలుగా అరికడుతుంది: పిప్పి పళ్లకు కారణమైన నోటి అమ్లాలను తయారుచేసే సూక్ష్మజీవులను నిరోధిస్తుంది, పంటి ఎనామెల్‌తో కలిసి దాన్ని మరింత గట్టి పరుస్తుంది—పిప్పి పన్ను కాకుండా, మరింత బాగా నిరోధించ గలిగేలా. దానికి కారణం, పిప్పి పళ్లు కాకుండా చూసే ప్రత్యేక పదార్థం ఫ్లోరైడ్, అద్వితీయమైన సిగ్నల్ సూత్రీకరణలో అత్యుత్తమంగా పనిచేయడమే.

ఇప్పుడే—మరీ ఆలశ్యం కాకుండానే—తెచ్చుకోండి సిగ్నల్ 2. అది మీ కుటుంబంలోని వారి పళ్లు పిప్పి పళ్లు కాకుండా కాపాడుతుంది.




పిప్పి పళ్లను నిరోధించడంలో మరే టూత్‌పేస్టూ దీనికి సాటిరాదు.

హిందూస్తాన్ లీవర్‌వారి విశిష్ట ఉత్పత్తి.

LINTAS-SG2-23-2315 TL

లోకంపోకడ * డిమెన



ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :

దేశోద్ధారక కాశీనాధుని

నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం : 1908

శివలెంక శంభు ప్రసాద్

సంపాదకుడు :

[1938 – 1972]

శుక్రవారం : 2-10-'81

దుర్మతి నామ సం. ఆశ్వయుజ శు. చవితి

సంపుటము 75 : సంచిక 4

సంపాదకుడు :

శివలెంక రాధాకృష్ణ

*

పోస్టులో ఏడాది చందా రు. 67-60

ఆరు మాసాల చందా రు. 33-80

విడిప్రతి వెల రు. 1-25 పైసలు

ఆంధ్రపత్రిక కార్యాలయము

గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

ముఖచిత్రం :

"రామలక్ష్మణులు"లో

కృష్ణంరాజు, జయసుధ

కథలు :

వయసు పిలిచింది ... 9

ప్లాస్టిక్ గిన్నె ... 14

కాంపిటీషన్ ... 52

సీరియల్ కథలు :

నర్సింగ్ హోం ... 20

శిగరమథనం ... 42

వ్యాసాలు, శీర్షికలు :

లోకం పోకడ — 4, ఉత్తరాలు — 6, శిలాక్షు విద్యార్థి — 7, సినిమా — 30, బొమ్మల మహాభారతం — 50, ప్రశ్నావళి — 51, వారఫలం — 59, డాక్టర్ సలహాలు — 60, హా వరాక్ హాట్ బుక్ — 62, ...వం — 66.

మిల్క్‌మెయిడ్

రుచికరమైన పాల తయారీకి

అతి రుచికరమైన పాలకోసం
3 అనువైన పద్ధతులు.

400 గ్రా. మిల్క్‌మెయిడ్ డబ్బాను
తెరవండి.




అందులో వున్నదాన్ని 2 లీటర్ల పాత్రలో
పోయండి.



ఖాళీ అయిన మిల్క్‌మెయిడ్ డబ్బాతో
కొలిచి 3-4 రెట్లు మీ రుచిని అనుసరించి
నీళ్లు కలపండి. బాగా కలపండి. అత్యంత
రుచికరమైన తీయని పాలు మీకు
లభిస్తాయి.



ఇప్పుడు చెప్పినట్లు కలిపిన పాలు వంట
పదార్థములు చేయడానికిని మరియు
సాధారణ వాడకమునకు మాత్రమే.



కావలసిన విధంగా రుచి
కరమైన తీయని పాలను
తయారుచేసుకున్న
తర్వాత, ఆ పాలతో మీరు
పాయసం, మిల్క్‌షేక్స్,
రాజ్‌భోగ్, బర్ఫీలాంటి నోరూ
రించే రుచికరమైన తీపి తినుబండా
రాల్ని తయారుచేసుకోండి. మిల్క్‌
మెయిడ్‌లో తీపి వున్నది. ధరలు
పెరిగిపోతున్న ఈ రోజుల్లో
మీకు పంచదార
ఖర్చు కలిసివస్తుంది
కూడా.

మిల్క్‌మెయిడ్
అతి రుచికరమైనది

CAS-500R

ముఖచిత్రం

కొత్తనటి రాధ ముఖచిత్రంతో వెలువడిన ఈ వారం పత్రిక అత్యంత ఆకర్షణీయంగా ఉంది. సాంప్రదాయసిద్ధమైన నృత్యభంగిమలో నిండుగా ఉంది. సినీ పేజీలలో థియేటర్ల గూర్చి వివిధ దేశాలలో అవి వెలిసి ఉన్న వివరాల్ని ఎంచక్కా తెలియజేశారు.

పెమ్మరాజు నరసింహారావు (హైదరాబాద్)

కథలు

28.8.81 వారపత్రిక చాలా బాగుంది. అందు లోని కథలలో ఆశలు అంతస్తులు చాలా బాగుంది.

చిన్నారావయ్య [బొంబాయి]

* * *

28.8.81 సంచికలో తల్లిమనసు కథ ఎంతో బాగుంది.

కె. ఉమాదేవి [భోగాపురం]

* * *

కొత్తనటి రాధ ముఖచిత్రంతో వెలువడిన 4.9.81 నాటి ఆంధ్ర సచిత్ర వారపత్రిక చాల బాగా ఉంది. వాణిలకి మంగళవారం, హార్ట్ సీక్ కథలు చాల బావున్నాయి. రచయితలకు నా ధన్యవాదాలు.

ఇసుకపట్ల ఆనంద్ (విశాఖపట్నం)

* * *

28.8.81 నాటి ఆంధ్ర సచిత్ర వారపత్రిక లోని కథలు అన్నింటిలోను ఆశలు అంతస్తులు కథ మనస్సుల్ని ఎంతగానో ఆకట్టుకుంది. ముఖ్యంగా ఇది నేటి ఈ కాలం మధ్య తరగతి కుటుంబాల వారికి ఎంతో సరిపోతుంది.

ఎం. పద్మావతి, సి. వి. వరలక్ష్మి [సంపర]



28.881 సంచికలో సీతాలక్ష్మి రాజా గారి 'తల్లిమనసు' కథ చాలా బావుంది. ఈ కథను ఒకటికి రెండుసార్లు చదవాలనిపించింది. అంతే మీరే అర్థం చేసుకోండి.

విజేంద్రనాథ్ ప్రసాద్ [ఆదోని]

* * *

28.8.81 సంచికలో తల్లిమనసు, నిలువు దోపిడి, ఆశల అంతస్తులు ఈ మూడు కథలు బాగు న్నాయి. ఇటువంటి కథలు ప్రచురించడం ఎంతైనా అవసరం.

పి. వరలక్ష్మి [కృష్ణాపురం]

* * *

28.8.81 నాటి పూసవ్ ఫిల్మ్‌ను చాలా ఆకర్షణీయంగా ఉంది. తల్లి మనసు కథ చాలా బాగుంది సినిమా విశేషాలు కూడ ఆకర్షణీయంగా ఉంటున్నాయి.

కె.వి.ఆర్. (ఖమ్మంపూర్)

* * *

28 8.81 మా (నా) ఆంధ్రసచిత్ర వారపత్రిక చాలా ఆకర్షణీయంగా వున్నది. ముఖ్యముగా కథలలో విశ్వభరత్‌గారి "నిలువుదోపిడి చాలా బాగుంది.

కె. మహబూబ్ బాషా (కేముకల్లు)

28.8.81 తేదీ ఆంధ్ర సచిత్ర వారపత్రికలో కథలలో 'తల్లి మనసు' చాల బాగున్నది. కాలేజీలో చేరే విద్యార్థి యొక్క మార్పులు బాగా చెప్పేరు.

ఆశల అంతస్తులు కథలో రచయిత కోలకొండ సత్యానంద్ గారు కథను సహజముగా వ్రాశారు.

నరహరిసెట్టి వివేకానందకృష్ణ (మచిలీపట్నం)

* * *

ఆంధ్రపత్రిక 4—9—81 సంచికలో కథలు బాగున్నవి. ఈ వారం కథలలో నాతో నేను మమ్మల్ని ఆకట్టుకుంది. చిత్రం కూడా బాగున్నది.

నిరుపమ, శైలజ [హైదరాబాద్]

* * *

కొత్త నటి రాధ ముఖచిత్రంతో వెలువడిన 4—9—81 నాటి ఆంధ్ర సచిత్రవారపత్రిక అత్యంత ఆకర్షణీయంగా ఉంది. ముఖ్యంగా ఉమామహేశ్వరరావుగారి "ఆదర్శం" కథ చాలా బాగుంది.

కె. తులసీరావు (గొజాలగుంట)

సీరియల్

మా అభిమాన ఆంధ్ర సచిత్ర వారపత్రికలో కొత్త సీరియల్ సాగరమథనం మా మనస్సుని ఎంతో ఆకట్టుకున్నది. మళ్ళీ పత్రిక ఎంత త్వరలో వస్తుందా అని ఎదురుచూస్తూ ఉన్నాము.

ఎ. మహబూబ్, (అనంతపురం)

* * *

4—9—81 తేదీ ఆంధ్ర సచిత్ర వారపత్రిక చాలా బాగుంది. సాగర మథనం సీరియల్ ప్రారంభంలోనే మామనసును ఎంతో ఆకట్టుకున్నది. రచయిత్రి మారెళ్ళ ఉమాదేవికి మా హృదయపూర్వక అభినందనలు.

కె. సుధ, కె. ఉదయ, దేవి ఉమాదేవి (భోగాపురం)

* * *

4—9—81 నాటి ఆంధ్రసచిత్ర వారపత్రిక చదివాను. ప్రారంభమయిన "సాగరమథనం" సీరియల్ చాలా ఇంటరెస్టుగా ఉంది. మారెళ్ళ ఉమాదేవిగారికి నా అభినందనలు. నర్సింగ్‌హోం సీరియల్ కూడ చాలా బాగున్నది.

పి. ఆర్. వి. గోపాల్ చౌదరి (తాడిపత్రి)

* * *


ఈ వారం సంచిక 4—9—81 కొత్తనటి రాధ ముఖచిత్రంతో చాలా ఆకర్షణీయంగా ఉంది. సాగరమథనం కొత్త సీరియల్ చాలా ఆసక్తికరముగా ప్రారంభమయినది.

గోపాలకృష్ణ, విష్ణుకుమార్ (మైసూర్)

* * *

సాగరమథనం సీరియల్ ప్రారంభంలోనే ఎంతో ఇంటరెస్టుగా వుంది. చివరివరకు బావుంటుందని పాఠకుల హృదయాలలో ఆశారేఖ ఉదయించింది.

రాజా అప్పారావు (పార్వతీపురం)



ఫాలాక్షుని డైరీ

పిచ్చి కోపం !

మద్రాసు పూనమల్లి హైరోడ్డులో 22 ఏళ్ల ఓ అమ్మాయి ఓ బస్‌స్టాపువద్ద నిలబడి, వున్నదట. ఆమెకు అసందర్భంగా పిచ్చి కోపం వస్తుందన్న విషయం తెలిసిన కొంతమంది విద్యార్థులు "అమ్మడూ ముఖం కమిలి పోయింది. కాస్త పౌడర్ అద్దుకోరాదూ." అన్నారట. దాంతో ఆమెకు కోపంవచ్చి సర్రున పమిట తీసి, జాకెట్టు బాడీవిప్పి కింద పారేసి, అంతతో ఆగక చీర విప్పి, లోపల పరికిణీకూడా విప్పి, ఆ లోపలున్న లాగూ కూడా విప్పేసి, నగ్నంగా నిలబడి "నేను యిలాగే నిలబడ్తాను" అందట. ఈదృశ్యం చూడ్డానికి నేను యిక్కడున్నట్లు చూపరులొచ్చే సరికావె నడిరోడ్డు మీద పరుగు ఆరంభించిందట. దీనికి ముగ్గుడవని ఓ ఆటో రిక్షా అతను ఆమెకు తన లుంగి పంచె అందిస్తే ఆమె నిరాకరించిందట. ఆ లోగా పోలీసులు పట్టుకుని కిల్‌పాక్ మెంటల్ ఆసుపత్రికి పరీక్షకు పంపేరట.

అర్భకుల జన్మరహస్యం !

పిల్ల పెద్దమనిషి అవగానే బాబోయ్ పెళ్లి చేసెయ్యాలని ఆ పిల్ల తలిదండ్రులు భయపడి గబుక్కున పెళ్లి చేసి, గుండెల మీద కుంపటి దించుకున్నాం బాబూ అనుకుంటారు. మానవ శరీర శాస్త్ర ప్రకారం, స్త్రీ శరీర శాస్త్ర ప్రకారం స్త్రీ పెద్దమనిషి అయిన ఆరేళ్ల తరువాతే ఆమె దాంపత్య జీవితానికి అర్హురాలవుతుందట. ఆమె అంతకు ముందే వివాహిత్తై బిడ్డలు కనడం వల్ల ఆమె ఆరోగ్యం, ఆమె కన్న సంతానం ఆరోగ్యం కూడా అంతంత మాత్రముగానే వుండటమే గాక, రాన్రానూ తరతరాల పిల్లలూ అర్భకులుగా తయారవుతారని విజ్ఞానులంటున్నారట.

పాపం ! పాంథుడు !

లండను విమానాశ్రయంలో 53 ఏళ్ల జాన్‌హారిసన్ అనే ఒకావిడ ఓ మూల కూర్చుని పెద్ద కత్తితో పళ్ల మధ్య చిక్కుకున్న ఆహార పదార్థ శేషాలను పీక్కుంటోందట. ఇది వింతగా కనుపించి ఓ పాంథుడు ఆగి,తేరిపార చూసేసరికా జన్యని ఎగిరి గంతేసి అతన్ని ఒకే ఒక్క పోటు పొడిచిందట. కాగల కార్యమంతా అయ్యాక కోర్టు ఆమె తాగిన మత్తులో ఆ పని చేసినట్టు పసిగట్టి పాంథునికి 750 పౌనులు అపరాధం చెల్లించమన్నదట.

నమ్మకని వమ్ము చేసిన బాబా !

బస్తరు ఆటవిక జాతికి చెందిన కాంలి వాం అనే అతను బాబ హరిదాస్‌గామారి ఆ కులపు వారందరూ ఆశ్చర్యపోయేలా చాలా గొప్పవాడిగా చెలామణి ఆయ్యాడట.అతను అలనాటి బస్తర్ మహారాజా ప్రవీణచంద్ర భంజాదేవ్ అవతారమని, ఆయనే తిరిగి పుట్టారని అంతా నమ్మేవారట.ఈబాబా,అలనాటి మహారాజా ఒకే పోలికలో వుండేవారట.ఆయనే తిరిగి బాబాగా జన్మించినట్లు బస్తరు ప్రాంతవాసులంతా నమ్మేవారట. ఆ బాబాగారు యిటీవల తన దర్శనార్థం ఏకాకిగా వచ్చిన ఓ అమ్మాయిని బలాత్కరించి, చెరిచి, తన కామవాంఛను తీర్చుకున్నాడట. ఒరిస్సాకు చెందిన కోరాపుట్‌జిల్లాలోని రాయపూరులో తన ఆశ్రమంలో విశ్రాంతి తీసుకుంటున్న ఆ బాబాగారిని ఉమర్‌కోట పోలీసు అరెస్టు చేసిందట.

నల్లమందు దొరక్కపోతే... !

జైపూరు—టాంక్ రోడ్డుమీద జైపూరు వైపు ప్రయాణం చేస్తున్న ఓ జైపూరు రోడ్‌వేస్ బస్సును ఓ యిద్దరు సబ్ ఇనస్పెక్టరులు, ఆరుగురు కానిస్టేబుల్సు ఆపి అందులో నల్లమందు రవాణా జరుగుతోందేమోనని వెతికి ఏమీదొరక్క విసుగెత్తి ఆ బస్సులో వున్న రామేశ్వరలాల్ సోనీ అనే బంగారు పని వాణ్ణి బస్సు దింపి, చావబాది అతని దగ్గరున్న 11,266 రూపాయలు, 5.75 తులాల బంగారం దోచుక్కుపోయారట. వీరిని డిప్యూటీ ఇనస్పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రయుమ్ మిస్టర్ కిషన్‌లాల్ అరెస్టు చేశారట.


రచ్చకెక్కిన రహస్యం !


గుబ్బినాయక నహాదుకు చెందిన 58 ఏళ్ల కాళిగవుండరు అదే వూరుకు చెందిన 38 ఏళ్ల పీరమ్మ అనే విధవరాలుతో రహస్య సంబంధం పెట్టుకుని గుట్టుగా గడుపుకోక, అప్పుడప్పుడు త్రాగి, అమైకంలో ఆమె యింటికివెళ్లి అందరితో ఆడుతూండే వాడట. రహస్య ప్రేమాయణమిలా బట్ట బయలయ్యేసరి కామె కొడుకు 23 ఏళ్ల కాళిగవుండరుకు తెలిసిందట.దాంతో ఆమెకు వొళ్లుమండి కొడుకు కాళిగవుండరు సహాయంతో ప్రియుడు కాళిగవుండరును చంపించేసిందట. తల్లీ కొడుకులిద్దరు వూరుబయటకాళ్లు తీసుకుపోయి పీకనులిమి చంపి, శవాన్నోవనాలిలో పారేశారట.

గుడ్డి నమ్మకం !

ఇంగ్లాండ్‌కు చెందిన జారన్‌డెక్స్టర్ అనే ఆవిడకు నూటఆరు సంవత్సరాలట. కానీ ఆమెను కంప్యూటరు టెస్టుకు పెడితే ఏ మనిషి 99 ఏళ్లకన్నా బతకడాన్ని తాను నమ్మనని ఆ కంప్యూటరు నిర్మొహమాటంగా చెప్తూ "నీకు పిడోపిడు. పైయ్యేటికి యిహ నువ్వు లెక్కల్లోకి చేరు" అని ఖరుబిచ్చిందట. అరునూరైనా మనిషి 99 ఏళ్లపైబడి బతకడాన్ని తాను నమ్మనన్నంటూ కంప్యూటరు. ఆదేం కంప్యూటరమ్మా ! మాయదారి మిషను ! ●

ఎన్నడూ లేనిది నన్ను చూసి ఇంతగా భయపడుతున్నావేమిటి?





వయసు పిలిచింది

బి. సంధ్య

"దౌర్భాగ్యపు వెధవా! నిన్ను కన్నందుకు నాకు సుఖము, శాంతి లేకుండ చేస్తున్నావు గదరా! మీ అమ్మ బతికుంటె నన్నిలా ఆడించేవాడివా? ఛీ, ఛీ, యీ యింట్లో నా మాటకి గడ్డిపోచంత విలువ కూడ లేకుండా పోయింది" అలుపు లేకుండ అష్టోత్తరం చదువుతున్నట్లు వేస్తున్న నాన్నగారి కేకలకి, అప్పుడే యింట్లో కాలు పెట్టబోతున్న నేను యెత్తిన కాలుని అలాగే గాల్లోనే ఆపేసి ఆ కేకలు తనని వుద్దేశించి నవా, కాదా, అని సినిమాలో రాజబాబులా ఒకసారి అన్ని ప్రక్కలా చూశాను. నా చుట్టు ప్రక్కల కనుచూపు మేరలో యెవరూ లేక పోవడంతో సదరు తిట్లన్నీ నన్నే అని నిర్ధారణకొచ్చి నెమ్మదిగా గాల్లోని కాలుని గడపమీద అనించి ఆలోచనలో పడ్డాను.

నాన్నగారు తననలా 'దౌర్భాగ్యుడా" అని తిట్టారంటే ఖచ్చితంగా యేదో మంచి బేరం తగిలిందన్నమాటే అని అనుకున్నాను. ఆ తండ్రి వ్యాపారంలో పశువున్నైతే వేలి పైచిలుకు ధర పలుకుతూ, నాలుగేళ్ళ నుండి ఒక గొప్ప పేరున్న బ్యాంక్‌లో ఆఫీసరుగా చేస్తున్న నేను - ఈ నాలుగేళ్ళ నుండి కనీసం పదిరోజులకోసారైనా ఆయన నన్నలా తిట్టడం, నేను దులుపుకుని వెళ్ళిపోవడం పరిపాటే గనుక వాతావరణం చల్లబడ్డాక రావచ్చనే వుద్దేశ్యంతో వెనుతిరిగాను.

కాని యింతలో "ఒరేయ్ రాంబాబు" అన్న పిలుపుకి మళ్ళీ బొంగరంలా యింటి వైపుకి తిరిగి "పెద్దన్నయ్యా, నువ్వెప్పు డొచ్చావ్" అని ఆశ్చర్యంగ అడిగేలోపున ప్రక్కగది గుమ్మం నుండి చిన్నన్నయ్య కూడ వచ్చేసరికి డబుల్ ఆశ్చర్యపోయి, ఆనందంతో అప్రయత్నంగ లోపలికి అడుగు వేశాను.

అమ్మ పోయిన తరువాత యింట్లో చాల ఒంటరిగ ఫీల్ అయ్యే నాకు, యెవరైనా యింటికొస్తే చాలు పెద్ద పండగలా వుంటుంది. కాని యిప్పుడు మాత్రం నా ఆనందం యెంతోసేపు నిలవలేదు.

"ఒరేయ్, యెందుకురా నాన్నగార్ని వయసులో అలా బాధ పెడతావ్? నీ పెళ్ళి కూడ అయిపోతే ఆయనకి బాధ్యతలేవీవుండవు కదా! పోనీ నీకు నచ్చిన అమ్మాయెవరైనా వుంటే చెప్పచ్చు కదా! నువ్వు యేదీకాకుండ అనలివ్వడప్పుడే పెళ్ళే చేసుకోనంటే యెలా" అంటూ గుక్క తిప్పకున్నాడు పెద్దన్నయ్య.

"ఏరోయ్, యేమైనా లవ్ అఫెయిరా" అంటూ హాస్యమాడబోయాడు చిన్నన్నయ్య. ఇంతకాలం ఒక్కొక్కళ్ళే వచ్చి సతాయించే వారు. ఇప్పుడు అందరూ ఒక్కసారే యిలా వూహించని దాడి చేసేసరికి అందరూ వచ్చారన్న సంతోషం కూడ పోయి మాష్టారి ముందు పాఠం అప్పచెప్పని కుర్రాడిలా నిలబడి పోయాను.

"ఏరా, మినిష్టర్‌లా ఆ పోజేంటి? యింతమంది మాట్లాడుతున్నా వినబడడం లేదా" అంటూ నాన్నగారందుకున్నారు, అక్కడికి మినిష్టర్ అంటె యెవరేమన్నా వినిపించుకోకుండా పోజులు కొట్టేవాడన్న వుద్దేశ్యంతో.

వీళ్ళదాడినుండి యెలా తప్పించుకోవాలా అని శత్రువుల చేతుల్లో చిక్కిన ప్రఖ్యాత డిటెక్టివ్‌లా ఆలోచించసాగాను. ఇంతలో బాస్‌ని రక్షించడానికి వచ్చిన డిటెక్టివ్ అసిస్టెంట్‌లా పెద్దన్నయ్య చిన్నకొడుకు, చిన్నన్నయ్య పెద్దకూతురు "బాబాయ్"

అంటూ వచ్చి మీద పడ్డారు. మొత్తానికి దాడి సపరివారంగా చెయ్యబోతున్నారన్నమాట అనుకుని యిద్దరినీ చెరో చేత్తో యెత్తేసుకుని "ఓర్నీ మీరెప్పుడొచ్చారా" అంటూ కబుర్లు మొదలు పెట్టి వాతావరణం మార్చెయ్యాలని చూశాను.

పెద్దన్నయ్య నా వ్యూహం గ్రహించినవాడిలా "రాంబాబూ! యీసారి యేదో ఒకటి తేల్చి చెప్పకపోతే, మా యిష్టమొచ్చిన సంబంధం సెటిల్ చేసేస్తాం, తరువాత నీయిష్టం" యింక తనమాటకి తిరుగులేదన్నట్లుగా అనేసి నాన్నగారి ప్రక్కనున్న కుర్చీలో కూలబడి వ్యాపార విషయాలు చర్చించడం మొదలుపెట్టాడు. ఒక్కక్షణం నాకేం చెయ్యాలో అర్థంకాలేదు.

హఠాత్తుగ మనసులో ఉన్న ముద్దుగుమ్మ కళ్ళెదురుగ వచ్చి నిలబడి "అందరూ వున్నారు కదా, చెప్పెయ్యకూడదూ" అంటూ కళ్ళు చికిలించి వయ్యారంగా నవ్వింది. "నువ్వింత ఒయ్యారంగా వుంటే యెప్పుడో చెప్పేవాడినికాదూ! చేసేవన్నీచేసి నంగనాచిలా యెలా నటిస్తోంది" అని ఓ మొట్టికాయ వేయబోయి, పాపం చిన్నపిల్లకదా దానికేం తెలుసు అనుకుని "సరేలే, నువ్వెదురుగా వుంటె నాబ్రతుకు అన్నలు వనివేయరు" అని ముద్దు ముద్దుగ ఆ ముద్దుగుమ్మని మళ్ళీ మనసులోకి పంపేశాను.

చేతుల్లోవున్న పిల్లలిద్దరిని దింపి లోపలికి వెళ్ళి ఒదినలిద్దరితో లోకాభిరామాయణం మొదలు పెట్టాను. చివరికారామాయణం కూడ యీ రాంబాబు కళ్యాణంవైపుకే దారి తీసేసరికి, వూపిరాడనట్లుగా వున్న ఆ వాతావరణం నుండి అర్జెంటుగా బయట పడి ఆలోచిస్తూ రోడ్డుమీద నడవసాగాను.

రెండేళ్ళక్రితం వరకు యీ రోడ్డు మీద యెంతో హుషారుగ చీకూ, చింతా లేకుండ తిరిగేవాడిని. బ్యాంకులో కొలీగ్ శేఖర్‌తో ప్రాణస్నేహం, అతడి చెల్లెలయిన విమలని ముద్దుగుమ్మగా తన మదిలో ముద్రించుకోవడానికి దారి తీసింది. ఆ నాటి నుండి విరహ వేదనతో వేగిపోతూ మనశ్శాంతి కూడ లేకుండ తిరుగుతున్నాను.

రేండేళ్ళక్రితం ఒకరోజు శేఖర్ చెప్పిన గుర్తుల ప్రకారం వాళ్ళ వచ్చ నెలాగైతే కనిపెట్టి నెమ్మదిగా వీధిగేటు తీసి లోపల కడుగు పెట్టాను. అంతే! ఆ నిమిషంలోనే నా

వయసు పిలిచింది

హృదయం నాక్కూడ చెప్పకుండ, అక్కడ వీధి అరుగు మీద స్నేహితురాళ్ళతో చింతగింజ లాడుతున్న అపరంజి బొమ్మలోకి వెళ్ళిపోయి హాయిగ కూర్చుంది. నాలో ఆ హృదయం ఖాళీ అయినంత మేర తీయని అలజడి మాత్రం మిగిలిపోయింది.

మనిషి బాపు బొమ్మలా లేకపోయినా ఆ ముద్దుగుమ్మ ముఖం మాత్రం ముద్దొచ్చేంత ముద్దుగా వుంది. జారిపోతున్న వోణిని పదే పదే సవరించుకుంటు చింతగింజ లాడుతున్న ఆ చిన్నారి చేతులు యెంత వేగంగా కదులుతున్నాయో నోరు కూడ అదే వేగంతో వాగేస్తోంది.

"శేఖర్ వున్నాడా(అండి)" అండి అనడానికి మనస్కరించక చివరి మాట మింగేశాను.

తస్మాత్ జాగ్రత!

నవ నాగరికత
మన్నటి రోడ్డు లాంటిది
అది
నీ "శ్రైక్" స్పీడును పెంచుతుంది
కట్టుబాట్లు ఆ రోడ్డుపై
"స్పీడు బ్రేకర్లు" లాంటివి
వాటిని నిర్లక్ష్యం చేశావో
"ఏక్సిడెంట్సు" తప్పవు!
బి కేర్‌ఫుల్!

— చిత్రకి

ఒక్క నిమిషమేమో ఆవిడగారి వాక్ప్రవాహానికి ఆనకట్ట పడింది. నేనేదో వాళ్ళింట్లో మనిషినే అన్నంత మామూలుగా నా వంక చూసి "శేఖరన్నయ్య స్నానం చేస్తున్నాడు, మీ పేరు రాంబాబే అయితే లోపలకెళ్ళి కూర్చోండి" అనేసి మళ్ళీ ఆటలో లీనమైపోయింది.

ఆ మాట తీరు చూస్తుంటే నాకు భలే ముచ్చటేసింది. ఇంతలో లోపలినుండి శేఖర్ రావడంతో ఇలవంతావ అక్కడ నుండి కదిలాను.

ఆ తరువాత్తరువాత యించు మించు వారానికి నాలుగైదు సార్లయినా వాళ్ళిల్లు పావనం చేస్తూ వుండేవాడిని. ప్రతిసారి యేదో మిషతో విమలని పలకరించే వాడిని. అసలే

అంతగా బిడియపడే స్వభావం కాదేమో, అతి స్వల్ప కాలంలోనే విమలకి నా దగ్గర బాగా చనువేర్పడిపోయింది.

"నా కొత్త వోణీ బావుందా రాంబాబు," "ఈ రోజు నా పుట్టినరోజు, హాపీ బర్త్‌డే చెప్పవేం" అంటూ గారాంగ నా వెనక తిరిగే విమల యింకా బాల్యావస్థ దాటలేదనిపిస్తోంది. స్వీట్ సిక్స్టీన్‌లా మెరిసిపోయే ఆ ముద్దుగుమ్మ మనోపుష్పం యెప్పటికి వికసిస్తుందా అని ఆ నాటి నుండి యీనాటి వరకు మూగగా ఆరాధిస్తూనే వున్నాను.

నా మనసంతా గాఢంగా అల్లుకుపోయి వున్న నా ప్రణయదేవతకోసం జీవితకాలం వేచివుండమన్నా వుండగలను కాని, రానురాను యింట్లో నామీద జరిగే దాడి తీవ్రస్థాయికి చేరుకోవడమేకాదు, విమలకికూడ సంబంధాలు చూస్తున్నట్లు తెలిసింది. మానాన్న ఆశ తెలుసుగనుక విమల తల్లిదండ్రులు యీ ఇంటి ఛాయలకికూడ రారనేది నిస్సందేహం. నేను యింకా మాట్లాడకుండ వూరుకుంటే కొంపలు కూలిపోయే ప్రమాదం జరుగుతుందనిపించింది.

ఈరోజు తప్పనిసరిగ నామూగ ఆరాధనని బయట పెట్టేయాలన్న దృఢనిశ్చయంతో శేఖర్ వాళ్ళ యింటికేసి నడిచాను.

పట్టుచీర సింగారించి లక్ష్మీదేవిలా వాళ్ళింటి గుమ్మందగ్గరే యెదురైన విమల "సమయానికివచ్చావు. అన్నయ్య లేడుగాని ఆలయానికి వెళ్ళాలి తోడురావా రాంబాబు" అంటూ నన్ను లోపలకి రానివ్వకుండ వీధిలోకి దారితీసింది.

అన్నగారికి ప్రాణస్నేహితుడనే చనువు, చిన్నతనంతో కూడిన చిలిపితనం తప్ప ఆ ముఖంలో నా గురించి వేరేభావమేదీ యేర్పరచుకునే వయస్సింకా రాలేదని ఆమె ముఖం చూసినప్పుడల్లా అనిపిస్తుంటుంది నాకు. అందుకే "నా మనసులోని ముద్దుగుమ్మవు నీవు" అని చెప్పలేక సతమతమవుతున్నాను.

గుళ్ళో ప్రసాదం తీసుకున్న తరువాత మెట్లమీద కూర్చుని సంభాషణ కుపక్రమిస్తూ "విమలా" అని పిలిచాను, ఆమెవైపు చూస్తూ.

కొబ్బరిముక్క తినడమే నాజీవితధ్యేయం అన్నట్లు చంటిపిల్లలా కొబ్బరిముక్కని కొరుక్కుతింటున్న విమల, తినడం ఆ


శుభ్రమైన తాజా శ్వాస...
ఆరోగ్యవంతమైన గట్టి పళ్ళు
కోల్గేట్
డెంటల్ క్రీమ్ ఫలితం
ప్రతిసారి భోజనం చేసిన తర్వాత కోల్గేట్‌తో మీ పళ్ళను తోముకుండి. కోల్గేట్ ప్రపంచమంతటా దంతవైద్యులు సిఫారసు చేసే తీరులో మీకు రక్షణ సమకూరుస్తుంది.
మీ పళ్ళలో మిగిలిపోయే ఆహారపు అణువులలో బాక్టీరియా పెరుగుతుంది. అవి ముందు నోటి దుర్వాసన అపైన బాధాకరమైన దంతక్షయాన్ని కలిగిస్తాయి.
అందుకే మరి ఎప్పుడూ భోజనంకాగానే కోల్గేట్‌తో తోముకోవడం సరైన మార్గం. అది మీ శ్వాసను తాజాగా రూపొందించేందుకు, పళ్ళను తెల్లగా మెరిసేలా చేసేందుకు దంతక్షయాన్ని ఎదిరించేందుకు అమోఘమైనదని రుజువయింది.
కోల్గేట్ యొక్క నమ్మకమైన సూత్రీకరణ ఇలా పని చేస్తుంది
మీ పళ్ళలో ఇరుక్కుపోయిన ఆహారపు అణువులలో దుర్వాసన, దంతక్షయాన్ని కలిగించే బాక్టీరియా పెరుగుతుంది.
కోల్గేట్ యొక్క
బాక్టీరియాను తొలగిస్తుంది.
ఫలితం: ఆకర్షణీయమైన తెల్లని పళ్ళు, శ్వాస తాజాగా ఉంటదన్న నమ్మకం, దంతక్షయం నుండి రక్షణ.
కోల్గేట్‌లోని తాజా పిప్పరమెంట్ లాంటి రుచి మీ మనసుకు నచ్చుతుంది.
Colgate DENTAL CREAM
STOPS BAD BREATH
నోటి దుర్వాసనను ఆపండి...
కోల్గేట్ డెంటల్ క్రీమ్‌తో
దంతక్షయాన్ని ఎదుర్కోండి!
పరిపూర్ణమైన దంతరక్షణ కోసం
కోల్గేట్ ప్రోగార్డ్ టూత్‌బ్రష్‌ను వాడండి.
1
2
3
DC.6.74 TL

కుండానే పిలిచావా? అన్నట్టు ముఖం నావైపుకి తిప్పి కళ్ళు చికిలించి నొసలు చిట్లిస్తూ చూపింది. సరిగ్గా ఆ ఫోజులో (అంటే కొబ్బరిముక్క తింటూ అనికాదు) అలా కళ్ళు, నొసలు చిట్లిస్తూ చూస్తుంటే విమలముఖం ఎంత ముద్దుగా వుంటుందో చెప్పలేను. ఆ ఫోజు పెట్టడం విమలకెంత అలవాటో అది చూసినప్పుడల్లా ఆమె ముఖం ముద్దెట్టుకోవాలని అనుకోవడం నాకూ అంతే అలవాటు. కాని నా భావం యెప్పుడూ పైకి ప్రకటించలేదు. అలా ప్రకటిస్తే కనీసం రోజుకోసారైనా ఆ ముద్దు ముఖం చూసే భాగ్యం నాకు లేకుండ పోతుందేమో! అని నాభయం. మరీ నిగ్రహం నశించినప్పుడు ఓ రెండురోజులపాటు వాళ్ళ యింటి ఛాయలకి పోకుండ వుంటాను.

"పిలిచావెందుకు రాంబాబూ" అన్న విమల మాటలకి ఈ లోకంలో పడ్డాను.

ఆ చిలిపిముఖంచూస్తూ మాట్లాడ లేనంపించి, ఎదురుగావచ్చే భక్తులనుచూస్తూ "భగవంతుడిని యేం కోరుకున్నావు విమలా" అని అడిగాను నెమ్మదిగ.

వెంటనే తడుముకోకుండ "మంచి అబ్బాయితో త్వరగ పెళ్ళి జరిగేలా చేసి ఈ వెధవ చదువునుండి నాకు విముక్తి కలిగించు దేవా అని" అంటూ కిలాకిలా నవ్వింది.

ఆ సమాధానం విని ఒక్కక్షణం బిత్తర పోయాను. పాపం! రెండేళ్ళనుండి చదువు తున్నా గట్టెక్కలేని టెన్త్ క్లాస్ చదువంటే బోరుకొట్టి, పెళ్ళయితే ఆగోల తప్పుతుందను కునే యీ అపరంజి బొమ్మకి పెళ్ళంటే యేమిటో ఆలోంచించే మనసెప్పటికి వస్తుంది అనుకుని నాలో నేనే దిగులు పడిపోయాను. ఈ రెండేళ్ళనుండీ విమల చేతలూ, మాటలూ గమనిస్తూ ప్రతిసారీ యిలాగే అనుకుంటూ వచ్చాను. కాని యీ రోజు తప్పనిసరిగ యింకో అడుగు ముందుకు వేశాను.

"నేను మంచి అబ్బాయినేనా విమలా" అని అడిగాను ఏం సమాధానం చెబుతుందా అని కుతూహలంగా చూస్తూ.

"ఎందుకు కాదు, నువ్వు చాల మంచి వాడివి", ఆ'చాల' అనే భావం వ్యక్త

యిద్ద్యాల కళ్ళు ఇంతలా చూపి తెరుస్తూ అంది

"అయితే నిన్ను పెళ్ళి చేసుకోనా మరి" అన్నాను ఆ ముఖంలోకి చూస్తూ. నామాట వినగానే సంతోషంగా నా వంక తిరిగి "నిజంగా నన్ను పెళ్ళి చేసుకుంటావా ? అయితే, త్వరగా మా నాన్నగారికి చెప్పవా ! మవ్వు చెప్తే కాదనరు. యీ వెధవ చదువు నేను చదవలేకపోతున్నాను" అంటూ చిన్న పిల్లలా నా చేతులు పట్టుకుని వూపేసింది.

ఆపిల్ల సంబరం చూస్తుంటే నాకు నవ్వాలో యేడవాలో అర్థం కాలేదు. మానసికంగా పెళ్ళీడురాని యీ అమ్మాయికి అప్పుడే సంబంధాలు చూస్తున్నందుకు వాళ్ళ పెద వాళ్ళనీ, పెళ్ళి, పెళ్ళంటూ నా మీద వత్తిడి తెస్తున్నందుకు మా పెద్దవాళ్ళనీ తిట్టుకుంటూ కూర్చున్నాను.

కాని, విమల దగ్గర యీ ప్రసక్తి తేవడం ఎంత పొరపాటో, మర్నాడు పొద్దున్న "ముహూర్తం ఎప్పుడు పెట్టించమన్నావ్" అని శేఖర్ నవ్వుతూ అడిగినప్పుడుగాని తెలియలేదు ఇంకబయటపడ్డాక చేసేదేముంది. అయినా,ముందో వెనకో యిది జరగాల్సిందేగా! ఆమె మానసికంగా ఎదగడానికి చేయవలసిన ప్రయత్నాలేవో పెళ్ళయ్యాక చేద్దాంలే, అంతగా అయితే యే మానసిక వైద్యుడినో సంప్రతించవచ్చు. అంతేగాని ఆ ముద్దు గుమ్మని వదులుకుని బ్రతకలేననిపించింది.

అందుకే, "సాయంత్రం అన్నయ్యని తీసుకువస్తాను" అని శేఖర్‌కి సమాధాన మిచ్చాను సాయంత్రం పెద్దన్నయ్య దగ్గర సంగతి, సందర్భాలు (ముద్దుగుమ్మ మన స్తత్వం తప్ప)వివరించాను మనస్ఫూర్తిగా నా సుఖాన్ని ఆశించేవాడివైతే ఈ పెళ్ళి జరిగేలా చూడమన్నాను.

నేను పెళ్ళికి ఒప్పుకున్నాననే సంతోషంతో నాన్నగారిని ఒప్పించే బాధ్యత అన్నయ్య స్వీకరించాడు. నాన్నకీ, డబ్బుకి లంకె గనుక, వాళ్ళు కట్నంగా నా పేర రాసిచ్చే లక్ష రూపాయల ఖరీదు చేసే పచ్చడాబాతో నాన్న గారి నోరు తేలిగ్గానే మూయించేశాము.

ఒకే కూతురు కావడంతో వాళ్ళు పెళ్ళి కూడ ఘనంగానే చేశారు. కాని విమల మనసు పరిపక్వత చెందకుండానే తనని పెళ్ళి చేసు కుంటున్నాననీ, నవయవ్వన పతిగ, కలల పెళ్ళి కూతురిగ కలిగే ఆనందానుభూతులకు తనని దూరం చేస్తున్నాననే బాధ మాత్రం నన్ను వెన్నాడుతూనే వుంది.

'సపుత్ర ప్రాప్తిరస్తు' అంటూ దీవించే పెద్దల దీవెనలు విని యీవిడగారింకా దార్లోకి రాకుండానే పుత్రులెక్కడ నుండి వస్తారండీ బాబూ ! అని నాలో నేనే నవ్వు కుంటూ క్రీగంట విమలని చూశాను. తల బాగా వంచి వుండడంతో తన ముఖంలో భావాలు నాకు కనిపించలేదు. అయినా నా చాదస్తం కాకపోతే, యీ బుజ్జి పాపాయికి భావాలేముంటాయి? బహుశ తల వంచుకుని వుండకపోతే వాతలు పెడతావని బెదిరించి వుంటారు వాళ్ళమ్మగారు. లేకపోతేనా, యీ అల్లరిపిల్ల పీటల మీదే "రాంబాబూ, నా చీర బావుందా!" అంటూ యేదో ఒకటి మాట్లాడకుండ వుంటుందా? అని నాలోనేను ఓ వెర్రి నవ్వు నవ్వుకున్నాను.

తెల్లవారుఝామున పెళ్ళి పీటల మీద నుండి లేచిన దగ్గరనుండి ఈ రోజు రాత్రి విమలతో ఏంమాట్లాడాలి?ఎలామాట్లాడాలి? అని ఆలోచిస్తూనే వున్నాను. చివరికి అనుకున్న ఘడియ రానే వచ్చింది.

భార్యతో తొలిరేయి గడపబోయే భర్త కుండే వుద్వేగం గాని ఆతృతగాని నాలో మచ్చుకైనా లేవు. విద్యార్థులకి పాఠం చెప్ప డానికి వుద్దిక్తుడయ్యే ఉపాధ్యాయుడు లాగ వున్నాననిపించింది.

సర్వాలంకృతురాలై ముగ్ధలా నిలబడిన విమలని చూసేసరికి ఒక్కక్షణం ఒళ్ళు మరచిపోయి అలాగే చూస్తూండి పోయాను. ఇంతటి ముద్దుగుమ్మని పొందడానికి ఎన్ని కష్టాలు పడవలసి వచ్చింది ? అనుకునేసరికి హఠాత్తుగా నాన్నగారు గుర్తొచ్చారు.

బహుశ యీపాటికి ఈ పెళ్ళికి కట్నమనేది లేదనీ, నేనూ, పెద్దన్నయ్యా కలిసి ఆయన కలా అబద్ధం చెప్పామని తెలిసి ఎలా భరత నాట్యమాడుతున్నారో తలుచుకునేసరికి నవ్వొచ్చింది.


"ఎందుకండీ నవ్వుతున్నారు" అన్న విమల మాటలకి ఉలిక్కిపడ్డాను. "ఏమిటి, బండీ అప్పుడే అండీలో కొచ్చిందే అలా పిలవమని మీ అమ్మగారు చెప్పారేంటి" అన్నాను ప్రక్కనే కూర్చోమని చోటు చూపిస్తూ.

సమాధానంగా ఒక చిరునవ్వు నవ్వి తల వంచేసుకుంది. నేను కొద్దిగా ఆశ్చర్యపోయి, చిన్నపిల్ల కదా యీ తతంగమంతా చూసి గాభరా పడుతుందేమో! అనుకుని భయం లేదన్నట్లు భుజంమీద చెయ్యివేసి ప్రక్కన కూర్చోపెట్టుకున్నాను.

ఆ తరువాత, ఎంతో లాలనగా "నేనంటే నీ కిష్టమేనా విమలా" అని అడిగాను.

నా మాటలకి మెల్లిగా తలెత్తిన విమల, మనోహరంగా ఒక నవ్వు నవ్వి "రెండేళ్ళనుండి సెంట్రల్ క్లాస్ ఎందుకు పాసవడం లేదనుకుంటున్నారు ? చూపు పుస్తకం మీద, చిత్తం రాంబాబు మీద" అంటూ సిగ్గుతో నా ఒళ్ళో వాలిపోయింది.

"ఔరా ! ఎంతటి లోతుగుండె మీ ఆడ వాళ్ళది" అంటూ ఆశ్చర్యానందాలతో నోరు తెరిచేశాను.



స్టీలు గిన్నె

ఆదిత్య



"అమ్మగారూ! అంట్లు డెయ్యండి; బేగెల్లి పోవాలి పొద్దు" హడావిడిగా చీపురు కట్టుందుకుని పాచి చిమ్మటానికి వీధిలోకి పరిగెత్తింది శివాలు.

తూరుపు తెల తెల వారుతోంది. అప్పుడే లేచి చేతిలో పళ్ళపొడి వేసుకుని పళ్ళు తోము కుంటున్న పద్మావతి, శివాలు హడావిడికి నవ్వు కుంది. రోజూ వస్తూనే హడావిడిగా వచ్చి పద్మావతిని కంగారు పెట్టేసి ఇంటి పనంతా పదే పది నిముషాల్లో చేసి వెళ్ళిపోతుంది. ఉదయం 5 గంటల నుంచి ఏడుగంటల వరకూ రమారమి పనిమిది మందింట్లో పాచి పని చేసి అదే వీధిలో ఉన్న ప్రెస్సుకెళ్తుంది. అక్కడ ప్రెస్సంతా ఊడ్చి, మంచినీళ్ళు పోసి సాయంత్రంవరకూ అక్కడేఉండి మధ్య మధ్యలో ప్రెస్సు యజమాని చెప్పే పనులు– టీ తెచ్చి వ్వడం– వంటిపనులు చేస్తూంటుంది శివాలు.

ఇంత చాకిరి చేసినా దాని సంపాదన మీద బతికే జీవాలు ఇంటిదగ్గర చాలా ఉండటంతో దానికి ఏమీ మిగలదు. అయినా శుభ్రమైన చీర కట్టుకుని, ముద్దుగా తల దువ్వుకుని, బారెడు పూలదండ పెట్టుకుని, చేతులనిండుగా రక రకాల గాజులు వేసుకుని, మనిషి నలక్కుండా, తాజాగా, పువ్వులా పనిలోకి వస్తుంది శివాలు.

పని చేస్తున్నంతసేపూ హుషారుగా ఆ కబురూ ఈ కబురూ చెప్పి ఝుణ ఝుణ లాడించి వెళ్ళిపోతుంది. శివాలు పనిలోకి వస్తే హఠాత్తుగా గాలీ, దుమారం వచ్చినట్టే!

"ఇంకా గిన్నెలెయ్యనేదేంటమ్మగారూ! ఇయాల పెత్తెం బాబుగారు బేగి రమ్మన్నారు. ప్రెస్సు కాడికి ఓరో వత్తన్నారంట. కాగితకాల దండలంటించాల, బేగిరా" అన్నారు

ఆలోచిస్తూ జామ చెట్టుకింద నిలబడ్డ పద్మావతి, శివాలు మాటలతో ఈ లోకంలోకి వచ్చి గబగబా లోపలికెళ్ళి గిన్నెలు పడేసింది.

శివాలు స్టీలు గిన్నెలన్నీ ఓ పక్క పెట్టి ఇత్తడి గిన్నెలన్నీ గబగబా తోమేసింది దానికి స్టీలు గిన్నెలంటే ఎంతో ఇష్టం. చేతులు మంటపుట్టేలాగా ఇత్తడి గిన్నెలు తోమి నట్టుగా తోమక్కర్లేదు విమ్ పౌడరు వేసి చేత్తో రాసినా శుభ్రంగా ఉండే ఆ గిన్నెలంటే శివాలుకి సరదా!

మిగతా వాళ్ళలా కాకుండా పద్మావతి, శివాలు ఎంత అడిగితే అంత విమ్ పౌడరు వేస్తుంది. ఆ పౌడరు వేసి ఎక్కడా ఓ జిడ్డు మరకన్నా లేకుండా తళతళ మెరిసేలాగా తోమి పెరటి గుమ్మంలో బోర్లించింది శివాలు.

జామచెట్టు కొమ్మల్లోంచి వస్తున్న ఎండ ఆ గిన్నెల మీద పడి గిన్నెలు వెండిలా మెరుస్తున్నాయి! ఒక్క క్షణం ఆ గిన్నెల వైపు మైమరచిపోయి చూసింది శివాలు. మిగిలిపోయిన అన్నం పట్టుకెళ్ళటానికి తెచ్చుకున్న తన సత్తుగిన్నె వంక సిరసనగా చూసింది శివాలు.

"అబ్బ! ఎంత బాగా తోమావే శివాలూ! నిగనిగలాడుతూ కొత్తగిన్నెల్లాగా ఉన్నాయి!" మళ్ళీ రెండోసారి శుభ్రంగా కడిగి లోపల పెట్టుకుంటున్న పద్మావతి అంది రోజూ అనే ఆ మాట విన్నప్పుడు శివాలు ముఖం రెండు క్షణాలు వెలిగిపోతుంది.

"నే ఎల్తన్నమ్మగారూ! మల్లా సందేళ కొస్తా!" శివాలు గేటు దాటింది.

పద్మావతి ఇంటి నుంచి నేరుగా ప్రెస్సుకి వెళ్ళింది శివాలు. అక్కడ పని చేసి వచ్చిన తర్వాత శివాలుకి తళ తళ మెరిసే స్టీలు గిన్నెలు చాలా సేపటిదాకా గుర్తు వస్తాయి.

స్టీలు గిన్నె

ఒక్క స్టీలు గిన్నె కొనుక్కోవాలనే కోరిక పుడుతుంది. "కానీ ఎట్లా? సంపాదించింది తిండికీ, అయ్యే మందులకే సాలవు ఇంక ఏం పెట్టి కొనాలి? ఒకటా రెండా? నలభై రూపాయలెడితే కాని ఓ మాదిరి గిన్నె రాదాయెను." శివాలు మనసు ఉసూరు మంటుంది ఈ ఆలోచనకి.

సాయంత్రం అయిదున్నర గంటలకి పనులన్నీ ముగించుకొని గుడిసెకి వస్తున్న శివాలుకి గూడెం మధ్యగా పెద్ద గుంపు కనిపించింది. గూడెంలోని చిన్నా, పెద్దా అందరూ కలిసి దేన్నో కుతూహలంగా, ఎగబడి మరీ చూస్తున్నారు.

శివాలు సత్తు గిన్నె గుడిసెలో పారేసి తను కూడా పరిగెత్తింది.

గుంపు మధ్యగా ఒకతను పెద్ద గంప పెట్టుకుని కూర్చున్నాడు. అందులో లేనిదంటూ లేవు. సిల్వర్ డబ్బాలు, కన్నాల గరిటెలు, అట్లకాడలు, ప్లాస్టిక్ బుట్టలు. ప్లాస్టిక్ బకెట్లు అన్ని సైజులవీ ఉన్నాయి; దువ్వెనలు, రిబ్బన్లు, సెకెండ్‌హేండ్ బట్టలూ, పిన్నులూ ఉన్నాయి.

ఎవరికి కావల్సినవి వాళ్ళు కొనుక్కుంటున్నారు.

అన్నింటికంటే శివాలు దృష్టిని ఆకర్షించింది ఒకే ఒకటి! అది గంప మధ్యగా పెట్టిన స్టీలు గిన్నెలు!!... అంత పెద్దవీ కాకుండా, అంత చిన్నవీ కాకుండా మధ్యస్థంగా ఉన్న స్టీలు గిన్నెలు! ...

శివాలు వెళ్ళేసరికి ఆ స్టీలు గిన్నెలు సంగతే చెప్తున్నాడు గంపవాడు! ... వాయిదాల పద్ధతి మీద ఇస్తాడు ఆ గిన్నెలు! నెలకి ఖచ్చితంగా 'ఇంత' ఇవ్వాలనేం లేదు. ఎవరి శక్తి కొలది వారు ఇవ్వచ్చు. ఒక్కొక్క గిన్నె రు 40 లు. ఒకవేళ పూర్తిగా కట్టలేకపోయినా వాళ్ళు కట్టిన డబ్బులో అయిదు రూపాయలు మినహాయించుకుని మిగిలినడబ్బు వాపసు ఇచ్చేస్తాడు!!

అంతా విన్న శివాలు బుర్ర వేగంగా పని చేస్తోంది.. ఈ అవకాశం పోతే తను ఛస్తే స్టీలుగిన్నె కొనలేదు. తన కోరిక తీరటానికి భగవంతుడు పంపించిన మంచి అవకాశం. ఇందులో తనకి కష్టమేమీ లేదు. అంతా ఒకసారి ఇవ్వక్కర్లేదు! అంతా పూర్తిగా

దొరి కలేక పోయినా తిరిగి మన డబ్బు మనకిచ్చేస్తాడు. రు. 5 లేగా నష్టం. మూడు సార్లు సినిమాలు చూసినంత!!

తళతళా గంప మధ్యగా మెరుస్తున్న గిన్నెల వంక ఒక్క క్షణం చూసి నిర్ణయించేసుకుంది శివాలు!

తనకు కావల్సిన గిన్నె చూపించి అది కావాలంది శివాలు! గంపవాడు శివాలు పేరు చిన్న పుస్తకంలో రాసుకుని దాని ధరెంతో చెప్పాడు. శివాలు వచ్చే నెల నుంచి వాయిదాలు చెల్లిస్తానని చెప్పింది.

ఆ రోజు నుంచి డబ్బు కూడబెట్టడంలో శివాలు దీక్ష పట్టినట్టుగా మారిపోయింది. సినిమాలు చూడటం మానేసింది! రోజూ మూడు గంటలకి ముష్ఫయి పైసలిచ్చి తాగే 'టీ' మానేసింది. సాయంత్రం పూట ఇరవై పైసలిచ్చి పూలు కొనుక్కోవటం మానేసింది. అప్పుడప్పుడూ రాత్రిపూట టిఫిన్ కూడా మానేస్తోంది. అలా కూడబెట్టిన డబ్బంతా నెలాఖరుకి వాయిదా చెల్లిస్తోంది.

ఎనిమిది నెలల తర్వాత వాయిదాలన్నీ చెల్లించగలిగింది శివాలు! స్టీలు గిన్నె శివాలుకి ఇచ్చేసాడు గంపవాడు!

తళ తళ మెరుస్తున్న కొత్త స్టీలుగిన్నె చూడగానే మురిసిపోయింది శివాలు; "అబ్బ! ఎట్లాగయితేనేం తను టీలు గిన్నె కొనుక్కుంది. ఇది తన సొంతం! అచ్చంగా తనదే!"

శివాలుకి ప్రపంచాన్ని జయించినంత గర్వం కలిగింది!

ఎవరెస్టు ఎక్కినంత ఆనందం కలిగింది.

"శివాలూ! ముప్పావలా ఇస్తే పెద్ద బజారులో ఎలక్ట్రీ మిషనుతో గిన్నెమీద నీ పేరే స్తారే! వేయించుకోవే! బాగుంటాది!" — గిన్నె వళ్లో పెట్టుకుని తెగ మురిసిపోతున్న శివాలుకి పక్క గుడిసెలోని రత్తాలు సలహా ఇచ్చింది.

వెంటనే బజారెళ్లి శివాలు తన గిన్నె మీద తన పేరు వేయించుకుంది. చదువురాని శివాలు ఆ పేరుని చేత్తో తడిమి తడిమి సంబర పడింది.

మరునాడు పనిలోకి వెళ్తున్నప్పుడు తన స్వంత స్టీలుగిన్నె పట్టుకుని వెళ్లింది శివాలు. గిన్నెలన్నీ ఉత్సాహంగా తోమేసింది.

మిగిలిపోయిన అన్నం వేయటానికి వచ్చినపుడు శివాలు చేతిలో ఉన్న స్టీలుగిన్నె వంక అనుమానంగా చూసింది పద్మావతి.

"నాదేనమ్మగోరూ! వాయిదాలెట్టి కొన్నాను. అన్ని సరుకులూ గంపలో పెట్టుకుని వాయిదాల మీద ఇస్తాడమ్మగారూ! ఆడిదగ్గర కొన్నాను. నలభై రూపాయలు. వరిగట్టానా అమ్మగోరూ! ఖరీదు లాగయి పోనాదా?"— అమాయకంగా శివాలు ఆ గిన్నె కొనటానికి ఎన్ని అవస్థలు పడిందో చెప్పింది.

శివాలు మాటలు వింటున్నా పద్మావతి మనసులో అనుమానం పురుగులా దొలుస్తూనే ఉంది.

శివాలు వెళ్ళి పోయాక పక్కింటికెళ్లి సుబ్బలక్ష్మికి ఫోన్‌చేసింది పద్మావతి—

"హలో సుబ్బలక్ష్మిగారేనా మాట్లాడేది? ఆ! మరేం లేదండీ! మీ ఇంట్లో ఆ మధ్య ఓ స్టీలు గిన్నె పోయిందన్నట్టు, మీరు చెప్పినట్టుగా గుర్తు. ఇవాళ శివాలు చేతిలో ఒక స్టీలు గిన్నె చూశానండీ! అది చూసిన దగ్గర్నుంచీ నాకు అనుమానం వేస్తోంది. వాయిదాల పద్ధతిమీద కొన్నానని బుకాయిస్తోంది. దాని మొహం. అది స్టీలు గిన్నె కొనడమేమిటి? ఆ?!... ఆ!... ఆ! మీరు సరిగా వెతికి రేపు నాకు చెప్పండి దాని గోళ్ళూడగొట్టి లాక్కుంటాను. ఆ! ఆ! అలాగే! వెతకండి. వెతికాక నాకు ఫోన్ చెయ్యండి రేపు."

మరునాడు మధ్యాహ్నం సుబ్బలక్ష్మి గిన్నె కనిపించలేదని ఫోన్ చేసింది.

సాయంత్రం శివాలు గిన్నెలు తోముతుంటే పద్మావతి గుమ్మంమీద కూర్చుంది.

"ఒసే శివాలూ! సుబ్బలక్ష్మిగారింట్లో నువ్వే కదుటే పనిచేస్తావు?"

"అవునమ్మగారూ! నేనే!"

"ఆ మధ్య సుబ్బలక్ష్మిగారింట్లో ఇలాంటిదే స్టీలుగిన్నె పోయిందిట"— శివాలు ఓ పక్కగా పెట్టిన గిన్నెవంక చూపించింది పద్మావతి.

శివాలు గిన్నె తోమటం ఆపేసి అర్థం కానట్టుగా చూసింది— "ఏటమ్మగారూ! మీరనేది? నాతో ఆయమ్మ ఎప్పుడూ అన్లేదే?"


"ఏమిటంటారు నీతో? అన్నీ నీతో చెప్పాలా ఏమిటి? పోయింతర్వాత వస్తువు మళ్ళా దొరుకుతుందా? ఈ గిన్నె అలాగే ఉందిగా?"

శివాలు విభ్రాంతపడి, "అమ్మగారూ! ఏటి మీరనేది? నాను ఆ రింట్లో ఈ గిన్నె ఎత్తుకొచ్చానంటారా ఏటి?"

"ఇంకా అవటం ఏమిటి? దొంగముండా! శుభ్రంగా కనపడ్తూంటేనూ! అందరూ చెప్తే ఏమిటో అనుకున్నాను. ఇంత బరి తెగించావటే? ఏ దొంగ తనాలూ చేయక పోతే ఇంత శుభ్రంగా, ఇంత షోగ్గా తయారవటానికి నీకు డబ్బెక్కడేదుంది?!... నేనప్పుడే అనుకున్నా...దొంగతనం చేయటమే కాకుండా ఆ గిన్నె పబ్లిగ్గా తీసుకొస్తున్నావు కూడాను."

పద్మావతి అంటున్న మాటలకి శివాలుకి ఏడుపు వచ్చింది. సగం తోమిన గిన్నెలు అలాగే వదిలేసూ లేచి నిలబడింది.

ఏడుస్తూ "అమ్మగారూ! నా కట్టాంట



మరమనుషుల దేశం!

జపాను దేశాన్ని పారిశ్రామిక మర మనుషుల కేంద్రంగా నిస్సందేహంగా చెప్పవచ్చు. ప్రపంచంలో ప్రస్తుతం వుపయోగంలో వున్న మరమనుషుల్లో సుమారు 70 శాతం జపానులోనే వున్నారు. ప్రస్తుతం మరమనుషుల ప్రయోజనాలు ఎక్కువవుతున్నాయి. అందువలన వివిధరంగాల్లో పనిలోని మాంద్యాన్ని తొలగించేందుకు మరమనుషులను ప్రవేశ పెడుతున్నారు. వందలకొద్ది వెల్డింగ్ మరమనుషులు కార్ల తయారీ పరిశ్రమలో వున్నారు. ఎలక్ట్రానిక్ రంగంలో, మైక్రో చిప్స్ తయారీలో, టెర్మినల్స్‌ను కలుపడానికి మరమనుషులనే వుపయోగిస్తున్నారు.

స్టీలు గిన్నె

బుద్ది లేదమ్మగారూ! ఇన్నాళ్లు మట్టి సూస్తున్నారు గదా అమ్మగారూ! నా సంగతి తెలవదా? ... నిన్నటేల పొద్దున్నే మీకు సెప్పాగా ఎన్ని అవస్తలుపడి నేను కొన్నానో!... ఇదిగో వెంటనే దీనిమీద ముప్పావలా ఎట్టి పేరు కూడా ఏయించుకున్నా సూడండి" శివాలు గిన్నె పద్మావతి దగ్గరికి తీసుకొచ్చి పేరు చూపించింది.

"ఆ!... పేరుదేముందిలే! ఏ గిన్నె పట్టుకెళ్ళినా వేస్తారు. అదేం సాక్ష్యమా ఏమిటి? ఇది ఖచ్చితంగా సుబ్బలక్ష్మిగారిదే! నేను వాళ్ళింట్లో ఎన్నోసార్లు చూసాను. కాదంటావేమిటి?" పద్మావతి శివాలు చేతిలోంచి గిన్నె లాక్కుని లోపల పెట్టేసింది.

శివాలు గగ్గోలు పెడ్తూ ఏడ్చి మొత్తుకుంది. పద్మావతి చలించలేదు. రెండు గంటలసేపు బతిమాలి, నిజం నమ్మించటానికి ప్రయత్నించి విఫలమై, తూలుకుంటూ, ఏడుస్తూ గుడిసె కెళ్ళిన శివాలు జ్వరంతో వళ్ళు తెలియకుండా పడి పోయింది.

అసలు సుబ్బలక్ష్మి గారి గిన్నె పోనేలేదనీ, ఆ విషయం పద్మావతికి తర్వాత సుబ్బలక్ష్మి ఫోన్‌చేసి చెప్పిందనీ, అయినా పద్మావతి శివాలు 'స్టీలుగిన్నె' ఇవ్వలేదనీ శివాలుకేం తెలుసు పాపం?!...

వేసం కాలం వెళ్ళిపోయిన తర్వాత ప్రిక్లీ హీట్ పౌడర్ యిక ఎవరికి కావాలని?



బాబుకు కావాలి

వేసవికాలం అయితే వెళ్ళి పోయిందిగాని, వేడి మాత్ర తగ్గదు మరి. పిల్లలిక పిల్లలేగదా...వాళ్ళ పద్ధతి మారదుగదా...రోజంతా ఎడతెరపి లేకుండా చలాకీగ ఉంటారిక. మరి వంటిపైన ఆ చికాకునుంచి తప్పించుకుని, భద్రంగా ఉండటానికి, సేద తీర్చేలా, సౌకర్యాన్నిచ్చే ఒక ప్రత్యేకత గల పౌడర్ అవసరం.

జాన్సన్స్* ప్రిక్లీ హీట్ పౌడర్‌లో ఏటి పొడుగునా సేదతీర్చేలాంటి సౌకర్యాన్నిచ్చే ఔషధీకరణమైన సూత్రీకరణ ఉంది. అది, క్రిములు దరి చేరకుండా నిరోధించి. చెమటను పీల్చుకుంటుంది. మిమ్మల్ని కులాసాగా ఉంచుతుంది, చలాకీవుండే రోజంతటినీ.

అందుకే, మామూలు టాల్క్‌లు వాడటం కన్నా జాన్సన్స్* ప్రిక్లీ హీట్ పౌడర్ వాడటమే మేలనిపిస్తుంది నిజానికి – ఏడాదంతా, ప్రతి రోజూను.

నేడే కొనండి ఒక ప్యాక్.



జాన్సన్స్*
ప్రిక్లీ హీట్ పౌడర్

మీకు సౌకర్యాన్ని ఇవ్వడం కోసం, ప్రత్యేకంగా సూత్రీకరించబడినది

Johnson & Johnson*

OBM-6961 TL

సీరియల్

నర్సింగ్‌హోం

శ్రీరంగం

(గత సంచిక తరువాయి)

రాధాకృష్ణ యిచ్చిన పదివేలూ, వడ్డీకి తిప్పుతున్నాడు కౌన్సిలర్. అతనింటికి, అప్పు తీసుకొనేందుకు బోలెడు జనం రాసాగేరు.

జనం ఎలా ఎక్కువయితే అలా వడ్డీ ఎక్కువ చేస్తున్నాడు కౌన్సిలర్

ఇలాంటి సమయంలో సికిందరాబాదులో ఎన్‌కెఫ్‌లెటిస్ అనే పిల్లల మెదడువాపు జ్వరం మొదలయింది. రాధాకృష్ణ రోజూ అయిదు నిముషాలు పేపరు చదివేవాడు కాబట్టి అతనికి తెలిసింది. యీ జబ్బులో మొదట జ్వరం కొద్దిగా వచ్చి కొన్ని గంటల తర్వాత రెండు వాంతులు అయి మరో కొన్ని గంటల్లో చనిపోతారు. ఈ కేసులు ప్రయివేట్ ప్రాక్టీషనరుకు యిబ్బంది కలిగించే కేసులు. ప్రయివేట్ ప్రాక్టీసు ఏళ్లతరబడి చేస్తున్న వాళ్ల చేతుల్లో యిలాంటి కేసు పడిందంటే, ఆ డాక్టరు ప్రాక్టీసును కొద్దిగా కాకపోయినా కొద్దిగా అయినా పడేస్తుంది కొత్త డాక్టర్లకు యిలాంటి కేసు తగిలి ఆ డాక్టరు చేతిలో కేసు పోయిందంటే, యిక ఆ డాక్టరు డిస్పెన్సరీ ఎత్తి కట్టేయాలన్న మాటె. అన్ని జ్వరాల్లాగే యిది మొదలు అవుతుంది కాబట్టి ఏది ఎన్‌కెఫ్‌లైటిస్ కేసో తెలియనే తెలియదు.

ఈ సమయంలో తను చాలా జాగ్రత్తగా ఉండాలి అనుకున్నాడు.

అన్ని పిల్లల జ్వరాలనూ ఎన్‌కెఫ్‌లైటిస్ అనే దృష్టితో చూడాలి. తన చేతిలో యీ సమయంలో వొక్క జ్వరం కేసూ చావకూడదు.

రాధాకృష్ణ స్టార్స్ చాలా బాగున్నాయి అందుకే అతని దగ్గరకు వొచ్చిన వొక్క కేసూ చావలేదు – యిప్పటివరకూ. అతని ట్రీట్‌మెంటు చాలా అసహ్యంగా ఉన్నా, అతనికి సరిగా ప్రిస్క్రిప్షను రాసేంత జ్ఞానం లేకపోయినా అతని చేతిలో యింత వరకూ కేసు ఫెయిల్‌కాలేదు. అతను కనిపించని దేవుణ్ణి దండం పెట్టుకున్నాడు తనకు యీ ఎన్‌కెఫెలయిటిస్ కేసు వొక్కటి రావొద్దు అని.

కాని కేసులు రావొద్దు అంటే రాకుండా ఉంటాయా? వచ్చిన పేషంట్లతో చిన్న పిల్లలకు జ్వరం వొస్తే నా దగ్గరకు తీసుకురాకండి, యీ జ్వరాల్లో ఏది చంపే జ్వరమో నాకు తెలియదు అంటూ చెప్పలేడుకదా. అందుకే అతను తన చార్జీలు రెండింతలు చేసేసేడు. పెద్దవాళ్లకు మందు యింజక్షనుకూ తొమ్మిది రూపాయలూ, చిన్నపిల్లలకు ఎనిమిదీ చేసేసేడు. అక్కడ రమేష్ పెద్దవాళ్లకూ చిన్నవాళ్లకూ మూడు రూపాయలే తీసుకుంటే యితని దగ్గరికి ఎందుకు వస్తారు ఎనిమిదీ తొమ్మిదీ యిచ్చుకుంటూ.

రెండు రోజులు అతని క్లినిక్‌లో ఎవరూ లేరు ఎక్స్‌కౌన్సిలర్ పరిగెత్తుకుంటూ వచ్చి 'డాక్టర్! యిదేంపని చేసేరు? మన పేషంట్లను మనదగ్గరికి రానీయకుండా రమేష్ దగ్గరికి ఎందుకు తరిమేస్తున్నారు?' అంటూ గొడవపెట్టేడు.

'మీరు కొంచెం వోపికపట్టండి, దానికి తగిన కారణం తెలుస్తుంది.'

'కారణం తెలిసేదేంటండీ? మన పేషంట్లు అందరూ ఆ రమేష్ దగ్గర క్యూ కట్టేస్తున్నారు. మన యిద్దరికీ తెలిసినవాళ్లు నాతో 'యిదేంటండీ? మీ డాక్టరు మమ్మల్ని రావొద్దు అంటున్నారు?' అంటూ నాతో మొరపెట్టుకుంటున్నారు. నేను నోరు తెరవవలసివచ్చింది సమాధానం చెప్పలేక.

'మీరు ఏం మాట్లాడకండి, మాట్లాడవలసిన టైము వచ్చినప్పుడు మాట్లాడుదురుగాని.'

'ఏంటోనయ్యా! యీమధ్య మరీ అర్థం కాకుండా తయారు అవుతున్నావు' అంటూ కొంచెం సేపు కూర్చొని వెళ్లిపోయేడు.

సుగుణా రాధాకృష్ణ యిద్దరే క్లినిక్‌లో కూర్చుంటున్నారు. ఏమైనా లేడీ కేసులు వస్తే ఆమె చూస్తుంది. అబార్షన్ కేసులు వస్తే, యిద్దరూ కలిసి చూస్తున్నారు

మూడు రోజుల తర్వాత రాధాకృష్ణ అనుకున్న సంఘటన జరిగింది. రమేష్ వొక కుర్రాడికి జ్వరానికి సాయంత్రం యింజక్షనిచ్చేడు, మర్నాడు ప్రొద్దున్నకల్లా వాంతులు మొదలయేయి అతను మర్నాడు ప్రొద్దున్న వాంతులకి మందిచ్చేడు. కేసు మధ్యాహ్నంకల్లా సీరియస్ అయింది. రెండు గంటల ప్రాంతంలో పిల్లవాడికి ఆగకుండా ఫిట్సు వొస్తూంటే రాధాకృష్ణ దగ్గరికి తెచ్చేరు రమేష్ ఎక్కడుంటాడో తెలియక. రాధాకృష్ణ తీరుబాటుగా పది నిముషాలు పరీక్షించి 'కేసు చాలా సీరియస్‌గా ఉంది, ఆసుపత్రికి తీసుకెళ్లండి' అన్నాడు.

వాళ్లు రాధాకృష్ణని బ్రతిమాలేరు 'మీరు మీ చేత్తో మందీయండీ, యీ కుర్రాడు మీ చేతుల మీదే మూడేళ్లవాడు అయేడు. మీరు రేట్లు పెంచేస్తే, అంత పెట్టుకునే స్తోమతలేక రమేష్ దగ్గరికి వెళ్లేం అండీ. మామూలు జ్వరానికి తీసుకెళితే యింత సీరియస్ చేసేసేడు' అంటూ కాళ్లమీద పడ్డారు.

రాధాకృష్ణ 'నానుంచి అయే స్థితి దాటిపోయిందమ్మా, మీరు ఆసుపత్రికే తీసికెళ్లండి' అన్నాడు. వాళ్ళు మరికొంతసేపు కాళ్లావేళ్లాపడి చివరకు ఆసుపత్రికి తీసుకెళ్లేరు. పేషంటు ఆసుపత్రిలో

జరిగిన కథ – 11: డాక్టర్ రాజా ఎం. డి. లో గోల్డ్‌మెడల్ సంపాయించుకొంటాడు. ఇప్పుడు అతను తన కుటుంబాన్ని మోయవలసి వుస్నది. రాజా, మంజుల ఇరువురూ ఒకరి నొకరు పరస్పరం ప్రేమించుకొంటారు. అతను ప్రాక్టీసుపెట్టి, కొంత ఆర్థికస్తోమత చిక్కిన తరువాత పెళ్లిచేసుకోవాలని నిర్ణయించుకొంటారు. డా. విశ్వం సహాయంతో ప్రాక్టీసు పెడతాడు రాజా. ఎం.బి.బి.యస్. పూర్తి కాకుండానే కొంత డబ్బు ఖర్చుపెట్టి ఆర్. ఎం. పి. డిగ్రీ తీసుకొని డిస్పెన్సరీ తెరుస్తాడు డా. రాధాకృష్ణ. అతను తన భార్య సుగుణకు కూడా ఓ. ఆర్. ఎం. పి. డిగ్రీ సంపాయించి ఆమెను తన డిస్పెన్సరీలోనే లేడీడాక్టర్‌గా వేసుకొంటాడు. డాక్టర్ విశ్వం దగ్గరకు ఓ అమ్మాయి వచ్చి, మీరు లోగడ నా భర్తకు చేసిన 'వేసక్టమీ' ఆపరేషన్ ఫెయిల్ అయిందని అతనితో చెప్పమని, ఫీజు క్రింద తన గాజులు తీసి యిస్తుండగా, విశ్వానికి అహం అడ్డురాగా బయటకు పొమ్మంటాడు. ఆమె పోతుండగా భర్త పేరు అడిగి తెలుసుకొని ఆమెకు సహాయం చేస్తాడు డా. రాధాకృష్ణ ఎక్స్‌కౌన్సిలర్ సహాయంతో ఓ మందులషాపు పెట్టి, అందులో చదువూ సంధ్యా లేకుండా తిరుగుతున్న తన తమ్ముళ్లకు దొంగ సర్టిఫికేట్‌లు సంపాయించి వాళ్లను అందులో వుంచుతాడు. డా. విశ్వం నర్సింగ్‌హోం మేనేజర్ జబ్బుచేసి వెళ్ళిపోతే, అతను వచ్చేవరకు ఆ సీటు డాక్టర్ రాజాకు అప్పగించుతాడు విశ్వం. అస్తవ్యస్తంగా వున్న ఆ నర్సింగ్‌హోంను చూసి, దానిని ఓ దారికి తేవాలని ప్రయత్నిస్తుంటాడు రాజా ఆసుపత్రిలో తన పని అయిపోయింతర్వాత డా విశ్వం నర్సింగ్‌హోంలో అతనికి అసిస్టెంట్‌గా పని చేస్తుంటాడు డా శేఖర్ వళ్లు కాలిపోయిన విశ్వం స్టూడెంట్ డా. ఉమను అతని నర్సింగ్‌హోంలో చేరుస్తారు ఆమె అప్పులు ఉమ కోర్కెపై ఆమెకు ఏ విధమైన ట్రీట్‌మెంట్ చేయకుండా ఆమె భర్త వచ్చేవరకూ ఉంచుతారు విశ్వం, శేఖర్. అతను వచ్చిన తర్వాత ఆ భార్యాభర్తలిరువురు కన్నుమూస్తారు రాధాకృష్ణ తనకు అలక్ష్యం చేస్తున్నాడని రమేష్‌ని ఆశ్రయించాలని చూసిన ఎక్స్‌కౌన్సిలర్‌ని అతను బయటికి గెంటుతాడు ఉమ చావు రాజా, శేఖర్, విశ్వం మనస్సులలో చెంగని ముద్ర వేస్తుంది. ఇంజనీరు చదువుతున్న డా విశ్వం ఒక్కొగానొక్క కొడుకు నీటి ప్రమాదంలో చనిపోతాడు. విశ్వం దంపతులకు మనశ్శాంతి కోసం వారిని ఆయన తమ్ముల దగ్గరికి పంపుతారు రాజా, శేఖర్. డా. విశ్వం నర్సింగ్‌హోంలో ఎటెండర్ సీను రాత్రిళ్లు జరుపుతున్న అక్రమ వ్యాపారాన్ని రహస్యంగా కనుగొని వాన్ని రూపుమాపుతాడు డా. రాజా.

ఎడ్మిట్ కాకుండనే చనిపోయేడు. తీసుకెళ్లిన అదే ఆటోలో శవాన్ని తెచ్చేరు.

చిన్నకుర్రాడు వొకరోజు జ్వరంతో చనిపోయేడని అందరికీ తెలిసిపోయింది. ఎక్స్‌కౌన్సిలర్ పరిగెత్తుకుంటూ కుర్రాడి యింటికి వచ్చి 'యింత మంచి డాక్టరు మన బస్తీలో ఉంటే కొత్తవాడి దగ్గరికి ఎలా తీసుకెళ్లేరమ్మా? అతనికి ఏం అనుభవం ఉందని? పిల్లల్ని చూసి, జబ్బు నిర్ణయించడం అంత తేలికైన పని అనుకున్నారా? ఏ కొత్తవాడు కనిపిస్తే వాడ్ని గుడ్డిగా నమ్మేయడమే. మన రాధాకృష్ణ యిన్నాళ్లనించి మందిస్తున్నాడు. వొక్కళ్లకు యిలా అయిందా? ఇవాళ యీ యింట్లో అయింది. రేపు మా యింట్లో, యిలాంటి డాక్టర్ని యిక్కడ ఉండనీయడం మన అందరికీ డేంజరే. అవునుకదా? మీరే చెప్పండి.'

ఆ యింటిముందు చేరిన నలభైమందీ తల ఆడించేరు.

'ఇప్పుడు చెప్పండి ఇలాంటి డాక్టర్ని మనం ఉంచుకొని మన పిల్లల్ని మనమే చంపుకొంటామా? లేకపోతే పంపించేసి, మన పిల్లల్ని కాపాడుకుంటామా? మామ్మూలు జ్వరానికి మందీయలేని డాక్టరు యింతకంటే ఎక్కువ బాధలున్న కేసులకు ఏం మందీయగలడూ' అంటూ 'మీరే చెప్పండి?' అన్నాడు.

వాళ్ల చెప్పలేదు తనే చెప్పడం మొదలు పెట్టేడు.

'మన అజాగ్రత్తనించి వొక చావు యీ బస్తీలో జరిగింది. ఇక్కడే మరో చావు జరగడానికి వీల్లేదు. మీరంతా కళ్లు మూసుకున్నా నేను గుడ్డిగా ఉండలేను. ఇప్పుడే, ఏ స్థలం అయితే దీనికి కారణం అయిందో దాన్ని నామరూపాలు లేకుండాచేస్తాను. తర్వాత ఆ డాక్టర్ని కూడా. పిల్లలు అంటే ప్రేమ ఉన్నవాళ్లూ, పిల్లల్ని కాపాడుకుందాం అనుకునే వాళ్లూ నా వెనక నడవండి' అంటూ తను ముందు నడిచేడు అతని వెనుక వొక గుంపు రాసాగింది.

ఎక్స్‌కౌన్సిలర్ రమేష్ డిస్పెన్సరీ ముందు వచ్చి నిలబడ్డాడు. తన వెనుకనున్నవాళ్లతో 'ఆ తాళం విరిచేయండి. డిస్పెన్సరీ ధ్వంసం చేయండి' అంటూ గట్టిగా అరుస్తూ కేకలు పెట్టసాగేడు.

ఈ కేకలకి ఆ యింటి వోనరు చెట్టి వచ్చేడు. అప్పటికే గునపంతో తాళం బద్దలుకొడుతూన్న వాళ్లను ఆపేందుకు ప్రయత్నించేడు. లాభంలేక పోయింది. అతను పక్కకు తప్పుకుని రమేష్ యింటికి పరిగెత్తేడు టాక్సీ తీసుకుని. తాళం విరిచిన ప్రజ డిస్పెన్సరీలోని సామానంతా బయటికి తెచ్చి రోడ్డుమీద పోగుచేసి రమేష్ షాపులోని కిరసనాయిలు వొంపి నిప్పు అంటించేరు.

రోడ్డుమీద మంటలు చిన్నచెట్టంత లేచేయి. అందులో రమేష్ భవిష్యత్తు కాలిపోతూ కనిపించింది కౌన్సిలర్‌కు.

'రమేష్! ఈ ప్రపంచంలో నిజాయితీ, నాలెడ్జీ లాభంలేదయ్యా, కావలసిందంతా వంచనే. ఎదుటి మనిషిని ఎదగనీయకుండా చేసే తెలివే.' కౌన్సిలర్ సిగిరెట్టు మండుతూంది. అతని హృదయం చల్లారుతూంది.

టాక్సీ తీసుకున్న చెట్టి రమేష్ యింటికి వెళ్లి జరిగింది చెప్పి, "డాక్టర్‌గారూ! మీరు కొన్నాళ్లదాకా యీ ఊరునించి వెళ్లిపొండి. ఆ దుర్మార్గులు మిమ్మల్ని ఏంచేసినా చేయొచ్చు. హాని చేద్దామనే మీ దగ్గరికే వొస్తున్నారని," అప్పుడే అతని సూట్‌కేసు పాక్‌చేయించి విజయవాడలో ఉన్న అతని బంధువుల దగ్గరికి బస్‌లో పంపేసేడు.

* * *

మంజా సికిందరాబాదు వెళ్లివచ్చిన వారం రోజులకు డాక్టర్ రాజా తండ్రి రామచందురుడు రాజాని యింటికి అర్జంటుగా రమ్మని రాజా తమ్ముడితో కబురుపెట్టేడు.

'అంత అర్జంటేంటి?' అన్నాడు రాజా

'నాకు తెలియదు' అన్నాడు అతని తమ్ముడు.

'నాన్న ప్రాక్టీసు చేసుకుంటున్నారుగా' అన్నాడు రాజా.

'చేసుకుంటున్నారు' అన్నాడు.

'ఇంట్లో అందరూ బాగా ఉన్నట్టేనా?'

'ఆఁ'

'మరి అయితే అర్జంటుగా రమ్మనడం ఎందుకో?'

'నాకు తెలియదు అని చెప్పేగా.'

'సరే నేను వీలుచూసుకుని రెండు రోజుల్లో వస్తాను. నువ్వెళ్లు.'

'నాన్న నిన్ను వెంటబెట్టుకుని రమ్మన్నారు'

'యిక్కడ నర్సింగ్‌హోంలో ఎవరూ లేరు రెండోది యిక్కడ వొక హాలులాంటిది వేస్తున్నాను నేను రావాలంటే యిదంతా ఎవరికేనా అప్పచెప్పి రావాలి. అందుకు కొంచెం కాలం కావాలి'

'అదంతా నాకు తెలియదు.'

వీడు మూర్ఖుడే అనుకుని థియేటర్ సిష్టర్‌కి నర్సింగ్‌హోం అప్పచెప్పి తను వొక ఆరు గంటల్లో వచ్చేస్తానని టాక్సీలో బయలుదేరాడు

గంటసేపటిలో చేరుకుంది టాక్సీ తన పల్లెటూరికి. తను యింట్లోకి వెళ్లేటప్పటికి తండ్రి ఎవరో పేషంటును చూస్తూ కూర్చున్నాడు తన్ను చూస్తూనే 'లోనికి వెళ్లరా' అన్నాడు.

తను లోపలికి వెళ్లేడు ఇంట్లో తన యిద్దరు



ప్రతిదీ ఒక పల్లవి

డా॥ సి. నారాయణరెడ్డి

ఎంతసేపు తాగానో
ఇన్నిన్ని అభినందనల్ని.
ఇప్పుడు నా నడినెత్తిలో
ఇగురు మంటల రణగొణధ్వని.

*　　*　　*

ఎన్నెన్ని దండలు మెళ్లో;
ఏమి బరువు ఎంత బరువు.
ఏ మాత్రం అవి తేలిపోయినా
ఈ బతుకు దూది నురుగు.

*　　*　　*

కొండవీడు కోరుకోలేదు
కోహినూరు కోరుకోలేదు.
ముచ్చటపడ్డాను మనిషిలా కదలాలని
మ్యూజియమంటే భయంతో.

*　　*　　*

కదిలిపోతున్నారు కుర్రాళ్ళు
కవులుగా కొత్త పరుగుతో.
యాభై యేళ్ల అనుభవాన్ని కాల్చేసి
నేనూ వెళతాను కొత్త యెరువుతో.

*　　*　　*

వెనక్కి వెళ్లితే పసితనం
ముందుకు పోతే ముసలితనం.
ఎంత బాగుంటుంది నిజంగా
ఇలాగే నిలిచిపోతే ఈ క్షణం.

*　　*　　*

మినీ కవిత ఆయుస్సు
మెరుపంత.
కానీ అది ప్రసరిస్తుంది
కాలమంత.

వర్కింగ్ హోం

చెల్లెళ్ళూ కనపడ్డారు. తను మునుపు చూసిందాని కంటే కాస్త లావెక్కేరు. మొఖంలో కళ కూడా తప్పింది. ఈ లావు అవడం మొదలుపెడ్తే అలా వాళ్ళు పెరుగుతూనే పోతుందనుకుని 'హాసేయ్' అన్నాడు చిన్నదానితో.

'ఏంటి ?' అంది సీత.

'యీ వాళ్లేంటి ?' అన్నాడు.

'నాకు తెలియదు !'

'పెరుగూ, పాలూ, వెన్నా తినేయడం తెలుస్తుందేంటి ?' ఆ మూడూ అంటే సీతకు తెగయిష్టం.

మాట్లాడలేదు సీత.

'కాస్త తిండి తగ్గించే ! లేకపోతే యింకా వొళ్ళు వచ్చేస్తే...'

'వొచ్చేస్తే ?' అంది సీత.

'నీకు పెళ్లికావడం కాస్త కష్టం అవుతుంది.'

'వొకప్పుడేదో సులభం అయినట్టు.'

రాజాకి యీ మాట చెళ్ళున తగిలింది. ఈ పిల్ల తనంటే అంత అభిమానం పడేది. చాలా మన్నితంగా మాట్లాడేది. ఇప్పుడు యిది యిలా వ్యంగ్యంగా మాట్లాడుతూందేంటి ? అనుకున్నాడు.

తన కళ్లముందు ఆశాజీవిగా పెరిగిన యీ పిల్లలో నిస్పృహ పెరగటం తనకు యిష్టంలేదు.

లోపలికి వెళ్ళేడు. వంటింట్లో తల్లి వంట పనిలో ఉంది. పోయినసారి చూసిందానికీ యిప్పటికీ ఆమె మరింత బలహీనంగా కనిపిస్తూంది. చిక్కిపోయిందికూడా.

'అమ్మా' అన్నాడు.

తల ఎత్తి తన్నుచూసి 'ఏంరా రాజా బాగున్నావా ?' అంది.

తలూపి తను అక్కడే ఉన్న వొక పీటను వాల్చుకుని కూర్చున్నాడు.

పాలు వేడిచేసి యిచ్చింది 'తాగరా' అంటూ.

తను పాలు తాగుతూ 'అమ్మా ! నాన్న యింత అర్జంటుగా రమ్మన్నారు ఎందుకేంటి ?' అని అన్నాడోలేదో తండ్రి వచ్చేడు. రాజా లేవబోయేడు. 'వొద్దు కూర్చో' అని తనూ వొక పీటమీద కూర్చుంటూ 'ప్రాక్టీసు ఎలా ఉందేమిటి ?' అన్నాడు.

'బాగానే ఉంది నాన్నా' అన్నాడు తను.

'బాగానే అంటే ?'

'ఖర్చులు పోను నెలకు వెయ్యి రూపాయల దాకా మిగులుతూంది.'

'అంటే సంవత్సరానికి పన్నెండువేలా ! రెండు సంవత్సరాలకీ యిరవై నాలుగు, మూడు సంవత్సరాలకీ ముప్పై ఆరు. అంటే నువ్వు నాకు ముప్పై ఆరువేలు యివ్వాలంటే మూడు సంవత్సరాలవుతుందన్నమాట.'

'ఇప్పుడు ఎందుకు నాన్నా యీ లెక్కలు.'

'యిప్పుడే లెక్కలు కట్టవలసివొస్తూందిరా, ఇన్నాళ్ళూ ఆ అవసరమే పడలేదు.'

'అంటే ?'

'నువ్వు సికిందరాబాదులో ప్రాక్టీసు పెట్టినప్పటి నించీ మరో యిబ్బంది వచ్చింది. మన పిల్లలకు అదే నీ చెల్లెళ్లకు మంచి సంబంధాలు వస్తున్నాయి. పెద్ద డాక్టరుగారి చెల్లెలనీ అంత పెద్ద డాక్టరుగారు ఎంత దండిగా కట్నం యిస్తారో అన్న ఆశతో వస్తున్నారు. ఇదివరలో అయితే వొక ఏడువేలకు వొక్కో పిల్ల పెళ్లి చేసేవాడిని. కాని యిప్పుడో ? కనీసం యిరవై ఐనా కావాలి. అంటే యిద్దరికీ నలభై వేలు. అంటే మూడు సంవత్సరాలు. ఇప్పటికే బయటికి వెళ్తే తల ఎత్తుకోలేకపోతున్నాను. నాకు తెలిసినవాళ్లంతా 'ఏంటి రామచందురుడూ, కొడుకుని డాక్టర్ని చేసేవ్ ! కూతురికి పెళ్లి అయినా చేయవా ?' అంటున్నారు.

చేస్తాను కొంచెం మావాడి ప్రాక్టీసు పెరగగానే అంటే,

'ఏంటయ్యా వాడి ప్రాక్టీసు పెరిగితే నీకు వేలకివేలు కుమ్మరించేస్తాడనుకున్నావా ? యీ కాలం పిల్లలమీద ఎంతో నమ్మకం పెట్టుకుంటున్నావే ! నీ వెర్రితనంకాని, పట్నంలో ఉండి, అంత పెద్ద చదువు చదివి యీపాటికి ఎవర్నో ప్రేమించే ఉంటాడు. ఆ పిల్ల నీడిచేత అంతంత డబ్బు చెల్లెళ్లకు పెట్టనిస్తుందా ? అందుకే నా మాట విని, ఎప్పుడో సంపాయించే కొడుకు బాధ్యతమీద యీ పెళ్లి పెట్టకుండా, నీవే ఎలాగో అలా తంటాలుపడు' అంటున్నారు. నేను ఎలా తంటాలు పడాలో నీవే చెప్పు ?'

రాజా యిన్ని రోజులనించి తను ఆలోచించనే లేదు. ఎంతసేపూ — తనూ తన భవిష్యత్తే



వివా
పగలూ రాత్రీ చేవనిచ్చే పానీయం

గతి శీలమైన నేటి ప్రపంచంలోని వత్తిడికి తట్టుకోవాలంటే, చేవనిచ్చే వివా మీ కెంతో అవసరం.

వివా రోజంతటికీ కావలసిన చేవను పెంపొందిస్తుంది!

వివాలోని ఆధునికమైన సూత్రీకరణ మూలంగా, దీనిలో ఎక్కువ శక్తినిచ్చే 'మాల్ట్', 'టిష్యూ'ను పెంపొందించే ప్రోటీన్లూ ఉన్నాయి. ఇవి పనికీ, ఆటకీ కావలసిన శరీర శక్తిని పెంపొందిస్తాయి.


వివా, ఖర్చయిన మీ శక్తిని భర్తీ చేస్తుంది రాత్రి పూట!

పడుకోబోయే ముందు, వేడి వివా ఒక కప్పు తీసుకుంటే, అది మీకు సరియైన పద్ధతిలో నిద్ర పట్టేలా చేస్తుంది. మీరు ప్రొద్దున్న చలాకీగా, తాజాగా పుంజుకుని, నిద్ర లేచే దాకా పోషక శక్తిని సమకూరుస్తూనే ఉంటుంది!

వివా లేకుండా జీవితంలో యింత ఆనందం ఎక్కడుంటుంది గనక!

వివా ఎక్కువ విలువ నిస్తుంది!

ఒక్క బాటిల్ వివాని ఆరోగ్యాన్నిచ్చే మరే యితర పానీయంతోనైనా పోల్చి చూస్తే, యిది మరి ఎక్కువ కప్పుల పానీయాన్ని యిస్తుంది.



గొప్ప రుచి!

ASP-JIL-3-79 TEL R

JiL జగత్‌జీత్ ఇన్‌డస్ట్రీస్ లిమిటెడ్

అనుకున్నాడు. కాని యిప్పుడు అన్నిటికంటె ముఖ్యం చెల్లెళ్ల పెళ్లి. తను ఎండీ చదివి ప్రాక్టీసు పెట్టగానే, అప్పటివరకూ పేరులేని కుటుంబానికి – వొక్కసారిగా ప్రాముఖ్యత అంటూ వొచ్చేసింది. ప్రాముఖ్యత ఎక్కడుంటుందో ఖర్చుకూడా ఎక్కువే ఉంటుంది అనుకొని,

'నాన్నా నాకు వొక్క సంవత్సరం టైమియండి. ఇద్దరి చెల్లెళ్ల పెళ్ళీ చేసేద్దాం.'

'ఎలా చేస్తావురా, మాటలు మాట్లాడినా ఏదైనా ఆధారంతో మాట్లాడాలి నువ్వు ఏం ఆధారంతో మాట్లాడుతున్నావ్.'

బుర్ర గోక్కున్నాడు రాజా 'అవును తను ఏ ఆధారంతో మాట్లాడుతున్నాడు. రేపు తన ప్రాక్టీసు అభివృద్ధి అవుతుంది. అందులో డబ్బు వస్తుంది, అన్న ఆశతో! కాని ప్రాక్టీసు పెరగక పోతేనో! ఇంకో రెండేళ్ళు నెలకు బొటాబొటిగా ఇప్పుడు వచ్చినంతే వస్తే? స్థిరత్వంలేని రాబడి ఈ ప్రయివేట్ ప్రాక్టీసు. ఇదే గవర్నమెంటు ఉద్యోగం అయితే రేపు డబ్బు వస్తుందా రాదా అన్న బాధే ఉండదు. పనిచేసినా చేయకపోయినా టంచనుగా నెల అయిందంటే డబ్బు వస్తుంది కాని ఇక్కడ మాత్రం – క్రొత్తలో ఈ నెలవచ్చిన ఆదాయం, వచ్చేనెల రావాలనే గ్యారంటీ లేదు తండ్రి బాగానే అడిగేడు. తను ఏం ఆధారం చూసుకొని చెల్లెళ్ల పెళ్లి చేస్తాను అన్నాడు.' తనేం చెప్పలేకపోయేడు.

అక్కడనించి వెళ్లిపోతూంటె –

అందరూ చాలా నిష్ఠూరంగా చూసేరు, ముఖ్యంగా అతని చెల్లెళ్లు 'మా భవిష్యత్తు నాశనం

నర్సింగ్ హోం

చేసావు' అన్నట్టున్నాయి ఆ చూపులు. అతి కష్టం మీద అక్కడనించి బయటపడి టాక్సీలో వచ్చి కూర్చున్నాడు. ఎవరూ అన్నం తిను అన్న మాటయినా అనలేదు.

టాక్సీ సికిందరాబాదు వైపు పయనిస్తోంది రాజా మనస్సు చాలా దిగులుగ ఉంది. ఈ సమస్యలు పరిష్కారం కావాలంటే–తనలాంటివాడికి సంవత్సరాలే పట్టొచ్చు.

నర్సింగ్‌హోం ముందు దిగి టాక్సీవాడికి డబ్బు చెల్లించి లోనికి వెళ్లేడు. తన గురించి ఎదురు చూస్తున్న మూడు కేసుల్ని చూసి పంపించి, ఇక వొక సిగిరెట్ వెలిగిద్దాం అనుకునే టైముకి నర్సు 'సర్ ఫోన్ కాల్' అంది.

ఫోను ఎత్తుకుని 'రాజా స్పీకింగ్' అన్నాడు.

'నేను డాక్టర్ విశ్వంగారి కూతుర్ని మాధవిని'

'ఎప్పుడు వచ్చేరు, నాన్నగారు కూడా వచ్చేరా?'

'నాన్నగారు రాలేదు ఇంకొన్ని రోజుల ఉంటారు. నాకేమో ఇంకో పదిరోజుల్లో పరీక్షలు అందుకే వచ్చేసేను.'

'అయితే మీరు చాలా కష్టపడాలి.'

'ఎంత కష్టపడ్డా లాభం లేదేమో, నెల అయింది సబ్జెక్ట్‌తో టచ్‌పోయి. అదీగాకుండా నేను నెలరోజులు ఊళ్లోలేకపోవడంనించి చాలా సబ్జక్టు పోయి ఉంటుంది. ఎలా మేకప్ చేసుకోవాలో?'

'డాక్టర్ శేఖర్ని కుర చేయమంటే!'

'చాలా మంచి అయిడియా ఇచ్చేరు, థాంక్సండీ' అని 'నర్సింగ్‌హోం ఎలా నడుస్తోందండీ?' అన్నది.

'నడవటంలేదు, పరిగెత్తూంది నడుస్తోందండీ.'

'ఏం కేసులు...'

'ఎవరూ రావటంలేదు, ఎమర్జన్సీలు తప్ప.'


'నాన్నగారు లేకపోతే అంతేలెండి' అని 'నేను ఉంటాను డాక్టర్ శేఖర్‌గారు రాగానే ఫోను చేస్తాను' అంటూ పెట్టేసింది.

* * *

డాక్టర్ శేఖర్‌కి చాలా విసుగుగా ఉంది, ముఖ్యంగా డాక్టర్ విశ్వం ఊరికెళ్లినప్పటినుంచి మొదటి కొద్దిరోజులూ కనీసం ఎమర్జన్సీలు అయినా వొచ్చేయి. తర్వాత అవీ రావడం మానేసేయి ఓపీ అయితే సరేసరి. పల్లెటూళ్లనించి, దూరంనించీ విశ్వం పేరు విని, అతను ఎలా ఉంటారో తెలియని వాళ్లు వచ్చి తనే విశ్వం అనే భ్రమలో పరీక్ష చేయించుకుంటున్నారు. పదిహేనురోజుల క్రింద ఎవరో పల్లెటూరివాడు శేఖర్‌చేత పరీక్ష చేయించు కుంటున్నాడు—హెర్నియా గురించి. అతని వెంబడి వచ్చిన వాడు బయటకూర్చున్నాడు. పరీక్ష చేస్తున్న పేషంటు శేఖర్ చేతిని పట్టుకుని ముద్దు పెట్టుకుని దండంపెట్టి 'డాక్టరు బాబూ ఈ చేతో ఎంతో మందిని నయం చేసేవట! నాకూ నయం చెయ్యి! రాజా నీవు చల్లగా ఉండాలి అని ఆ దేవుణ్ణి మొక్కు కుంటాను. నేను పిల్లలు గలవాడ్ని డాక్టరు బాబూ నేను చచ్చిపోతే వాళ్లకు ఆధారం పోతుంది. నీవు దేవుల్లాంటి మనిషివని అందరూ విన్నంటూంటే విని నేను వచ్చేను. నన్ను బ్రతికించు ప్రొద్దున్న

గోద్రెజ్® స్టోర్‌వెల్®

కొద్దిగా ఎక్కువ ధర అంతే, మరి దానికి బదులుగా ఎన్నెన్నో లాభాలు



ఎక్కువ దృఢమైనది. ఎక్కువ భద్రమైనది.
ఎంచుకునేందుకు ఎక్కువ రకాల్లో. ఎక్కువగా మన్నేది.

ఎక్కువ దృఢమైనది:
విశిష్టమైన స్టీలుతో చేయబడినది. తుప్పును నిరోధించేది.
స్టీలు అల్మారాలన్నిట్లోకీ సర్వోత్తమమైన ఫినిష్.

ఎక్కువ భద్రమైనది:
లాకర్ మరియు దర్వాజాలకి విరగని గోద్రెజ్ తాళం.
పైకి కనిపించని హింజులు, దర్వాజాని పైనుండీ కిందనుండీ మూసివేయడానికి త్రీ-వే ఇంటర్ లాకింగ్ సాధనం.

ఎంచుకునేందుకు ఎక్కువ రకాల్లో:
పైకి క్రిందికి వీలుగా చేసుకోగలిగే షెల్ఫులు. టయ్-బార్. హేంగర్-రాడ్, లాకర్. నిలువుటద్దం. మీ అవసరాలకి అనుగుణమైన తీరులో, కలయికలో.


ఎక్కువగా మన్నేది:
మూడు తరాలదాకా నిలుస్తుంది; బాగా నిలిచి పనిచేసేందుకోసమే తయారుచేయబడినది.


మోడల్స్: స్టోర్‌వెల్ వార్డ్‌రోబ్ (చిత్రించబడినది), కాంపాక్ట్, మైనర్.
ఇప్పుడు గోద్రెజ్ సేఫ్‌మైరా కూడా దొరుకుతోంది.

సచిత్ర కరపత్రం కోసం రాయండి:
గోద్రెజ్ & బాయిస్ మాన్యు. కం. ప్ర. లి.
మార్కెటింగ్ డిపార్ట్‌మెంట్, పిరోజ్‌షా నగర్, బొంబాయి 400 079.

ప్రఖ్యాతి చెందిన వస్తువులు నిర్మించేవారు గోద్రెజ్® Godrej®

ULKA/GBS/1/80 TEL





లేస్తూనే నీ పేరే తలచుకుని దీపం వెలిగించుకుంటాను' అంటూ శేఖర్ పరీక్షిస్తున్నంతసేపూ అలా మాట్లాడుతూనే ఉన్నాడు. తన పరీక్ష పూర్తి అయింతరువాత 'నీకు ఆపరేషన్‌చేయాలి' అన్నాడు శేఖర్.

'ఈరోజే చెయ్యి బాబూ, ఇప్పుడే చెయ్యి. నేను నిలబడలేకుండా ఉన్నాను. నిలబడితే గజ్జల్లో బంతిలాగు దిగుతూంది. ఒకటే నొప్పి. కష్టపడి బ్రతికేవాళ్లం నిలబడలేకపోతే ఎలా చెప్పు ?'

'సరే ఇవాళ సాయంత్రం చేస్తాను ఎడ్మిట్‌గా' అన్నాడు శేఖర్.

'అలాగే' అని పేషంటు తలూపుతూంటే, బయటినించి పేషంటు తాలూకువాడు లోనికి వచ్చి 'బాబాయ్, ఈయన విశ్వం డాక్టరుబాబు కాడుట. విశ్వం డాక్టరుబాబు ఊరికి ఎళ్లేరట. నెలరోజుల దాకా రారట' అన్నాడు.

వొంగి వొంగి సలాములు చేస్తూ అప్పటిదాకా విడవకుండా ఆప్యాయంగా అదో అదృష్టంలా పట్టుకున్న పేషంటు వొక్కసారి ఆ చేతిని బలంగా విసిరి కొడుతూ 'ఇంతకూ సెప్పేవు కావేం, నువ్వు విశ్వం డాక్టరువి కావు' అంటూ నిష్టూరా లాడుతూ వెళ్లిపోయాడు.

శేఖర్ కోప పడలేదు. వీళ్ల అజ్ఞానానికి నవ్వుకున్నాడు. మర్నాటినించి అతను పేషంటును పరీక్షించినా 'నేను డాక్టరు విశ్వాన్ని కాను నేను శేఖర్ని. మీరు పరీక్ష చేయించుకుంటానంటే చేస్తాను' అంటూ మొదలు పెట్టేవాడు. అలా అతను చెప్పడంతో, అతనే విశ్వం అని అనుకొనే క్రొత్తవారు కూడా 'వొద్దులెండి. డాక్టరుగారు రానీండి. అప్పటిదాకా ఉంటాము. ఏమయినా అర్జంటయితే వొచ్చి కలుస్తాము' అంటూ వెళ్లి పోయేవారు. ఈ మధ్య పదిరోజులనించి అసలు వొక్క సర్జరీలేదు నర్సింగ్‌హోంలో. ఆసుపత్రి కాసువాలిటీలో ఎప్పటిలాగానే రాతపని. వీటన్నిటి మధ్యా అతనికి కాస్త మనశ్శాంతి మాధవికి చదువు చెప్పడం. ఆమె చాలా బ్రిలియంట్—తన విజ్ఞానాన్ని పరీక్ష పెట్టుకోవాలంటే ఆ పిల్లకు వొక గంట చదువు చెబితేచాలు. చాలా గడ్డుప్రశ్నలు వేస్తుంది. తను బాగా ఆలోచించి సమాధానం చెప్పలేకపోతే ముఖంలో తృప్తే కనపడదు. తను వారంరోజుల నించి ఆ పిల్లకు చదువు చెబుతున్నాడు. ఈ వారంలో

నర్సింగ్ హోం

ఆ పిల్లకు సర్జరీ అంటే చాలా ఆకర్షణ ఏర్పడింది. తన్ను 'డాక్టరు గారు మీకు యింత నాలెడ్జి ఉంది. మంచి సర్జరీ చేస్తారు కూడా. అలాంటిది మీరు కాస్త వేషభాషలు మార్చి, కొంచెం కేసులు ఎంపిక చేసుకోవడంలో జాగ్రత్తపడితే, మీ ప్రాక్టీస్‌తో సమంగా ఉండే సర్జన్లే ఉండరు ? ఎందుకు అలా చేయరు' అంటూ అడిగింది.

'అమ్మా' అన్నాడతను. 'నీవు సికిందరాబాదులో మంచి సర్జను ఎవరు అని అడిగితే చెప్పగలవు. అదే విజయవాడలో ఎవరు అంటే ఏం చెప్పగలవు ? చెప్పలేవు కదా ? నీ సమకాలికులు సర్జన్ల గురించే నీకు తెలియదు. కానీ హార్ట్ ట్రాన్స్‌ప్లాంట్ ఆపరేషను ఎవరు చేసేరు అంటే క్రిష్టియన్ బెర్నాడ్ అంటూ ఆలోచించుకోకుండా చెప్తావు. ఈ స్టేట్‌వాడు కాదు. ఈ దేశంవాడు కాదు. ఎక్కడి మనిషో ! అతనితో పరిచయం కూడా లేదు. అలాంటిది నువ్వు జ్ఞాపకం పెట్టుకున్నావంటే ఎందుకు ? అతను ప్రపంచంలో మొదటి హార్ట్ ట్రాన్స్‌ప్లాంట్ చేసేడు కాబట్టి. అతను చేసిన కేసు

ప్రళయం!?

పశ్చిమ జర్మనీ శాస్త్రజ్ఞులు చెబుతున్న దాన్నిబట్టి యీ ప్రపంచం అంతంకావటానికి చాలా వ్యవధి వున్నట్లు కన్పిస్తున్నది. సుమారు 500 కోట్ల సంవత్సరాలకు సూర్యుడు ఎర్రటి రాక్షసుడిగా మారి భూమిని, పరిసర గ్రహాలను మింగివేస్తాడు. ఇవి మాక్స్ ప్లాంక్ విశ్వవిద్యాలయంలోని ప్లాస్మా ఫిజిక్సు ఇన్‌స్టిట్యూట్ శాస్త్రజ్ఞుల అంచనాలు. భూమికి గల గురుత్వాకర్షణ శక్తివలన అంతరిక్షంలో నల్లటి రంధ్రాలు ఏర్పడగల విచిత్ర సంఘటనలు జరుగుతాయి. చివరకు యీ విశ్వంలో మిగిలేవి ఇనుప ముద్దలే. అవికూడా న్యూట్రాను నక్షత్రాలుగా విడిపోతాయి. అయితే యివన్నీ ప్రకృతిలో మనకు తెలియని రహస్యాలు లేకపోతే, లేదా ప్రకృతిలో మార్పులు జరుగకపోతేనే సంభవించగలవంటున్నారు.

ఎక్కువరోజులు జీవించలేదు. అయినా సర్జరీలో అతనో పెద్ద హీరో అయిపోయేడు ప్రపంచం ఎప్పుడూ ట్రెండ్ సెట్టర్స్ అంటే మార్గదర్శకుల్నే జ్ఞాపకం పెట్టుకుంటుంది. అతనే హెర్నియాలో ఫైల్స్ చేసుకుంటూ కూర్చుంటే మన సర్జరీ ఒక అడుగు ముందుకు కదిలేదా ? అలాగే నాకూ కావాలని ఉంది మాధవీ. ఏదో చేయాలని ఉంది. నువ్వు తిరిగేసే పుటల్లో నా పేరూ చేరాలని ఉంది. ఈ ప్రాక్టీసు మనిషి మేధని పరీక్షించేది కాదు నాకు జీవితంలో ఏదో చేయాలని ఆరాటం ఉంది. నేను ఆరాటాన్ని తీర్చుకోకుండానే చనిపోతానేమో' అంటూ అతను బాధగా అంటే ఆమె ఏడ్చినంత పనిచేసింది. అప్పటినించి అతన్ని కదలించడం మానేసింది. కాని అతను ఇప్పటివరకూ చదువు చెప్పినవాళ్లలో మాధవి బెస్ట్ స్టూడెంట్.

రోజూ తను నాలుగు గంటలకు వెళ్లగానే టిఫినూ కాఫీ ఆమె స్వయంగా చేసి తెస్తుంది 'నీ వెందుకమ్మా? వంటవాడు ఉన్నాడుకదా' అంటే 'ఏంటో డాక్టరుగారూ ! మీకు నా చేతులతో ఇస్తేనే తృప్తి' అంటుంది. తన్ను యింతగా ఏ మనిషీ గౌరవించలేదు. గౌరవించేరేమో ? అయినా అది బాహాటంగా ప్రదర్శించలేదు. ఆరుగంటలకు చదువు అయిపోగానే తనే స్వయంగా వచ్చి తన యింట్లో విడిచి పెడుతుంది కారులో 'నేను వెళ్లిపోతాను' అంటే వినదు.

'పోనీ డ్రైవరుని యిచ్చి పంపించు ! నీతో రావాలంటే నాకు సిగ్గు' అంటే 'మీరు ఏం అయినా అనుకోండి. నాకు మీ గురించి ఖచ్చితమైన అభిప్రాయాలున్నాయి. నేను వాటికి తోచినట్టే చేస్తాను. కాని మీ మాట వినను' అనేది

మాధవినించి తనకూ కాస్తంత వోదార్పు అంటూ కలిగింది. ఇంకా తను మూడు నెలలు ఎలాగో అలా గడిపేస్తే సూపర్ స్పెషలైజేషన్‌కి పోతాడు.

మాధవి పరీక్షలు ఇంకో వారంరోజుల్లో ఉన్నాయి. ఆ పిల్ల రాత్రీ పగలూ చాలా శ్రద్ధగా చదువుతూంది.

డాక్టర్ విశ్వంతో సమయం వచ్చినప్పుడు చెప్పాలి 'మాధవి చాలా మంచి సర్జన్ అవుతుంది మీకు చేదోడుగా ఉంటుం'దంటూ.

ఇంట్లో తనకూ మధుకూ మధ్య రెండు అంతస్తుల మిద్దెకు సరిపోయేంత ఎత్తులో అడ్డు



గోడలున్నాయి ఇక అవి కూలవు. రోజులు గడుస్తున్నకొద్దీ పెరుగుతూనే ఉంటాయి. తను సూపర్ ఎం యస్‌కి వెళతానన్నప్పటినించీ, అప్పడప్పుడు కొద్దిగా హిష్టీరికల్‌గా కూడా ప్రవర్తిస్తూంది. 'నన్ను మీరు చదువుకునే రెండేళ్లూ ఎక్కడ ఉండమంటారు? మా నాన్నా అమ్మా దగ్గర నేను ఉండను' అంటుంది.

'ఏందుకేంటి ?' అన్నాడు తను.

'నాకు వాళ్ల దగ్గరికి వెళ్లాలంటే చాలా చిన్నతనంగా ఉంటుంది. మీ పేర వాళ్ళువిని మీరేంటో డబ్బు వేలలో గడించేస్తున్నారనీ, నా యిల్లూ వొళ్ళూ బంగారంతో నింపేస్తున్నారనీ అనుకుంటున్నారు నేను ఇలా ఏ నగా లేకుండా వాళ్లయింటికి వెళ్లి రెండేళ్లు వాళ్లమీదే బ్రతకలేను.'

మధు నోరు విప్పితే డబ్బు అంటుంది 'మీరు అలా ఎక్కడికో వెళ్లేబదులు ఈ విశ్వంగారి దగ్గరే అసిస్టెంటుగా ఉండిపోండి. మెల్లగా ఆయనంత కాకపోయినా ఆయనలో సావు ప్రాక్టీసు అయినా మీకు వస్తుంది' అంటూ ఈ మధ్య కొత్తపాట మొదలు పెట్టింది

తను 'మాధూ ! విశ్వంగారి ప్రాక్టీసు ఆయనకే చెందింది అక్కడికి వచ్చేవాళ్లు సర్జరీ గురించి కాదు విశ్వంగారి గురించివస్తున్నారు' అంటాడు తను

'కాదు కొన్నాళ్లుపోతే వాళ్లే అలవాటు పడ్తారు' అంటుంది ఆమె.

అలా యిద్దరిమధ్యా ఘర్షణ.

మొన్న విశ్వంగారు ఊరికి వెళ్లింతరువాత 'మధూ చూసేవా నేను చెప్పలేదూ విశ్వంగారు లేకపోతే ఎవరూ రారంటూ' అంటూ అన్నాడు.

'అంత పొంగిపోకండి మీరు రైటు అని. అయినా సిగ్గుగాలేదూ మీకు చెప్పడానికి నాకు ప్రాక్టీసు రావటంలేదూ అంటూ' అని తిట్టింది

రోజూ యింట్లో ఏదో వొక మనస్తాపం.

అటు ఆసుపత్రికి వెళ్లాలని లేదు తనకు.

వినాయక చవితి రోజున గుంటూరులో 'ఆంధ్రా కార్టూనిస్ట్స్ అసోసియేషన్' ద్వితీయ వార్షికోత్సవ సభలో కృతజ్ఞతలు తెలుపుతున్న సన్మానితుడు, కార్టూనిస్టు శ్రీ సత్యమూర్తి, శ్రీయుతులు పుచ్చా పూర్ణానందం, అమరేంద్ర, పొన్నెకంటి, జి. జి. కె. గార్లని చిత్రంలో చూడవచ్చు



నర్సింగ్ హోం

ఇటు నర్సింగ్‌హోంకి రావాలనిలేదు. అటు ఇంటికి పోవాలనీ అనిపించదు. ఎప్పుడు నాలుగు అవుతుందా, ఎప్పుడు మాధవికి చదువు చెబుతానా అని తను ఎదురుచూస్తూంటాడు.

అలా ఎదురు చూడనప్పుడు మధుని తను చదువుకొనే రెండేళ్లు ఎక్కడుంచాలి ? అన్న ప్రశ్న

తనతో తీసుకుపోతే ? బాగనే ఉంటుంది కాని వచ్చే స్టైపండ్‌తో ఢిల్లీలాంటి స్థలంలో ఇద్దరు బ్రతుకగలరా ? తను వొక్కడే అంటే ఏ మెడికల్ కాలేజీ హాస్టల్లో అయినా ఎవరితోనైనా గది పంచుకోవచ్చు. కాని ఈమె వస్తే, ఈమె గురించి తను ప్రత్యేకంగా గది అంటూ తీసుకోవాలి సంసారం పెట్టాలి.

బంధువుల దగ్గర ఎవరిదగ్గరా ఉండనంటుంది తను ఎంత విడమర్చి ఈ సంగతులను చెప్పినా దీనికితోడు—అసలు తన్ను ఢిల్లీకి వెళ్లనేవద్దంటుంది ఇక్కడే ఉండి ఇలానే జీవితాన్ని జరగనీ అంటుంది. ఈమెతో పెద్దచిక్కే వచ్చింది. ఇవన్నీ ఆలోచించి, ఆలోచించి ఆమె మనస్సు చెడగొట్టుకుంటూ హిష్టీరియా కూడా తెచ్చుకుంటూంది.

తను ఏమయినా వెళతాడు. ప్రపంచంలో ఏ శక్తీ తన్ను ఆపలేదు. అంతగా మధు మరీ పట్టుబడితే తనతో తీసికెళ్లి ఎలాగో భరిస్తాడు రానంటే ఇక్కడే ఉంటుంది. తను తనస్టైఫండ్‌లో మిగిల్చి ఈమెకు నెలనెలా పంపిస్తాడు.

ఇంతలో 'డాక్టర్' అంటూ పిలిచింది నర్స్.

'ఏంటి ?' అన్నాడు శేఖర్.

'మిమ్మల్ని అర్జంటుగా డాక్టర్ రాజా నర్సింగ్‌హోంలోకి రమ్మంటున్నారు.'

శేఖర్ లోనికి వెళ్లేడు. డాక్టర్ రాజా చాలా హడావుడిలో పేషంటు బి.పి. చూస్తున్నాడు తను పేషంటు ముఖం చూసి రవి అని గుర్తుపట్టేడు. ఆ కుర్రాడి ముఖం పాలిపోయి ఉంది. కాళ్లమడమల దగ్గర రక్తం ధారగా కారుతూంది. 'అమ్మానొప్పి' అంటూ మూల్గుతున్నాడు. బి.పి. చూడడం పూర్తి చేసి సిస్టర్‌తో రాజా 'బ్లడ్ గ్రూపింగుకు క్రాస్ మాచింగ్‌కూ తీసుకోండి' అన్నాడు.

శేఖర్‌వైపు తిరిగి, 'ఈ కుర్రాడు మనదగ్గరికి రెండుసార్లు వచ్చాడా ? మనం యితన్ని నచ్చ చెప్పేందుకు ప్రయత్నించేమా ? ఇవాళ నాలుగో అంతస్తు అతని క్వార్టరునుండి దూకేసేడట డాక్టర్' అని ప్రక్కకు తప్పుకున్నాడు.

శేఖర్ మొదట కాళ్ళు పరీక్షించేడు కాళ్లకు మడమల ముందు భాగంలో మీడియల్ మాలియోలస్ కింద రెండు కాళ్లకూ అర యించి లోతుగా ఇంచి పైనే తెగి ఉంది. అది బాకుతో కోసినట్టుగా ఉంది. అక్కడ ఉండే రక్తనాళం తెగి రక్తం నల్లాలోంచి కారుతూన్నట్టు కారుతూంది. అప్పటికే రవి రక్తం చాలా పోవడంనించి మనిషి చాలా పేలవంగా అయిపోయేడు. సిస్టర్‌తో ఆర్టరీఫోర్ సెప్సు తెప్పించి రక్తం కారకుండా టెంపరరీగా పెట్టేడు. తర్వాత పిక్కను గట్టిగా తాడుతో కట్టేసి చేయిని చూసేడు. చేయి రెండు ఎముకలూ విరిగినట్టు అనిపించింది చేయి కదిలితే ఏడుస్తున్నాడు కుర్రాడు కాలూ కదిల్చేందుకు ప్రయత్నించేడు కుడికాలుమీద ఎముక విరిగినట్టుంది. ఎమర్జన్సీ ఎక్సురేలు తీయించే నిమిత్తం ఎక్సురే కుర్రాడికి పోర్టబుల్ ఎక్సురే తెమ్మని ఫోన్‌చేసి, నర్సుతో 'సిస్టర్ కుర్రాడిని థియేటర్‌లోకితీసికెళ్లండి. ఇంతలో బ్లడ్ గ్రూప్ తెలియగానే వొక రెండు సీసాల రక్తం తెప్పించండి' అని తను థియేటర్ యాంటీ రూంలోకి వెళ్లేడు. తొందరగా డ్రస్ మార్చుకుని థియేటర్‌లోనికి వచ్చేడు. రాజా కూడా అతని వెంబడే వచ్చేడు. థియేటర్‌లో లైటువేసి పరీక్షించి 'ఆర్టరీలు తెగిపోయేయి తెగిన ఆర్టరీ రెండు చివరల్నీ కలుపుదాం అతుక్కుంటే కాలు వస్తుంది అతుక్కోకపోతే తర్వాత కాలు తీసేయవలసి వస్తుంది' అంటూ రెండు చివరలూ కలిపి కుట్లు వేసేడు. కుట్లు వేస్తూవున్నప్పుడు రాజాతో 'చూడండి డాక్టర్ స్కాల్‌పల్ తీసుకుని కోసినట్లు ఎంత నీట్‌గా ఉన్నాయో ఈ రెండు కట్సూ. అంటే ఈ కుర్రాడు మొదట రెండు కాళ్లూ బ్లేడుతో కోసుకుని నాలుగో అంతస్తుమీదనించి గెంతేసేడు. ఇదో డిప్రెసివ్‌స్టేట్. మనం ఈ కుర్రాడ్ని సైకియాట్రిస్ట్ దగ్గరికి కూడా తీసుకెళ్లమని వొక నెల్రకిందట చెప్పేం. తీసుకెళ్లారా.'

'నేను ఉత్తరం రాసి పంపించేనండీ! యీ కుర్రాడు సైకియాట్రిస్ట్ యిచ్చిన మందులే వాడుకుంటున్నాడు.'

'వీళ్ల జీవితాలు యింతే, వీళ్ళిలా ఆత్మహత్యా ప్రయత్నాలు చేస్తూనే ఉంటారు – బ్రతికినంత కాలం,' అని 'కుట్లు వేయడం పూర్తికాగానే థియేటర్ బయటికి తెచ్చేరు అప్పటికే యక్సురే మిషీన్ వచ్చి ఉంది కావలసిన యక్సురేలు తీసుకుని వెట్‌ఫిల్మ్‌ని చూసి కుడిచేతి ఎముకా కుడికాలు ఎముకా విరిగాయని ప్లాష్టరు చేసి రక్తం ఎక్కించడం మొదలుపెట్టేరు

ఒక గంటసేపు పేషంటు ప్రక్కనే ఉండి బ్లడ్‌ప్రెషర్ కొద్దిగా పెరిగింతరువాత శేఖర్ మాధవి యింటికి బయలుదేరేడు కేసుని రాజాకి అప్పచెప్పి

(ఇంకా వుంది)

నిజం

నిప్పులాంటిదని
నిజం
ఒప్పుకున్నారు
జనం
అందుకే
ఎక్కడికక్కడ
ఎవరికి వారే
ఎప్పటికప్పుడు
ఆ నిప్పును
చప్పచప్పన
ఆర్పేస్తున్నారు
గప్పచుప్పుగా

"జోశ్యభట్ల"


మంగళకరమైన వెన్నెల మోమును
మెరుగు పరచటానికి
ఐటెక్స్
మాట్ ఫినిష్ తిలకం
దేశమంతటా నాగరిక యువతులు కోరి ధరించేది ఐటెక్స్ తిలకం నారీమణుల పుష్ప వికాసాన్ని అద్భుత సౌందర్యాన్ని ప్రస్ఫుటం చేసేటందుకే కన్నులకింపైన 14 రంగులలో దొరుకుతున్నవి. శాస్త్రీయ విధానంలో తయారుచేయబడు ఐటెక్స్ తిలకం చర్మానికి ఎటువంటి హానియు కలుగజేయదు
DELUXE KUMKUM
EYETEX
SHAKE WELL
EYETEX
ఐటెక్స్
38 సంవత్సరములుగ మీ నమ్మకానికి పాత్రమైన ఉన్నతమైన చిహ్నం
అరవింద్ లాబొరేటరీస్ మద్రాసు 600033



'ఆలు-మగలు'లో అక్కినేని, లక్ష్మీకాంత

పద్మశ్రీ చిత్రం ఎప్పుడు ?

మంచి మంచి చిత్రాలను అందించిన "పద్మశ్రీ" సంస్థ గత రెండేండ్ల మంచి చిత్ర నిర్మాణం జోలికి పోవకపోవడం, ప్రేక్షకులకు ఆయిష్టంగా వుంది. ఇదే మాటను ఆ సంస్థ యజమాని వెంకటేశ్వర్లుగారిని ప్రశ్నించాను.

"బలమైన కథ దొరకలేదు. రోజూ ఒక కథ వింటూనేవున్నాం. ఎప్పుడు కథ సరయినది లభిస్తుందో, అప్పుడే చిత్ర నిర్మాణం", అన్నారు పద్మశ్రీ అధినేత.

"నటసామ్రాట్"తో చిత్రం నిర్మించే ఉద్దేశ్యం వెంకటేశ్వర్లుగారికి వున్నట్టు, ఆయన మాటల్లో స్ఫురించింది.

"పద్మశ్రీ" సంస్థ ప్రకాశించడానికి పుల్లయ్యగారు కారణకర్త అన్నది జగమెరిగిన నిజం.

పుల్లయ్యగారిచ్చిన "అర్ధాంగి, వెంకటేశ్వర మహాత్యం, సిరిసంపదలు, కొడుకు ... కోడలు" చిత్రాలు ఆ సంస్థ వెరైటీని కోరుతుంది అనేది నిజాన్ని బహిర్గతం చేస్తున్నాయి.

జయప్రదకు మరో మంచి పాత్ర

1976లో రెండు హిట్ చిత్రాల నాయికగా పేరు గడించిన జయప్రదకు సింగీతం రూపొందిస్తున్న "అందమే ఆనందం" చిత్రంలో మరొక మంచి అవకాశం లభించింది.

"ఇల్లు...గుడి...మడి" తప్ప మరో ప్రపంచం తెలియని ఆస్తికురాలుగా జయప్రద, ఆమెను గాఢంగా ప్రేమించే భర్తగా రంగనాథ్ నటిస్తున్న "అందమే ఆనందం" వర్ణచిత్రానికి సముద్రాల సంభాషణలను, సత్యం సంగీతాన్ని, శ్రీకాంత్ ఛాయను నిర్వహిస్తున్నారు.

ఈ చిత్రంలో జయలక్ష్మి, నారాయణరావు, రాజశ్రీ, కాంతారావు, సాక్షి రంగారావు సహతారాగణం.

"ఆలుమగలు ఒకర్నొకరు అర్థం చేసుకుని, జీవిత నౌకను నడిపినప్పుడు వారి జీవితాలు ఆనందాన్ని అనుభవిస్తాయి" అనేడి సహజ నిజాన్ని చాటిచెప్పే చిత్రమే "అందమే ఆనంధం". ఈ చిత్రాన్ని శ్రీకాంత్‌సహతా నిర్మిస్తున్నారు.

"అందమే ఆనందం" షూటింగు విరామ సమయంలో "స్వర్గం... నరకం" జయలక్ష్మిని, ఆమె నటిస్తున్న చిత్రాల గూర్చి అడిగాను.



'స్నేహం'లో దృశ్యం



'అన్నదమ్ముల శపథం'లో జ్యోతి

తెలుగులో బాలయ్యగారి ఈనాటి బంధము ఏనాటిదో, పి. చంద్రశేఖరరెడ్డిగారి ఏరువాక, ప్రసన్నలక్ష్మి పిక్చర్స్‌వారి చిత్రం, ప్రపూర్ణ మూవీస్‌వారి భలే అల్లుడు చిత్రాలలో నటిస్తున్న నిజాన్ని ఆనిద వెల్లడించింది.

భలే అల్లుడు


ప్రపూర్ణ మూవీస్ రంగుల్లో నిర్మిస్తున్న కొత్తతరహా చిత్రానికి "భలే అల్లుడు" అని పేరిడినట్టు, నిర్మాతలు వితలేశ్వరరావు, చౌదరిగార్లు చెప్పారు.

"రెబల్‌స్టార్" భలే అల్లుడుగా నటిస్తున్న ప్రపూర్ణ మూవీస్‌వారి చిత్రంలో శారద, పద్మప్రియ, జయలక్ష్మి, రావు గోపాలరావు, అల్లు రామలింగయ్య, మోహన్‌బాబు, చంద్రమోహన్, గిరిజారాణి ముఖ్య పాత్రధారులు.

"భలే అల్లుడు" చిత్రాన్ని, దర్శకుడు పి. చంద్రశేఖరరెడ్డి బలేగా రూపొందించినట్టు, రషస్ చూచినవాళ్ళు అభిప్రాయపడ్డారు.

ఈ చిత్రానికి గొల్లపూడి మాటలు, జె. వి. రాఘవులు సంగీతం, ప్రకాష్ ఛాయాగ్రహణం, బి. ఎస్. కృష్ణ శిల్పం, మహేశ్వరరావు కూర్పు, కె. వి. రావు సహదర్శకత్వం సమంగా సహకరించాయి. అన్నపూర్ణకు యిదొక మంచి చిత్రం.

— శ్రీనివాస్


ఆనందప్రదమైన రోజులు తిరిగి వచ్చేయి...
నలుగురూ కలిసి
ఆనందించే
సమయము ఇదే !
Thums Up
Thums Up
థమ్స్ అప్
కోలాయొక్క ఉల్లాసము
తాజాదనమునకు
నేస్తము

అపస్వరం

మల్లిక్

"అమ్మా... అన్నయ్యొచ్చాడే" అంటూ ప్రసాద్ చిన్నతమ్ముడు బాబిగాడు ఇంట్లోకి పరుగెత్తాడు.

చిట్టి "అన్నయ్యొచ్చాడు... అన్నయ్యొచ్చాడు" అంటూ గంతులు వేసింది. ప్రసాద్ అక్కయ్య జానకి ప్రసాద్ చేతిలోని సూట్‌కేసు అందుకుని ఓ ప్రక్కన పెట్టింది.

"ఇంత చిక్కిపోయావేమిటిరా తమ్ముడూ" అంది.

ప్రసాద్ ఏదో సమాధానం చెప్పేలోగ నాయనమ్మ లక్ష్మమ్మగారు హడావిడిగా వచ్చి ప్రసాద్‌ని కౌగలించుకున్నారు.

"మా నాయనే... మా నాయనే... వచ్చేశావా?... అదేమిట్రా అబ్బాయ్... పుల్లలా అయిపోయావ్... కాస్త నల్లబడ్డావ్‌కూడా... హాస్టలులో భోజనం సరిగ్గా పెట్టరా?" అని అడిగారు.

లక్ష్మమ్మగారికి ప్రసాద్ అంటే వల్లమాలిన ప్రేమ. అందుకు కారణం ప్రసాద్‌ది వాళ్ల తాతగారి పేరు కావడమే. ఇంతలో వంటింట్లోంచి ప్రసాద్ తల్లి సీతమ్మ వచ్చింది. వెనకాలే వార్త చేరేసిన బాబిగాడు కూడా పరుగెత్తుకవచ్చాడు.

"ఏరా?... ఉత్తరం రాయకుండానే ఊడిపడ్డావే?... సంక్రాంతి శలవులు యిచ్చేశారా?... దసరాకి వచ్చినప్పుడే నయం... యిప్పుడు మరీ చిక్కిపోయావేంరా?... నీ ఆరోగ్యం బావుంటుందా?" అంటూ ప్రశ్నల వర్షం కురిపించింది సీతమ్మ.

వీళ్లందరి ప్రేమానురాగాలకి ప్రసాద్ ఉక్కిరిబిక్కిరి అయిపోతున్నాడు.

"ఏరా... చదువులు ఎలా సాగుతున్నాయి?...' అంటూ అప్పుడే హాల్లోకి వచ్చిన రాఘవయ్య ప్రశ్నించాడు.

"నువ్వుండరా అబ్బాయ్... కుర్రనాగన్న ఇంటికి రాగానే. చదువుల మాటెత్తుతావు... పాపం... ఎప్పుడనగా భోజనం చేశాడో ఏమో?... వంటయిపోయిందిగానీ నువ్వు త్వరగా స్నానం చెయ్యిరాబాబూ... వేడివేడిగా యింత తిందువుగాని" అంటూ లక్ష్మమ్మగారు ప్రసాద్‌ని లాక్కెళ్లారు.

చిట్టి ప్రసాద్ సూట్‌కేసు తణిఖీ చేస్తుంది తనకోసం అన్నయ్యేమైనా తెచ్చాడేమోనని. చిట్టి శ్రమ ఫలించింది.

"అన్నయ్య స్వీట్సూ బొమ్మలూ తెచ్చాడోచ్" అంటూ గంతులు వేసింది చిట్టి.

ఎక్కడినుండో సుడిగాలిలా వచ్చాడు బాబిగాడు. చిట్టి చేతుల్లోంచి స్వీట్స్ పాకెట్ లాక్కుని "స్వీట్సు నాకు... బొమ్మలు నీకు" అన్నాడు. చిట్టి ఏడుపు లంకించుకుంది. దానికి తెలుసు బాబిగాడు స్వీట్సు తిన్నతరువాత బొమ్మలు కూడా లాక్కుంటాడని.

"ఒరేయ్ బాబిగా... చెల్లెలి దగ్గరనుండి అలా లాక్కొవచ్చా?... తప్పమ్మా... స్వీట్సు యిద్దరూ పంచుకోవాలమ్మా... మా బాబిగాడు మంచివాడు కదూ..." అంటూ జానకి వాడిని మచ్చిక చేసింది.

వాడు చిట్టికి సగం స్వీట్సు యిచ్చాడు. అది ఏడుపుమాని అప్పటికప్పుడే నవ్వేసింది.

భోజనాలయ్యాక అందరూ వరండాలో చేరి కబుర్లలో పడ్డారు. ప్రసాద్ కాలేజీ కబుర్లూ హాస్టలు కబుర్లూ చెప్తుంటే మిగతావాళ్లంతా అతని చుట్టూ చేరి శ్రద్ధగా వింటున్నారు. రాఘవయ్య మాత్రం ఒక మూలగా పుస్తకం చదువుతూ కూర్చున్నాడు. సీతమ్మ ఆయనకు ఎదురుగా కూర్చుని ప్రసాద్ చెప్పే మాటలు వింటుంది.

"మరేమో... అన్నయా... మీ హాస్టలులో ఆడుకోనిస్తారా?" చిట్టి తన ధర్మసందేహాన్ని వెలిబుచ్చింది.

"నీ ముఖం! హాస్టలులో ఆడితే టీచర్లు తంతారు... హాస్టలులో చదువుకోవాలి... తెలుసా?" బాబిగాడు అన్నయ్య చెప్పే మాటలకు చిట్టి అడ్డు తగిలినందుకు విసుక్కున్నాడు.

"అబ్బాయ్... మరి హాస్టలులో అంతమంది వుంటారుకదా... ఎక్కడ పెట్టిన వస్తువులు అక్కడే వుంటాయా లేకపోతే మాయమైపోతుం



కృష్ణ సమర్పించు

శ్రీ విజయకృష్ణా మూవీస్

అంతం కాదిది ఆరంభం!


ఈస్ట్‌మన్‌కలర్

స్క్రీన్‌ప్లే-దర్శకత్వం **విజయనిర్మల**

నిర్మాత **ఎస్.రమానంద్**

నిర్వహణ **ఎస్.రవికుమార్**

సహనిర్మాత **ఎస్.రఘునాథ్**



శ్రీ తారకరామా – శ్రీ నాగార్జున ఫిలింస్


VIMAL
A RELIANCE PRODUCT

పోట్లాట తరగతులు!

ఆస్ట్రేలియా కాలేజీలో మితా పిల్లలతోపాటు దోటి విద్యార్థులు ఒకరితో ఒకరు గొడవ పోట్లాడుకుంటే ఏ విధంగా తిట్టుకోవాలి, ఆ సమయంలో ఏలాటి మాటలు వాడాలి అనే విషయంమీద బాగా క్లాసుల్లో చెప్తున్నారట.

టెలిఫోనుకి కొత్త సాధనం!

స్వీడన్‌లో ఫోనుకు ఓ కొత్తరకం సాధనం కనిపెట్టి పెట్టారట. దీనివల్ల మనం ఫోను చేసిన నెంబరు ఆ సమయంలో ఎవరితోనో మాట్లాడుతూ వుంటే మనం ఒక బటను లాటిది నొక్కి రిసీవరు పెట్టేస్తే — అవతల ఫోను మాటలయిపోయాక మనకి కనెక్షను ఇస్తుందట. అలా ఫోను ఎంగేజ్డ్‌గా వున్నప్పుడు కాల్ చెయ్యం గాని— అవతల కనెక్షను ఆటో మాటిగ్గా వచ్చి, మనఫోను మోగుతుందన్నమాట. మనిషి మేధస్సు మేధస్సు కందనంతగా ఎదుగుతోంది! అదేనా!!!

రద్దీలో వెళ్తే 6 రూ.లు పన్ను!

సింగపూరులో రద్దీ బజారులలో కారుల్లో వెళ్ళడానికి వీల్లేదట. దీనికోసం కారుల రద్దీని తగ్గించడానికి ఆ బజారులలో కొన్ని రద్దీవేళలు

యువతరం

ఆ మధ్యనే ఇంటర్ పరీక్షలు వ్రాసిన వి. రామకృష్ణకు సినీ జర్నలిజం కూలంకషంగా నేర్చుకోవాలనుంది. కొంతకాలం



వాళ్ళ వూరు విశాఖ పట్నానికి ఒక సినీ పత్రిక ఏజంటుగాను విలేఖరిగాను పనిచేశానని చెప్పాడు. అప్పుడు కొందరు సినీ నటులని ఇంటర్వ్యూ కూడా చేశాడు. సినిమా రచన అన్నా దర్శకత్వమన్నా ఎంతో ఇష్టం. "కలం స్నేహం చేయటం, కథలు, గేయాలు వ్రాయటం నా హాబీలు. "శ్రీ స్నేహ" అనే కలం పేరుతో నా రచనలు కొన్ని అచ్చయినాయి" అని చెప్పాడు. ప్రస్తుతం టైప్‌రైటింగ్, షార్ట్ హాండులను కూడా నేర్చుకుంటున్నాడట — పుస్తక విక్రేతగా కూడా అనుభవం వుంది. స్వయం ఉపాధికి కృషిచేస్తూ విద్యను నేర్చుకుని — గ్రాడ్యుయేట్ కావాలని ఉవ్విళ్ళూరుతున్నాడు. [వి. యస్]



శ్రీ బాలయమ్మన్ క్రియేషన్స్ వారి

శ్రీరస్తు శుభమస్తు

నిర్మాత: వై. చిట్టిబాబు

కలర్

నిర్మాతలు

కె. నరసింహారావు, వై. వెంకటేశ్వరరావు, దొగుపర్తి సోమయ్య

నైజాం: శ్రీలక్ష్మి పిక్చర్స్
సీడెడ్: వీనస్ మూవీస్

నయనాభిరామం



మనసును దోచే మృదువైన
నేతలలో ప్రియ టెరీన్* చీరలు.
చిత్ర - విచిత్ర లతా పుష్పముల
విన్యాసముతో కూడినవి. కనులకు
ఇంపైన రంగులలో. ప్రతి
ఒక్కరి అభిరుచికి
అనుగుణంగా.

*టెరీన్ — వారి రిజిస్టర్డ్ ట్రేడ్ మార్క్.

దావణగేరె
ఫ్యాషన్ వస్త్రములు
ది దావణగేరే కాటన్ మిల్స్ లిమిటెడ్,
హనుమంతప్ప బిల్డింగ్స్,
చిత్రదుర్గ రోడ్, దావణగేరే-577 002

షో రూమ్: కావేరి భవన్, బెంగళూరు-560 009.
దాజిబాన్ పేట్, హుబ్లి 580 020.
చిత్ర దుర్గా రోడ్, దావణగేరే 577 002.

TA/DCM/C/1/TEL

సినిమా



'పక్కింటి అమ్మాయి'లో జయసుధ, చక్రవర్తి

డాక్టర్ — సినీ ఆక్టర్

"కృష్ణ త్రిపాత్రాభినయం నిర్వహిస్తారు," అన్నారు తోట సుబ్బారావు. ఈయన నేతృత్వంలో కె. శ్రీరామచంద్రమూర్తి నిర్మించే నరనారాయణ కంబైన్స్‌వారి పై చిత్రానికి పినిసెట్టి కథ, మాటలు రాశారు. చక్రవర్తి సంగీత దర్శకుడు. "అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకు షూటింగ్ ఉంటుంది," అన్నారు స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు వహించే విజయనిర్మల.

నాలుగు స్తంభాలాట

చంద్రమోహన్, నూతన్‌ప్రసాద్‌తోపాటు దర్శక నిర్మాత ఎం. ఎస్. గోపీనాథ్ పుత్రుడు సురేష్‌ను మరో హీరోగా నవత వారి పై చిత్రంలో పరిచయం చేస్తున్నట్లు నిర్మాత ఎన్. కృష్ణంరాజు తెలియజేశారు. రాజన్—నాగేంద్ర సంగీత దర్శకులు. గోపాలరెడ్డి ఛాయాగ్రాహకుడు. పాత్రికేయుడు డి. నారాయణవర్మ కథకు జంధ్యాల స్క్రీన్‌ప్లే, సంభాషణలు సమకూర్చి, దర్శకత్వం వహిస్తారని నిర్మాణ బాధ్యతలు వహించే ఎస్. అచ్యుతరామరాజు తెలియజేశారు.

వేమన

"చిల్లర భావనారాయణగారు రాసిన 'వేమన' నాటకంలో నేను ప్రధాన పాత్ర ధరిస్తూ యాభై సార్లకు పైగా ప్రదర్శించాను. ఇప్పుడా నాటకం ఆధారంగా తయారయ్యే చిత్రంలో ప్రధాన పాత్రను ఒక ప్రముఖ హీరో ధరిస్తారు," అన్నారు వేజెళ్ళ సత్యనారాయణ. ఈయన దర్శకత్వంలో ఎన్. కృష్ణంరాజు నిర్మించే రూబీ మూవీస్ "వేమన" చిత్రానికి జి. కె. వెంకటేశ్ సంగీత దర్శకుడు. కొండపనేని రామలింగేశ్వరరావు శిల్ప దర్శకుడు.

గణేశ్ మహిమ

"చిలిపి మొగుడు" అనంతరం భార్గవ విఠల్ కంబైన్స్ సంస్థ నిర్మించే పై చిత్రానికి వినాయక చవితి రోజున రికార్డింగ్ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. "ఆస్తికత్వానికి—నాస్తికత్వానికి మధ్య చెలరేగిన సంఘర్షణ ఆధారంగా ఇతివృత్తం రూపొందించబడింది," అన్నారు ఈ చిత్రాన్ని సమర్పించే కె. సత్యనారాయణ. రాజశ్రీ మాటలు, పాటలు రాశారు. ఎం. ఎస్. విశ్వనాథన్ సంగీత దర్శకుడు. కె. సత్యం సంకలనకర్త. ఎం. ఎస్. ఆర్. కె. విఠల్, టి. నారాయణ నిర్మాతలు. దీపావళికి విడుదల చేయాలనుకుంటున్నట్లు నిర్వహణ బాధ్యతలు వహించే ఎస్. గోపాలరెడ్డి తెలియజేశారు. 'మంత్రశక్తి — దైవభక్తి' ఫేమ్ మణిమురుగన్ ఈ చిత్ర దర్శకుడు.

విజయభేరి

ప్రముఖ కన్నడ హీరో రాజ్‌కుమార్ సరసన జయప్రద, జయచిత్ర పాల్గొన్న శ్రీ గణపతి ఎంటర్‌ప్రైసెస్‌వారి "విజయభేరి" భారీ చిత్రానికి ఇటీవల వీనస్ స్టూడియోలో రికార్డింగ్ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. మాటలు, పాటలు రాజశ్రీ రాశారు. జి. కె. వెంకటేశ్ సంగీత దర్శకుడు. మోహన్ సంకలనకర్త.




'దేవతల కల్యాణం'లో శ్రీదేవి

సంక్రాంతి అల్లుళ్ళు

"ఘరానా గంగులు" అనంతరం ఎ. పోతరాజు నిర్మించే సరిగమ ప్రొడక్షన్స్ "సంక్రాంతి అల్లుళ్ళు" చిత్రానికి కట్టా సుబ్బారావు దర్శకుడు.

'విజయభేరి'లో జయచిత్ర







సినిమా


రిజిష్టరైన కొన్ని చిత్రాల పేర్లు

టి.వి. ఇంటర్నేషనల్ వారి "పట్నం మొగుడు - పల్లెటూరి పెళ్ళాం", రూబీ మూవీస్ "విప్లవ రాగం", శ్రీ వరలక్ష్మి కంబైన్స్ "రాధా మాధవి", జాన్ పాక్ ప్రొడక్షన్స్ "సర్పయాగం", తెన్నేటి ప్రొడక్షన్స్ "దక్షిణ", ఆదిశక్తి చిత్ర "జట్కా రంగడు," రాధాకృష్ణ మూవీస్ "భోళాశంకరుడు".★

'బంగారు భూమి'లో గీత




ప్రకృతి రహస్యం కనుగొనబడింది



ఇది సహజంగా, మృదువుగా మీ వంటి ఛాయను పెంపొందిస్తుంది

చర్మానికి నలుపుదనం ఎలా సంక్రమిస్తుంది

ఏమిటీ, కాలక్రమేణా మన వళ్లు నెమ్మది నెమ్మదిగా నల్లబడుతుందా ? అవును, ఇది లోపల నుంచీ, బయట నుంచీ కూడా రెండు విధాల జరుగుతుంది. మీ చర్మం లోపల ఒక నల్లని రంగు పదార్థం ఉంది. చర్మపు నలుపు దనానికి ఇదే కారణం. ఇది ఎంత హెచ్చుగా ఉంటే మనుషులు అంత నల్లగా ఉంటారు.



ఇది ఇలా ఉండగా, మీరు ఎండలోకి వెళ్లినప్పుడల్లా సూర్యుని అల్ట్రావయొలెట్ కిరణాలు మీ చర్మంలో ప్రవేశిస్తాయి. దాంతో మీరు మరికాస్త నల్లబడతారు.

వంటి ఛాయను పెంచడానికి పురాతన పద్ధతి ఏదైనా ఉందా ?

వందలాది సంవత్సరాలుగా ఆడవారు — సెనగపిండి, పాల మీగడ, నిమ్మరసం, గ్లిసరీన్ ఇంకా ఏవేవో ఉపయోగిస్తూ వస్తున్నారు. వీటి మూలంగా చర్మం మెత్తబడి కాస్త మెరవచ్చు. అంతేగాని చర్మాన్ని నిజంగా ఎర్రగా చేయలేవు. మరొక తెగకు చెందినవి బ్లీచింగ్ పదార్థాలు. ఇవి ఎంత హానికరమైనవో వేరే చెప్పనక్కర్లేదు. అపురూపమైన మీ పట్టు బట్టల్ని మీరు బ్లీచ్ చేస్తారా ? మీ చర్మం కూడా పట్టులాగ నాజూకు అయినది. పట్టుకంటె అపురూపమైనది.

విజ్ఞాన విజయం ! ఫెయిర్ అండ్ లవ్లీ సహజంగా, మృదువుగా తన పని చేస్తుంది.



ఫెయిర్ అండ్ లవ్లీ విజ్ఞాన ప్రపంచం సాధించిన విజయం. ప్రపంచంలో మొట్టమొదటిసారిగా, సహజంగా, మృదువుగా మీ శరీర ఛాయను ఎర్రబరిచే సాధనం ఇది. ఫెయిర్ అండ్ లవ్లీ క్రీమును మీరు రాసుకున్నప్పుడు, అది మీ చర్మంలోకి ప్రవేశించి పనిచేస్తుంది — సహజంగా, మృదువుగా, సురక్షితంగా. దాంతో, మీ శరీర ఛాయ ఇతరులు మెచ్చుకొనేలా ఎర్రబడుతుంది.

అంతేకాదు ఫెయిర్ అండ్ లవ్లీ మీ చర్మాన్ని బయటనుంచి కూడా సంరక్షిస్తుంది. దీనిలో సూర్య కిరణాలను వడబోసే పదార్థాల మిశ్రమం ఉంది. ఇది ఎండలోని అల్ట్రావయొలెట్ కిరణాలను వడబోసి మీ చర్మం ఎండ వల్ల నల్లబడకుండా కాపాడుతుంది. అయినప్పటికీ సూర్య కిరణాలలోని ఆరోగ్యమంతటినీ మీరు పూర్తిగా పొందగలుగుతారు.


6 వారాలకు మీకే తేడా కనపడుతుంది !

వాడి చూస్తే మీకే రుజువు అవుతుంది. ఫెయిర్ అండ్ లవ్లీని ఆరు వారాలపాటు నియమంగా వాడితే, మీతో పాటు ఇతరులు కూడా మీ వంటి ఛాయలో మార్పును గుర్తిస్తారు. ప్రకృతి సహజమైన రీతిలో మీ చ... లొంగదీస్తుంది ఫెయిర్ అండ్ లవ్లీ.

ఫెయిర్ అండ్ లవ్లీ క్రీమ్ నల్ల చర్మా... ఎర్రబరచడంతో పాటు ఇంకా చేస్తుంది



ఫెయిర్ అండ్ లవ్లీ మీ చర్మానికి కోమలత్వం సమకూరుస్తుంది. మనోహరమైన సువాసన చేకూరుస్తుంది. రోజుకు కనీసం ఒకసారి వాడండి. రెండు సార్లు వాడితే మరీ మంచిది. నియమంగా వాడితే, మీ వంటి ఛాయ పెంపొందుతుంది, అలాగే ఉంటుంది. సహజంగా, మృదువుగా ఎరుపెక్కుతుంది.



ఫెయిర్ అండ్ లవ్లీ — నల్లని చర్మాన్ని ఎర్ర బరచడం కోసం సున్నితమైన తీరు

హిందుస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి.

లింటాస్—FALOV.10 2

సీరియల్

సాగర మథనం

మూలెళ్ళ ఉమాదేవి

రవి ఆలోచనల్లో పడి నడుస్తున్నాడు. తల భారంగా వుంది. 'తను ప్రాణప్రదంగా ఆరాధించే సుధ! ఓహో, ఎలా ప్రవర్తించింది ?!' అంతులేని మూగవేదన అనుభవిస్తోంది మనసు. జరిగిన సంఘటన తాత్కాలికంగా మరచిపోవాలని ఎదుట సినిమా హాల్లో నూన్ షో ఏదో వుంటే వెళ్లి కూర్చున్నాడు. సినిమా మొదలై చాలా సేపయినట్టుంది. ఏదో పాత హిందీ సినిమా. కొంతసేపు కూర్చుని బయటకొచ్చేసాడు. కొంత దూరం నడిచేసరికి ఎదురుగా శంకరం కనిపించాడు. శంకరం ఇంటికి రవి వెళ్లి చాలా కాలమైంది.

''ఏమిటోయ్. ఎల్లపూసయిపోయావ్?'' అన్నాడు శంకరం భుజం తట్టి.

''క్లాసులు ఎక్కువగా వుంటున్నాయి. తీరిక చిక్కడం లేదు'' అన్నాడు రవి గిల్టీగా ముఖంపెట్టి.

''ఇప్పుడు దొరికావ్. ఇంటికి పద. మీ అక్కయ్య రోజూ నా ప్రాణాలు తోడేస్తోంది నువ్వెందుకు రావడంలేదని'' అన్నాడు శంకరం.

''ఈ సమయంలోనా ? సాయంత్రం వస్తా''నన్నాడు రవి.

''అదేం కుదరదు. మా ఇంటికి రావడానికి వేళాపాళా ఏమీ అఖ్కర్లేదులే. పద'' బలవంతం చేసాడు శంకరం.

అతనితో వెళ్లక తప్పలేదు రవికి. ఆరోజు రాత్రి తొమ్మిది గంటల వరకూ హాయిగా గడిచిపోయింది రవికి. రవీ, శంకరం చదరంగం ఆడుతూ కూర్చున్నారు. సుగుణ మధ్యలో రెండుసార్లు వచ్చి టీ లిచ్చి వెళ్లింది భోజనం అక్కడ చెయ్యకుండా వెళ్లడానికి కుదరదంది సుగుణ.

''మరోసారి వస్తా.'' నన్నాడు రవి మొహమాటంగా.

సుగుణ మాత్రం ఒప్పుకోలేదు.

దీనంగా చూసాడు శంకరంవైపు.

''చూడు బాబూ! యిక్కడ సర్వాధికారిణి సుగుణ! నాతో ట్రీటీ కుదుర్చుకున్నా ప్రయోజనం వుండదు.'' అన్నాడు శంకరం.

ఆ దంపతుల్ని చూస్తుంటే ముచ్చటనిపించింది రవికి. ఇద్దరూ స్నేహితుల్లా వుంటారు. సుగుణ కొసరి కొసరి వడ్డిస్తూ వుంటే తల్లి గుర్తుకొచ్చింది రవికి. 'సుగుణా, కవితా, సరళాదేవి – వీళ్లందరూ లేకపోతే తను వుండగలిగేవాడా ?' అనుకున్నాడు.

(గత సంచిక తరువాయి)

నెల రోజులు గడిచిపోయాయి. పరీక్షలు దగ్గరౌతున్నాయి కనుక క్లాసులు ఎక్కువగా వుండడంలేదు రవికి. సరళ పరీక్షలు రాయడానికి వెళ్లిపోయింది నెల రోజులు సెలవు తీసుకుని. ఆమె లేకపోవడంవలన స్టాఫ్ రూంలో కూర్చుంటే అదోలా వుంటోంది రవికి. ఆనాటి యిన్సిడెంట్‌తో సుధవైపు చూడడం మానేసాడు రవి. అప్పుడప్పుడు ఆమె మాటలు గుర్తుకొచ్చి బాధపడుతూ వుంటాడు. సుధకూడా ఆనాటి నుండి కవితా వాళ్ల యింటికి రావడం

జరిగిన కథ – 4 : ఓ కాలేజీలో లెక్చరర్‌గా పని చేస్తుంటాడు రవీంద్ర. తన స్టూడెంట్ కవిత ఇంట్లో ఓ పోర్షను అద్దెకు తీసుకొంటాడు. మిత్రుడు శంకరంతో కలసి సినిమాకి వెళ్లిన అతనికి ఆ హాల్లో ఎకనమిక్స్ లెక్చరర్ గోపీనాథ్ ప్రక్కన కూర్చున్న యువతిని ఎక్కడో చూసినట్లు జ్ఞాపకం. లోగడ తను పెళ్లి చూపుల్లో చూసిన సుధే ఆ యువతి అని రవీంద్రకు గుర్తు వస్తుంది. రవీంద్ర పట్ల సుధ తన అయిష్టతను చూపుతుంటుంది. సుధను లోబరుచుకొని తనవెంట తిప్పుతున్న గోపీనాథ్ దుర్మార్గుడని సరళాదేవి ద్వారా తెలుసుకున్న రవి, ఆమెను కాపాడే విధానాలను గురించి ఆలోచిస్తుంటాడు. ఓ రోజు 'గోపీనాథ్ మంచివాడు కాదు' అని సుధతో చెప్పి ఆమెచే చీవాట్లు తింటాడు రవి.

మానుకుంది. కవిత పిలిచినప్పుడల్లా ఏదో సాకు చెప్పి తప్పించుకుంటోంది. రవంటే ఆమెకు కోపం ఎక్కువైంది. అతని క్లాసులకు వెళ్లడం లేదు సుధ. రవిని టీజ్ చెయ్యాలని గోపీనాథ్‌తో కావాలనే ఎక్కువగా తిరుగుతోంది.

ఇక రెండు రోజుల్లో ప్రిపరేటరీ హాలిడేస్ యిచ్చేస్తారు. సెలవల్లో చదవడానికి పుస్తకాలు తెచ్చుకుందామని కాలేజీ లైబ్రరీకెళ్లాడు రవి. పుస్తకాలు చూస్తూ వుండగా సుధ లైబ్రరీలో అడుగుపెట్టింది. ఆమెను ఒకసారి చూసి తన పనిలో మునిగిపోయాడు. సుధ రవిని చూడ లేదు. వాళ్లిద్దరి మధ్య పుస్తకాల షెల్ఫ్ వుంది. ఇంతలో హడావిడిగా గోపీనాథ్ కూడా వచ్చాడు.

''సుధా, ఈ రోజు నా బర్త్‌డే ! నువ్వు సాయంత్రం ఆరు గంటలకి ఇంటికి రావాలి'' అన్నాడు మెల్లగా. అక్కడ యింకెవరూ లేరు లైబ్రరీయన్ దూరంగా వున్నాడు.

''అరే ! ఇప్పుడు చెప్తున్నారేమిటి ? ఏదైనా హోటల్లో అరేంజ్ చెయ్యక పోయారా ?'' అంది సుధ.

''తీరిక లేక హోటల్లో ఎరేంజ్ చెయ్య లేకపోయాను. నువ్వు తప్పకుండా ఈ రోజు ఇంటికి రావాలి. ఈ రోజు మాత్రం ఏదో సాకు చెప్పి తప్పించుకోడానికి ప్రయత్నం చెయ్యవద్దు'' అన్నాడు గోపీ.

''నేను రాననలేదుగా !'' అంది సుధ.

''యింటికి ఎప్పుడు రమ్మని పిలిచినా ఏదో చెప్పి మానుకుంటున్నావ్. ఈ రోజు కూడ ఏదో అభ్యంతరం చెప్తావేమోనని.'' అని నవ్వేడు గోపి.

''నో నో ! తప్పకుండా వస్తా. మెనీ హేపీ రిటర్న్స్ ఆఫ్ ది డే.'' అంది సుధ

''ఆరో గంట అయ్యేసరికి రావాలి.'' అని గోపి వెళ్లిపోయాడు. కొంతసేపటికి సుధ కూడా రెండు పుస్తకాలు తీసుకుని వెళ్లి పోయింది.

రవి ఆలోచనల్లోపడ్డాడు.

6

ఆ సాయంత్రం గోపి కోసం ప్రెజెంటేషన్ కొనడానికి బయలుదేరింది సుధ. ఎన్నో షాపులు తిరిగి తిరిగి చివరకు టై పిన్, కఫ్లింగ్స్ సెట్ యాభై రూపాయలిచ్చి కొంది. అవి ఆకర్షణీయంగా కనిపించాయామెకు. ప్లాస్టిక్ కేస్‌లో భద్రపరచి

యిచ్చిన వాటినోసారి తృప్తిగ చూసి బాగ్‌లో వేసుకుంది. ఆరు గంటలు కావస్తూంటే గబగబా నడిచి ఆటో ఎక్కింది.

ఆమె గోపి యిల్లు చేరేసరికి ఆరు దాటి ఐదు నిముషాలైంది. ఇంటిముందు ఎటువంటి అట్టహాసం లేకపోవడంతో 'యింత సింపుల్‌గా సెలిబ్రేట్ చేసుకుంటున్నాడేమిటి!' అనుకుంటూ బెల్ నొక్కింది.

గోపీ తలుపు తెరిచి రోజ్ కలర్ చీరలో అప్పుడే విచ్చిన రోజా పువ్వులా మెరిసిపోతున్న సుధని చూసి ఎగిరి గంతేసినంత పనిచేసాడు. "హాయ్! డియర్. వెల్‌కమ్" అన్నాడు పొంగిపోతూ.

"ఏమిటి గోపీ, బర్త్‌డే ఇంత సింపుల్‌గా సెలిబ్రేట్ చేసుకుంటున్నారు?" అంది సుధ అతని వెనుక నడుస్తూ.

"సింపుల్‌గా కాదు డియర్. ఈ రోజులో ఎంతో స్పెషాలిటీ వుంది. అలా కూర్చో" అని కుర్చీ చూపించాడు.

"ఇన్వయిటీస్ యింకెవరూ లేరా?" అంది సుధ కూర్చుని. ఆమెకెందుకో అక్కడి వాతావరణం అంతగా నచ్చలేదు.

"ఈనాటి ఏకైక యిన్వయిటీవి నువ్వు ఒక్కర్తెవే డార్లింగ్!" కుర్చీ రెండుచేతులూ పట్టుకుని ఆమెమీదకి వంగబోయాడు గోపి. అతనలా వంగడంతో అప్పుడే సేవించి వచ్చిన విస్కీ వాసన సుధకి వికారమనిపించింది. మీదపడకుండా అతన్ని వారిస్తూ "గోపీ, మీరు తాగారా?" అంది.

"అవును డియర్. తాగనివాడు అసలు మొగాడే కాదు నా దృష్టిలో. నువ్వేం తీసుకుంటావో చెప్పు. జిన్ కొద్దిగా తీసుకుంటావా? పోనీ లైట్‌గా కొంచెం కోల్డ్‌బీర్ తీసుకో. వుయ్ హావ్ టు సెలిబ్రేట్ ది డే విత్ ఆల్ పాంప్" అన్నాడు గోపి. అతని మాటలు లయ తప్పుతున్నాయి విస్కీ కిక్‌వలన. కళ్ళు ఎర్రబారాయి.

"నో హాట్ డ్రింక్ ప్లీజ్. ఏదైనా కూల్ డ్రింక్ యివ్వండి" అంది సుధ. ఆమెకు దిగులుగా వుంది. గోపి ప్రవర్తన వింతగా కనిపిస్తోంది. 'గోపి అంత మంచివాడు కాదు'— రవి మాటలు మొట్టమొదటిసారిగా ఆమె మస్తిష్కంలో మెదిలాయి. ఆమెలో కొంత వణుకు మొదలైంది.

"వ్వాట్ డియర్!? నీలాటి మోడర్న్ గర్ల్ ఇలా వద్దంటే ఎలా? ఆల్‌రైట్. ఇది తీసుకో పోనీ" అంటూ థమ్సప్ అందించాడు.

ఆమె డ్రింక్ చప్పరిస్తూ కూర్చుంది నేల చూపులు చూస్తూ. గోపి ఆమెకెదురుగా విస్కీ గ్లాసుతో కూర్చున్నాడు. ఆమె డ్రింక్ తాగుతోందేకాని ఎంత త్వరగా బయట పడదామా అనే ఆలోచిస్తోంది.

"గోపీ, ఇదిగో ఇది మీ బర్త్‌డే గిఫ్ట్ నేను వెళ్ళాలిక. డాడీతో తొందరగా వచ్చేస్తానని చెప్పాను" అంది లేచి నిలబడి తెచ్చిన ప్లాస్టిక్ కేస్ అతనికందిస్తూ.

గోపి కూడా లేచి నిలబడ్డాడు. ఎన్నాళ్ళ నుంచో ఎదురుచూస్తున్న అవకాశం చేయి దాటి పోతోందనిపించిందతనికి. చిదిమితే పాలుకారేలావుండే ఆమె చెక్కిళ్ళని ముద్దులతో ముంచేయాలనీ, పువ్వులాంటి ఆ లేత శరీరాన్ని మనసారా అనుభవించాలనీ అతను ఎన్నాళ్ళనుండో మథనపడుతున్నాడు. అందినట్టే అంది తప్పించుకుంటోంది సుధ. అందుకే బర్త్‌డే అని అబద్ధం చెప్పి రప్పించాడు సుధని. ఇప్పుడు ఆమె వెళ్ళిపోయిందంటే వేసుకున్న ప్లానంతా వృధా అయినట్టే!

గిఫ్ట్ అందిస్తూ చాచిన చేతిని గట్టిగా పట్టుకున్నాడు. "నువ్వు యివ్వవలసిన గిఫ్ట్స్ వేరే వున్నాయి డార్లింగ్. నేనే తీసుకుంటా" అంటూ బలంగా ఆమెను తన దగ్గరగా లాక్కున్నాడు.

అనుకోని యీ సంఘటనకి సుధ ఖంగు తింది. "గోపీ, ఏమిటిది?" అంది గట్టిగా. ఆమెకి దుఃఖం ముంచుకు వస్తోంది. గోపీ



అలా ప్రవర్తిస్తాడని ఆమె ఊహించుకోలేక పోయింది.

"ఏమిటో నీకు తెలుస్తుందిగా" అంటూ రెండు చెంపల్నీ అరిచేతుల్లో బంధించి వణుకుతున్న ఆమె పెదవుల్ని అందుకో బోయాడు.

"ఛీ! మూర్ఖుడా." చాచి చెంపమీద కొట్టింది సుధ. అప్పుడు ఆమె విద్యార్థిని కాదు! అతను అధ్యాపకుడూ కాదు! ఆమె ప్రేయసి కాదు! అతను ప్రియుడూ కాదు! అతనో భయంకరమైన వ్యాఘ్రం! ఆమె భీతహరిణి!!

"ఐ డోంట్ లీవ్ యూ టుడే!" అంటూ ఆమె నడుంని గట్టిగా బంధించాడు.

"యూ డేవిల్! నన్ను మోసం చేసి..." ఆమె పెనుగులాడుతోంది.

"అవును మోసం చేసాను. నిన్ను అనుభవించాలనే నాటకమాడాను. "గోపి ఎడమచెయ్యి ఆమె నడుంని ఒడిసిపట్టుకుంది. కుడిచెయ్యి ఆమె టెండర్ పార్ట్స్ కోసం వెతుకుతోంది. ఆమె రెండు చేతులూ అతని చేతిని ప్రతిఘటిస్తున్నాయి.

"ప్లీజ్ లీవ్ మీ గోపీ." ఆమె దీనంగా అంది. కళ్లంట ధారగా నీరు కారుతోంది.

"నోనో" అంటూ రెండు చేతుల్లో ఆమెని బంధించి ఆమె మెడకింద గెడ్డం ఆన్చాడు. అతనలా మెడక్రిందగా చుంబిస్తూ వుంటే జగుప్సతో ఆమె ఒళ్లు చచ్చిపోతోంది.

"లీవ్ మీ గోపీ." ఆమె గొంతు కీచుమంది. పాము నోటిలో పడి గిజ గిజలాడుతున్న కప్ప అర్తనాదంలా వుంది ఆమె గొంతు.

"మిస్టర్ గోపీనాథ్!" సింహగర్జన లాంటి రవి పిలుపుతో త్రుళ్లిపడ్డాడు గోపి. తలుపు తెరుచుకుని గుమ్మం దగ్గరే నిలబడ్డాడు రవి. కోపంతో అతని మొఖం ఎర్రబారింది. వులికిపడి సుధని వదిలేసాడు గోపి.

"రవీ, ప్లీజ్ సేవ్ మీ." ఏడుస్తూ రవి కాళ్లని చుట్టేసుకుంది సుధ.

అనుకోని యీ సంఘటనకి అప్రతిభుడయ్యాడు గోపి. సుధని చూసిన మైకంలో పడి తలుపు బోల్ట్ చెయ్యనందుకు తనని తానే నిందించుకున్నాడు.

"రవీ, యూ గెటౌట్" బిగ్గరగా అరిచాడు గోపి. "ఈ రోజు నిన్నెవ్వరూ నామండి తప్పించలేరు" అంటూ రవి కాళ్ల దగ్గరున్న సుధ చేతిని అందుకోబోయాడు. కామం, క్రోధం మనిషిని పశువుకంటే హీనంగా మారుస్తాయేమో!

"యూ ఈడియట్! సరళాదేవి చెయ్యి రుచి చూసి కూడా యింకా యిటువంటి పనులకి పూనుకుంటావా?" గోపి మెడ క్రింద చెయ్యిపెట్టి బలంగా తోసాడు రవి. నాలుగడుగులు వెనక్కి తుళ్లిపడ్డాడు గోపి. గోపీనాథ్ కాబట్టి సరిపోయింది. మరొకరెవరైనా అయివుంటే ఆ విసురుకి వెనుక గోడకి కొట్టుకోవలసిందే! దెబ్బతిన్న పులిలా ఉగ్రుడయ్యాడు గోపి. రవి సుధని బుజ్జగించి లేపుతూ వుండగా అతనిమీదకి లంఘించాడు గోపి. వారిద్దరూ పెనుగులాడుతూంటే గుడ్లనీరు కుక్కుకొని చూస్తూ నిలబడి పోయింది సుధ!

గోపీనాథ్ స్వతహాగా బలిష్టుడైనా, రవి ముందర అతని బలం దిగదుడుపే అయింది.


"ఈ క్షణంలో నిన్నేమైనా చెయ్యగలను. కాని చంపకుండా విడిచిపెడుతున్నానంటే నీ అదృష్టమే అనుకో. ఇకనుండైనా నీ డర్టీ గేమ్స్ మానుకో" అంటూ బలంగా తోసాడు రవి గోపీని. గోపి నేల కరుచుకుని పడిపోయాడు. నిశ్చేష్టురాలై చూస్తూ నిలబడి వున్న సుధని తీసుకుని గబగబా బయటకు నడిచాడు రవి.


చీకటి పడింది. ఆ పరిసరాల్లో ఎవరూ తమని గమనించనందుకు తృప్తిగా నిట్టూర్చి ఆటోని పిలిచి ఎక్కేసాడు రవి సుధతో. సుధ ఏమీ మాట్లాడకుండా అతని పక్కన కూర్చుంది. ఆటో బయలుదేరిన తర్వాత అన్నాడు రవి — "ఇదేమీ నా ప్లాన్ కాదు. లైబ్రరీలో మీ సంభాషణ వినవలసి వచ్చింది. అతను ఇలా ప్రవర్తిస్తాడని అనుమానంతో మిమ్మల్ని అనుసరిస్తూ వచ్చాను ఆరుగంటలౌతూండగా. క్షమించండి."




అమెరికన్ ఓపెన్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలలో అత్యద్భుతంగా ఆడి బోర్గ్‌పై ఘనవిజయాన్ని సాధించిన 22 ఏళ్ల ఈ అమెరికన్ ఆటగాడు మెక్‌న్రో గత 50 ఏళ్లలో వరుసగా మూడు అమెరికన్ టైటిల్స్ గెల్చుకున్న మొట్టమొదటివాడుగా చరిత్ర సృష్టించాడు. ఈ విజయం మెక్‌న్రోని ప్రపంచ ప్రఖ్యాత టెన్నిస్ క్రీడాకారులలో అత్యున్నత స్థానానికి చేర్చింది.




THE SEAL OF
TANTEX
QUALITY
టాన్‌టెక్స్ ®
యే విధంగా చూచినా ఉత్తమమైనది
శ్రేష్టతలో-వస్త్రువులో-తయారులో,
గాలి చొరని మన్నికగల ప్యాకింగులో,
మరియు సరసమైనది కూడా
IS 4964
మీకు ఖచ్చితంగా
సరిపోతుంది
టాన్‌టెక్స్
టాన్‌టెక్స్ విస్తృత శ్రేణి:
బ్రీఫ్‌లు • వెస్ట్‌లు
క్యాశుయల్స్ • స్పోర్ట్స్
• పిల్లల దుస్తులు
టాన్‌టెక్స్
ttk తయారీ
టి.టి. కృష్ణమాచారి అండ్ కో.
మదరాసు 600 086
Imageads M-TTK-1361 Tel





ఆమె కొంగు నోటికడ్డంగా పెట్టుకుని ఏడుస్తోంది. రవి అలా అనడంతో నీరు నిండిన కళ్లతో అతన్నోసారి చూసి తల దించుకుంది.

ఆమెని చూస్తూవుంటే జాలి కలిగింది రవికి. చచ్చిన పాముని చంపుతున్నట్లోతుంది యింకా ఆమెనేమైనా అంటే. ఇల్లు చేరే వరకూ మౌనంగా వుండిపోయాడు రవి. ఆటోలోంచి దిగి ఆమెవైపు చూసాడు. ఉల్లాసంగా కాంతులీనే కళ్లు ఎర్రబారి పొంగి వున్నాయి. కళకళలాడే ముఖం నిస్తేజంగా వుంది.

''మీరు కూడా దిగండి. కొద్దిగా రెస్ట్ తీసుకుని వెళ్లవచ్చు'' అన్నాడు రవి దిగాలా మానాలా అనే సందిగ్ధంలో వున్న సుధని చూసి. ఆమె చీర పూర్తిగా నలిగివుంది. లేచి సర్దుకుని మౌనంగా అతనిని అనుసరించింది.

''మీరు నా రూంలో కూర్చోండి. కవితని పిలుస్తాను'' అన్నాడు రవి. ఆమె 'అట్లాగే' అన్నట్టుగా తలూపింది.

సుధ నటువంటి స్థితిలో చూసేసరికి గుండె చెరువైపోయింది కవితకి. జరిగిన దంతా క్లుప్తంగా చెప్పి కవితని తీసుకుని వచ్చాడు రవి. కవితని చూడగానే ఆమెమీద వాలిపోయి బావురుమంది సుధ. అంతవరకు బిగపట్టుకుని కూర్చున్న దుఃఖం కట్టలు త్రెంచుకుంది. ఆమెనెలా ఓదార్చాలో అంతు పట్టలేదు రవికీ, కవితకూ.

అర్ధగంట తర్వాత కొద్దిగా తేరుకుంది సుధ. ముఖం కడుక్కుని కవిత యిచ్చిన చీర మార్చుకుంది. ఆ రాత్రికి తనదగ్గరే వుండి పొమ్మంది కవిత సుధని. మొదట వారించినా

సాగర మథనం

చివరకి అంగీకరించింది సుధ. సుధావాళ్ల యింటికి ఫోన్ చెయ్యడానికి ఎదురింటికి వెళ్లింది కవిత.

కవిత వెళ్లిన తర్వాత అంది సుధ రవి నుద్దేశించి — ''నన్ను క్షమించగలరా మాష్టారూ.'' సుధ ఆ మాట నెల రోజుల క్రితం అనివుంటే ఎగిరి గంతేసేవాడే రవి. కాని ఆనాటి సంఘటనతో అతని మనసు విరిగిపోయింది. ఒక అమాయకపు స్త్రీకి అన్యాయం జరుగుతోందని ఆమెను కాపాడాడు గాని ఆమెపట్ల ప్రేమతో కాదు. అనుక్షణం గుర్తుకొస్తూ అతని మనసులో తిష్టవేసుకుని కూర్చున్న సుధ లేదిప్పుడు. అయినా ఆమెను బాధపెట్టడం యిష్టంలేక అన్నాడు —

''నన్ను మీరేం చేసారని క్షమాపణ కోరు తున్నారు?''

''నేను మిమ్మల్ని ఎన్నోసార్లు హర్ట్ చేసాను.'' అంటూండగా ఆమె గొంతు బొంగురుపోయింది.

''ఛ! అలా ఎందుకనుకుంటున్నారు? నేనే కొంత చొరవ తీసుకున్నానేమో!'' అన్నాడు రవి ఓదార్పుగా.

ఏదో అనాలనుకున్న సుధ కవిత రావడంతో మౌనం వహించింది.

డిన్నర్‌కి రవిని కూడా ఆహ్వానించింది కవిత. శంకరం వాళ్ల యింటికెళ్లాలని తప్పించుకుని బయటపడ్డాడు.

* * *

రవీ కవితల సహచర్యంలో సుధ కొద్ది రోజులలోనే కోలుకుని మామూలు మనిషి కాగలిగింది. రవి మామూలుగా ఆమెతో మాట్లాడుతున్నాడు కాని యిదివరకటిలా సుధని చూసినప్పుడల్లా అతని మనసు చలించడంలేదు. సుధ మాటలు యిదివర కటిలా అతని మానసవీణని మీటలేక పోతున్నాయి.

ఆ రోజు ఆదరాబాదరాగా వచ్చింది సుధ.

''రవీ, ఈ రోజు పత్రికవాళ్ల దగ్గరనుండి నా కథకి పారితోషికం వచ్చింది. ఆ రోజు పార్టీ అడిగారు కదా! ఏమివ్వాలో యిప్పుడు చెప్పండి.'' అంది సుధ. రవి జాలీ మూడ్‌లో కనిపించినప్పుడతనిని 'రవీ' అంటుంది సుధ. అతను సీరియస్‌గా వున్నప్పుడు 'మాష్టారూ' అంటుంది.

డ్రాయింగ్ రూంలో కూర్చుని 'ఫైనల్ ఎకౌంట్స్'తో కుస్తీ పడుతున్న కవిత సుధ

ఇప్పుడే కొనండి! మరింత ఆదా చెయ్యండి!

2 రూపాయట ఆదా చెయ్యండి

క్యాడ్‌బరిస్

బోర్న్‌విటా

500 గ్రాముల బోర్న్‌విటా రిఫిల్‌ప్యాక్ కొనండి



అదే మేలైన లక్షణం,
అదే తాజాదనం, అదే మజా రుచి

ఈ రీఫిల్ ప్యాక్ ప్రత్యేక నమూనాతో సీలు చేయబడటం వల్ల అప్పుడే ఫ్యాక్టరీలోంచి బయటి కొచ్చినప్పుడి బోర్న్‌విటా తాజాదనం అలాగే ఉంటుందిక. దీన్ని తెరిచిన తర్వాత, మీరు చేయవలసిందల్లా, మీ ఖాళీ బోర్న్‌విటా డబ్బాలోకి దాన్ని వంచెయ్యడమే. మరి దీనిలో గల ప్రకృతిలోని మంచి లక్షణాలన్నీ అలాగే అట్టే వుండిపోతాయిక మీ కుటుంబంలోని వారికి బోర్న్‌విటా యివ్వండి. దీని రుచి వారికి ఎంతో బాగా నచ్చుతుంది. త్వరపడండి ప్రత్యేకంగా ఆదా చేసిపెట్టే 500 గ్రాముల మీ రీఫిల్ ప్యాక్‌ను తీసుకోండి మీ బోర్న్‌విటా తాగండి.

త్వరపడండి!
సరుకు
పరిమితం!

క్యాడ్‌బరిస్

బోర్న్‌విటా

దీన్లోని మంచి లక్షణాలన్నీ మీకోసం

OBM/7043/TL

గొంతు విని రవి గదిలోనికొచ్చింది పుస్తకం, కలం చేత్తో పట్టుకుని. పరీక్షలు వారం రోజులున్నాయి. కవిత ఎకౌంటెన్సీ మీద ఎక్కువగా శ్రద్ధ వహిస్తోంది. అది ఆమె వీక్ సబ్జెక్ట్ కనుక!

"ఏమిటే సుధీ పార్టీలంటున్నావ్?" అంది కవిత.

"నా కథకి ప్రైజ్ మనీ ఈ రోజు వచ్చింది. ఆ రోజు మాష్టారు పార్టీ అడిగారు కదూ! ఏం కావాలో అడుగుతున్నా." అంది సుధ.

"మాష్టారూ, బెటర్ లేట్ దేన్ నెవ్వర్! అడగండి ఏం కావాలో." అంది కవిత టేబిల్ మీదకి ఎగిరి కూర్చుంటూ.

"ఏదైనా మంచి సంఘటన జరిగిన వెంటనే సెలిబ్రేట్ చేసుకోడంలోని ఆనందం అది పాతదైన తర్వాత చేసుకుంటే వుండదనుకుంటా" అన్నాడు రవి గుంభనగా.

సుధకి తగలవలసినచోటే తగిలాయ్ అతని మాటలు. చిన్నబుచ్చుకుని తల దించుకుంది. అది గమనించి అన్నాడు రవి – "మీ పరీక్షలు వారం రోజులున్నాయి. చదువు మానేసి ఇలా పార్టీలూ, పబ్బాలూ చేసుకుంటూ కూర్చుంటే మిమ్మల్ని అనకపోయినా నన్నంటారు అందరూ 'బుద్ధిలేదూ' అని. కనుక పరీక్షలైన తర్వాత ఆలోచిద్దాం పార్టీ గూర్చి."

కొంత చర్చ జరిగిన తర్వాత అరకాపల్లిలోని బొజ్జన్న కొండకి పిక్నిక్ కన్ఫర్మ్ చేసుకున్నారు ముగ్గురూ కలిసి. శంకరం, సుగుణ కూడా వస్తారన్నాడు రవి. సుధ వాళ్ళ నాన్నగారి నడిగి కారు తెస్తానంది. కావలసినవన్నీ వాళ్ల యింటనుండి పాక్ చేయించి తెస్తానంది.

"ఈ బేలన్స్ షీట్ టేలీ చెయ్యలేక ఛస్తున్నాను. కాస్త చూస్తారా మాష్టారూ" అంటూ పుస్తకం అతని ముందు పెట్టింది కవిత.

"ఈ ప్రాబ్లెమ్ ట్రయల్ బాలెన్స్ వేసుకోకుండా ఎందుకు చేసారు? సస్పెన్స్ ఎకౌంట్ వుంటుంది దీనిలో" అన్నాడు రవి.

టెక్స్ట్ బుక్‌లోని ప్రాబ్లెమ్స్ అన్నీ అతనికి గుర్తుంటాయి. బేలన్స్ షీట్ టేలీ చెయ్యడానికి ఒక నిముషం కూడా పట్టలేదు రవికి. అతనలా చిటికెలో సాల్వ్‌చేసి యిస్తూవుంటే అతన్నే చూస్తూ వుండిపోయింది సుధ.

"మా కవిత చాలా లక్కీ మాష్టారూ." అంది.

"ఎందుకని?" అన్నాడు రవి.

"మీలాంటి పండితులు అందుబాటులో వుండడం! నాకు చూడండి – ఏదైనా డౌట్ వచ్చిందంటే మైలు దూరం నడిచిరావాలి." అంది సుధ నవ్వుతూ.

"మీ యింటిలో ఒక పోర్షన్ అద్దెకిద్దువు గాని మాష్టారికి ఫైనలియర్లో." అంది కవిత కూడా నవ్వేస్తూ.

'నా హృదయంలోనే చోటిచ్చాను.' అనుకుంది సుధ.

ప్రాబ్లెమ్స్ సులభంగా సాల్వ్ చెయ్యడానికి కొన్ని చిట్కాలు చెప్పాడు రవి.

(ఇంకా వుంది)

ఇంటిల్లిపాది కేశ సంరక్షణ కోసం...
విశ్వసించదగ్గది ఈ ప్రత్యేకమైన
ఫామిలీ షాంపూ

పామాలివ్



పామాలివ్ షాంపూ
రెగ్యులర్ లేదా అదనపు
పోషణకోసం ఎగ్ షాంపూ



పామాలివ్ అన్ని రకాల జుట్లకోసం ప్రత్యేకంగా సూత్రీకరించబడింది.
జుట్టుని బాగా శుభ్రపరిచే ఓ గొప్ప ఆధునిక షాంపూ ఇది.
అయినప్పటికీ, పిల్లలకు వాడదగ్గ కోమలత్వం దీనిలో ఉంది. ఇది,
జుట్టుని మృదువుగా, ఆరోగ్యంతో నిగనిగలాడేలా చేస్తుంది.

అంతేకాదు, పామాలివ్ షాంపూ కుటుంబ బడ్జెట్ కు అనువైంది. ఎందుకంటే,
ఇటువంటి షాంపూల్లో అతి పొదుపైన ధరకు దొరికేది ఇదే!

మీ బడ్జెట్‌కు అనువైన కుటుంబ కేశ సంరక్షణ

GK&E.PS.7 TL

బొమ్మల మహాభారతం — భారత యుద్ధం — మండపాక సీతారామాంజనేయులు

(గత సంచిక తరువాయి)



[ఇంకా ఉంది]

ప్రశ్నావళి

—కె. రామలక్ష్మి

వి. ఎన్ — నరసరావుపేట

ఈ జన్మ సార్థకం చేయాలంటే ఏం చేయాలి?

ఇతరులకి భారం కాకుండా, బ్రతకడమే మహం సాధించే సార్థకత.

పి. వి. ఆర్ — ఖమ్మం

నాకు తెలిసిన ఒక అమ్మాయికి పురుషద్వేషం జాస్తిగా ఉంది. ఆమె పెళ్లివాళ్లింట్లో వాళ్లకి సమస్యగా మారింది.

పిచ్చితల్లీ! పెళ్లికీ పురుష ద్వేషానికి సంబంధం ఏమిటి?!

డిటెక్టివ్ సాహిత్యం జోలికి మా స్త్రీలు వెళ్లక పోడానికి కారణం ఏమిటి?

రహస్యం దాచుకోలేక పోవడం ఒకటైతే — రహస్యం దిగమింగేయడం రెండో కారణం!

సి. ఆర్. కె. — జంగారెడ్డి గూడెం

సినిమాలలో ప్రభుత్వం చేసే అవకతవక పనులను ఎత్తి చూపే సన్నివేశాలకు చప్పట్లు కొట్టే ప్రజలు ఆ ప్రభుత్వం మనుగడ తమ చేతుల్లోనే ఉందని తెలుసుకొనే దెప్పుడు?

'ఆ పరిస్థితి రానివ్వరు అధికారంలో ఉన్నవాళ్ళు— కులమతాలు, దరిద్రం నిరక్షరాస్యత పెట్టని కోటలు వారికి. వీటిని రూపుమాపుతాం అంటూనే తమ పబ్బం గడుపుకుంటారు. రూపుమాపితే వారి ఉనికికి ఎసరని తెలుసు. తెలివి మీరిన ప్రజ! అయినా ఈ చప్పట్లకి అర్థం చూడకండి సార్! ఎన్.టి.ఆర్ పోట్లాటకీ, జయమాలిని మూపులకి కొట్టినట్టేయివీను!

పి. వి. ఆర్ — గుంటూరు

తనకింది ఉద్యోగులను నీచంగా మాట్లాడి వారి హృదయాలు గాయపర్చేఉన్నతాధికారులనేమనాలి?

బ్రతకనేర్చిన వారు! మంచి మాటతో గాడిద చాకిరీ చేయించుకోవచ్చు. కాని కసిరి కారితం కదిలించలేరని గ్రహించక, తమ ఉన్నత స్థానాన్ని చాటుకునే తాపత్రయంలో అసలు గౌరవం కోల్పోతూ ఉంటారు.

వి ఎన్. ఏ — బెల్లంపల్లి

ఏ ప్రశ్న వేసేడుగనా— బ్రతుకే ప్రశ్నయైన పసివాడనా?

పసివాడ? వావాడ? దుఃఖించకూ శివా! ప్రశ్నల్లో బ్రతుకులే— ఇలా బాగుండునా??

[మా రాసి నివాళు చూసిచూసి నాకూ వచ్చేస్తూంది కవిత్వం!]

యు. యు. యు — ఎమ్మిగనూరు

బాధలన్నిటికీ ఉపశమనం ఏమిటి?

బ్రతుకు ప్రయత్నంలో పడడమే!

గొప్ప వ్యక్తులు ఆశయాల కొరకు జీవిస్తే— మరి దుర్బలులు దేని కొరకు జీవిస్తారు?

గొప్పవాళ్ల ఆశయం అడుగు జాడలను అందుకునే ప్రయత్నంతో జీవిస్తారు.

పి. ఎస్. — ఖమ్మం

నా స్నేహితురాలు ఒకామె భర్త నుండి విడాకులు తీసుకుంది. కాని రోజూ చీకటిలో . . .

తల్లీ! నీలాంటి స్నేహితులనుండి అభాగినులని రక్షించమని కోరాలి భగవంతుణ్ని. రోజూ ఆమె చేసే తప్పులు లెక్క వేస్తూ కూర్చోడమేనా మీ పని? ఈ కథ తెలుసా మీకు? ఒక వేశ్య ఇంటిముందొక సన్యాసి జపానికూర్చున్నాట్ట. ఆమె ఇంట విటుడు ప్రవేశించినప్పుడల్లా ఓ గులకరాయి లెక్కకి పక్కకి పెట్టేవాట్ట. పాపం వేశ్య కుటుకు ఎంత మంది విటులతో తిరిగినా పవిత్రుడైన ఆసన్యాసినిర్మలత్వాన్ని మనస్సులో తలపోసుకుంటూ ఆయన ఎంత అదృష్టవంతుడు అనుకునేదట. చివరికి ఇద్దరూ— సన్యాసి నరకానికి, వేశ్య స్వర్గానికి వెడితే, సన్యాసి అడిగాట్ట ఇదేక్కడి న్యాయం? అని. మహారుక్కడా! నీవామె విటుల లెక్కలోపడి జపం మాని మనసు మలినం చేసుకుంటూ ఉంటే ఆమె మనస్సు పవిత్రమైన ఆలోచనలో ఉండి శరీరంతో మాత్రమే వ్యభిచరించింది అన్నాట్ట దేవుడు. తప్పులు చేసేవాళ్లకంటే ఆ తప్పులు లెక్కపెట్టుకుంటూ కూర్చునే వాళ్లేక్కువ పాపులు!!

పి. వి. బి. — హైదరాబాదు

అధిక ధరలతో సంసారాల చక్క దిద్దుకోవాలంటే కష్టతరం అయిన స్త్రీ జాతికి మీ సలహా?

ఒక పూటే వండండి! అంతకంటే ఏం చెప్పినా అర్థం కాదు.

వై. వి. ఆర్. — హిందుపురం

మా ఇంట్లో చదవ వద్దు అంటారు. నాకింకా చదివి ఉద్యోగం చేయాలని ఉంది. ఏం చేయాలి?

మీ వాళ్లని ఒప్పించండి. బహుశా చదువెక్కువైనకొద్దీ— ఆడపిల్లలకి కట్నాలెక్కువ పోయాలని భయం అయి ఉంటుంది!

ఎం. కె. కె. — మోరి

నిరుద్యోగి వివాహం చేసుకుంటే వారి సమస్యలు ఏ విధంగా పరిష్కారం చేసుకోగలరు?

నిరుద్యోగి ఉద్యోగిని పెళ్లాడితే అదో నరకమే అవుతుంది, అందులోనూ మనదేశం మొగవారికి పౌరుషాలకి లోటు లేదు. పెళ్లాల జీతాలు పనికొస్తాయి గానీ వారి స్టేటస్ భరించలేరు! ఎంత చిన్న పెద్దదో ఉద్యోగం సంపాదించి, సంపాదించే పిల్లని చేసుకొన్నా అధికారం హాయిగా చెలాయించుకోవచ్చు!

ఎస్. వి. ఎస్. — విజయవాడ

కడిగిన ముత్యంలా అంటారు. ముత్యమే గొప్ప విలువైనది కదా! కడిగిన ముత్యం ఏమిటి?


వాడకంలో ముత్యం కూడా మలినం అవుతుంది. మలకడిగిన ముత్యం స్వచ్ఛతకు చిహ్నం.


యు. యు. యు. — ఎమ్మిగనూరు

సత్యమైనా ప్రియమైతేనే చెప్పమన్నారు ఎందుకు?

ఇచ్చకాలు మరిగిన మనిషి కటువైన సత్యం అరాయించుకోలేడని.

పువ్వులకి పావలా కావాలా?!
ఫస్టు దాకా మరేం మాట్లాడకు!!






బి.కాం. పాసయిన వాసుదేవరావు వాళ్ళ నాన్నయ్యకు చేదోడు వాదోడుగా ఉంటూ ఆరునెలల అనుభవం గడించాడు.

ఊరు చిన్నదైనా టెలిఫోన్ సౌకర్యం ఉంది. మిల్లులో ఆఫీసు గదిలో టెలిఫోన్ పెట్టించాడు డెకోలమ్ ఆఫీసు టేబిల్, త తర ఫర్నిచర్‌తో ఆధునాతనంగా ఆఫీసు గదిని తయారు చేయించాడు

తమ కంపెనీకి 'రావ్ అండ్ రావ్' అని పేరు పెట్టి రిజిష్టరు చేయించాడు. వ్యాపార రీత్యా తమకు లావాదేవీలున్న ఊళ్ళకే కాక, హైదరాబాద్, మద్రాస్,




బొంబాయి నగరాలకు కూడా వేరుశెనగ ఆయిల్ డీలింగ్స్‌లో వెళ్ళి వస్తున్నాడిప్పుడు వాసుదేవరావు. లారీల లోడ్స్ స్థానే వ్యాగన్స్‌లో సరకు రవాణా స్థాయికి వ్యాపారాన్ని అభివృద్ధి పరచాడు.

గుమాస్తా గుర్నాథం వాసుదేవరావుతో కాస్త చనువుగా ప్రవర్తిస్తూ, అతనికిప్పుడు ముఖ్య సలహాదారు డయ్యాడు.

ఓ రోజున మాటల సందర్భంలో ఆ

కాంపిటీషన్

కాశీరాజు పురుషోత్తం



ఊళ్లోని మరో మిల్లు కంపెనీ వాళ్ల ప్రస్తావన తెచ్చాడు గుర్నాథం.

"చినబాబుగారూ, నేను మీ దగ్గర పదహారేండ్లగా పన్చేస్తున్నాను మన రైస్‌మిల్లూ, ఆ ధనలక్ష్మి రైస్‌మిల్లూ ఒకే సంవత్సరం, ఒకేరోజున వేర్వేరుగా ప్రారంభోత్సవాలు జరిపించుకొన్నాయ్. నేను మీ నాన్నగారితో చెవినిల్లు గట్టుకొని చెప్పగా చెప్పగా ఆయిల్ ఎక్స్‌పెల్లర్‌ని పెట్టించి, నూనె వ్యాపారాన్ని మనం మూడు సంవత్సరాలుగా చేస్తున్నాం. అదే ఆయిల్ ఎక్స్‌పెల్లర్ని వాళ్ళు పదిసంవత్సరాల క్రితం స్థాపించారు. పిండి మరల్ని పెట్టారు. ధనలక్ష్మి కంపెనీ పేరుతో అనేక కంట్రాక్టులు సాగిస్తున్నారు. ఎరువుల వ్యాపారం చేస్తున్నారు ధనలక్ష్మి ఫైనాన్సింగ్ కార్పొరేషన్ని నడిపిస్తున్నారు. ఎన్నో కంపెనీల ఏజెన్సీలు సంపాదించారు. ఇవన్నీ చాలవన్నట్టు ఊరవతల భూమి కొని షెడ్లు కట్టించి, ఫుడ్ కార్పొరేషన్ వారికి ఆ షెడ్లను అద్దె కింద లీజ్ కిచ్చారు. ఇంతకీ నేను చెప్పొచ్చేదేమిటంటే ధనలక్ష్మి కంపెనీ యజమానుడైన మధుసూధనం పోయిన తరాత్తే ఆయన ఇద్దరు కొడుకులూ వ్యాపారాన్ని చేబట్టి అంత అభివృద్ధికి తెచ్చారు. మీరూ ఇద్దరన్నదమ్ములే వాళ్ళ తలలుదన్నే వ్యాపారాల్ని మీరూ చెయ్యొచ్చు. వాళ్లలా ఏజెన్సీలు పొంది, మీ వ్యాపారాన్ని బాగా విస్తరింప జేయాలనేదే నా ఆకాంక్ష" ఉత్సాహంతో వివరించాడు గుర్నాథం.

"నీ ఎంకరేజ్‌మెంటుకి థాంక్స్ గుర్నాథం. మా అన్నయ్యతో మాట్లాడుతాను"

ఆ రోజు రాత్రి డైనింగ్ టేబిల్ ముందు కూర్చొని కబుర్లాడుకొంటూ భోంచేస్తున్నారు ధర్మారావు, వాసుదేవరావు.

"అన్నయ్యా మనం బిజినెస్‌ని కాస్త ఎక్స్‌పాండ్ చెయ్యాలి. ధనలక్ష్మి కంపెనీలా మనమూ కంట్రాక్టుల్ని చేపడ్దాం. నేనూ కష్టపడతాను."

"గుర్నాథం సలహాయేనా?"

"అవుననుకో. అతనిచ్చిన సలహా తప్పు కాదుగా!"

"తప్పులేదుగాని ఎదుటి వ్యాపారస్తుని లాభసాటి తనాన్ని చూసి అసూయతో మనమెప్పుడూ వ్యాపారం సాగించరాదు ఎదుటి వాణ్ణి అనుకరించవచ్చు. అయితే మన వ్యాపార రహస్యాల్ని మన గుప్పిట్లోనే పెట్టుకొని వ్యాపారం చెయ్యాలి. అప్పుడే ముందంజ వేయగలం." తన అనుభవాల్ని విప్పి చెప్పాడు ధర్మారావు.

"అన్నయ్యా, మన ఊళ్లో హైస్కూలు బిల్డింగ్ కంట్రాక్టు కోసం ప్రయత్నం చేద్దామని వుంది."

"అలాగే ట్రయ్ చేయ్. ఆ టెండర్ మనకే రావచ్చు"

జిల్లా పరిషత్ ఆఫీసుకెళ్ళొచ్చి, టెండర్ ఫారాల్ని వాసుదేవరావు కందిస్తూ, "మనకీ కాంట్రాక్టు తప్పకుండా తగుల్తుం" దన్నాడు గుర్నాథం.

"టెండర్ ఫారాల్లో, సూచనల్లో కొట్టొచ్చినట్టు మొదటి పేజీలోనే వ్రాసినట్టు లోకల్ కంట్రాక్టర్సుకి 'ప్రిఫరెన్సు' కింద ధనలక్ష్మి వాళ్లకి పోవచ్చుగా?"

"ఇప్పుడున్న హెడ్మాస్టారికి జిల్లాపరిషత్ ఆఫీసులో మంచి పలుకుబడి వుంది. ఆయన చార్జి తీసుకొన్న రోజే హైస్కూలు బిల్డింగ్ ఫండ్ వసూళ్ళలో కుంభకోణం జరిగిందని జిల్లా పరిషత్తుకి ఫిర్యాదు పంపాడు. కేసింకా నడుస్తూనే ఉంది. ధనలక్ష్మి కంపెనీ—పెద్ద ప్రొప్రైటర్ చెన్నయ్య హైస్కూలు బిల్డింగ్ కమిటీ అధ్యక్షుని హోదాలో డబ్బు వసూలు చేసి, రసీదు లివ్వకుండా వసూలైన మొత్తాన్ని జిల్లా పరిషత్తుకి మొత్తం జమ కట్టకుండా పదివేలు స్వాహా చేసి కూర్చున్నాడు. అంచేత వాళ్లు టెండర్ ఎమౌంట్‌ని తక్కువ వేసి కంట్రాక్టు పొందినా హెడ్ మాష్టారు మాత్రం ఊర్కోడు."

"అందుకేనేమో అన్నయ్య ఈ కంట్రాక్టు తనకొస్తుందన్నాడు" మనస్సులో అనుకున్నాడు వాసుదేవరావు.

అనుకొన్నట్టే హైస్కూలు బిల్డింగు కంట్రాక్టు రావ్ అండ్ రావ్ కంపెనీకి మంజూరయింది. ఆ కంట్రాక్టువల్ల పదివేలు ఆదాయ మొచ్చింది. ఆ లాభంలో అన్నయ్య సలహా ప్రకారం ఆ సంవత్సరం జిల్లా గ్రిగ్ స్మారక క్రీడా పోటీల కేంద్రంగా ఊళ్లోని హైస్కూల్ని ఎంచుకోవడం వల్ల ఆటల పరికరాల్ని కొనడానికయ్యే ఖర్చులకు గాను, వెయ్యి రూపాయలు 'డొనేష' నిచ్చాడు వాసుదేవరావు.

గుర్నాథాన్ని సలహాల నడగడం లేదు కాని అతన్ని 'ఇన్ఫర్మేషన్ బ్యూరో'గా వాడుకొంటున్నాడిప్పుడు వాసుదేవరావు.

ఓ రోజున వాసుదేవరావిచ్చిన చనువుతో టేబిల్‌కి ఎదురుగా కుర్చీలో కూర్చొని ఖాతాఖానీ కొడుతున్నాడు గుర్నాథం.

"గుర్నాథం! ధనలక్ష్మి వాళ్ళు బోలెడన్ని కంపెనీలలో ఏజన్సీల్ని ఎలా పొందగల్గుతున్నారోయ్" సూటిగా ప్రశ్నించాడు వాసుదేవరావు.

"అదా బాబూ ధనలక్ష్మి కంపెనీ అన్నదమ్ముల హయాంలో కొచ్చింది. వాళ్ళిద్దరూ చదువుకొన్నవాళ్లే. హిందూ పేపరు, ఆంధ్ర ప్రదేశ్ గెజెట్, జిల్లా గెజెట్, 'టెండర్' పక్ష పత్రిక, డెయిలీ ఎకనమిక్ రెవ్యూ, ఆంధ్రా సర్కిల్ టెలిఫోన్ డైరెక్టరీ, హైదరాబాద్, మద్రాస్, బొంబాయి, కలకత్తా, అహమ్మదాబాద్, కాన్పూర్ నగరాల టెలిఫోన్ డైరెక్టరీలు టైమ్స్ ఆఫ్ ఇండియా వారి డైరెక్టరీ—ఇయర్‌బుక్ - అప్‌టు డేట్‌వి తెప్పిస్తుం

టారు. వాటిలో చూచి ప్రముఖ కంపెనీల 'ఎన్‌డన్'లు సేకరించి లాభసాటిగా ఉన్న ఏజెన్సీలకీ, కంట్రాక్టులకు 'ఎస్సయ్' చేసి, ఇక్కడి రైతులకు ఆయా సీజన్లలో కావల్సిన రసాయనిక ఎరువుల్నీ, విత్తనాల్ని, వ్యాపారస్థులకు కావలసిన వస్తువుల్నీ కొని, వాటిని అమ్మి లాభాల్ని ఆర్జిస్తూ ఉంటారు." కంఠతా పట్టిన పాఠంలా చెప్పాడు గుర్నాథం.

*   *   *

పోస్టుమాస్టార్ రామానుజం, పోస్టాఫీసుకి రమ్మని వాసుదేవరావుకి కబురు చేశాడు.

వాసుదేవరావు పోస్టాఫీసులోకి అడుగు పెట్టగానే కూర్చోమని చెబుతూ ఓ కాగితాన్ని అందించాడు రామానుజం. ఆ కాగితాన్ని అందుకొన్నట్టూ సంతకం పెట్టించుకున్నాడు వాసుదేవరావు చేత. ఆ సమయంలో అక్కడ ఆఫీసు సిబ్బందే కాక ఇద్దరు ముగ్గురు ఊళ్ళోని వాళ్ళున్నారు. ఆ కాగితాన్ని చదవకుండానే, మడిచి జేబులో ఉంచుకొని బయటికొచ్చేశాడు వాసుదేవరావు.

ఇంట్లో కొచ్చింతర్వాత చూచి చదువుకొన్నాడు. పోస్టాఫీసుల ఇన్‌స్పెక్టర్ దగ్గర నుంచి వాసుదేవరావుకి వచ్చిన 'ఎంక్వయిరీ' నోటీసది. పోస్టల్ ఉద్యోగి వరసింహాన్ని వలలో వేసుకొని, ఇతరులకి సంబంధించిన ఉత్తరాల్ని చేజిక్కించుకొని, వాటిల్లోని విషయాల్ని గ్రహించి తద్వారా ఎదుటి వాళ్ళకి నష్టాల్ని కల్గించే చర్యలకి పూనుకొన్నట్లు వాసుదేవరావుపై అభియోగం సూచింపబడి ఉంది. అందులో ఎంక్వయిరీ మరుసటి ఆదివారం ఉదయం పదింటికి పోలీస్ స్టేషన్‌లో సబ్‌ఇన్‌స్పెక్టర్ సమక్షంలో జరుపబడే సంగతీ తెలియబరచి ఉంది.

ఆ పేపర్ని ప్రక్కగా ఉంచి ఆలోచనల్లో మునిగాడు. అనవసరంగా ఊబిలో ఇరుక్కొన్న ఘట్టాల పొరలు తెరలు తెరలుగా కదులుతున్నాయ్ అతని మనస్సులో.

*   *   *

"హల్లో వాసుదేవరావుగారూ రండి కూర్చోండి" అన్నాడు రామానుజం.

టాపిక్‌నెలా మొదలెట్టాలో వాసుదేవరావుకి ఆలోచనకి రాలేదు. రామానుజం వొంచిన తలెత్తకుండా రిజిష్టర్ లోని మొత్తాల్ని కూడడంలో నిమగ్నుడై ఉన్నాడు.

"లొంగే మనిషిగా లేడే!" అనుకొని, విషయాన్ని మార్చి, "మాస్టారూ మాకు పోస్టుబాక్సు కావాలండీ."

"మీ మిల్లు దగ్గర్లోనే ఉంది. పోస్టు డబ్బా పెట్టడానికి రూల్సు పెర్మిట్ చేయవండీ"

"అది కాదండి. మా టపాల్ని ప్రత్యేక డెలివరీకై పోస్టు బాక్సు నెంబరు ఏర్పాటు చేయించండి."

"సబ్ పోస్టాఫీసు కొత్తగా ఏర్పాటయింది. అందుచేత పోసుబాక్సుల ఏర్పాటుకు వీలు పడదండి."

సైకిళ్ళకు గిరాకీ

పశ్చిమ జర్మనీలో సైకిళ్ళకు విపరీతమైన గిరాకీ ఏర్పడుతున్నది. సైకిళ్ళని ఉపయోగించటం వలన రెండు ప్రయోజనాలు సమకూరుతున్నాయి. పెట్రోలు ధరలు విపరీతంగా పెరుగుతుండటం వలన సైకిళ్ళు ఖర్చును తగ్గించగలవు. ఆఫీసుల్లో పనిచేసే ఉద్యోగులకు మామూలుగా వచ్చే గుండెజబ్బులు సైకిలు తొక్కటం వలన రావు. పశ్చిమ జర్మనీలో ప్రస్తుతం ప్రతి పదిమంది ఆఫీసు ఉద్యోగులలో ఒకరికి సైకిలు వుంది. పైగా ఆఫీసుకు సైకిలుపై వచ్చేవారికి ఆదాయపు పన్నులో రాయితీలుకూడా యిస్తున్నారు. సైకిళ్ళకు గిరాకీ పెరగడంతో ఉత్పత్తిదార్లు కూడా క్రొత్త రకాలను ప్రవేశ పెడుతున్నారు.

"థ్యాంక్యూ ఫార్ ది ఇన్‌ఫర్‌మేషన్" అంటూ బయటి కొచ్చేశాడు వాసుదేవరావు.

మర్నాటి ఉదయం ఇంట్లో వున్నాడు వాసుదేవరావు.

"పోస్టు" కేకేసుకొంటూ వచ్చాడు పోస్ట్‌మేన్.

ఎక్‌నాలెడ్జిమెంటు రసీదులమీద సంతకాలు చేస్తూ, "నీ పేరేమిటోయ్? పంతులబ్బాయివేనా?" అడిగాడు వాసుదేవరావు.

"నా పేరు నరసింహం. పాడీవూరు కాదండి."

మరుసటి ఆదివారం మధ్యాహ్నం మూడింటికి బస్సులో ఎక్కాడు పోస్ట్‌మేన్ నరసింహం. అది బస్సుల

ఎక్కాడు. నరసింహం కూర్చొన్న సీటుకు ప్రక్కగా ఖాళీగా ఉంటే అక్కడకెళ్ళి కూర్చొన్నాడు. వాసుదేవరావుని చూచి లేవబోయాడు నరసింహం.

"కూర్చోవోయ్. పబ్లిక్ బస్సేగా ఫరవాలేదు, పట్నానికెళుతున్నావా?"

"అవునండి. పిక్చర్ కెళుతున్నాను."

కండక్టర్ వాళ్ళ సీటు దగ్గరికొచ్చాడు.

నరసింహం టిక్కెటు డబ్బు లివ్వబోతూంటే, అతన్ని వారించి, రెండు టిక్కెట్ల డబ్బులూ వాసుదేవరావు ఇచ్చాడు. బస్సు దిగగానే వద్దంటున్నా లాక్కెళ్ళి, టిఫిన్, కాఫీల్ని నరసింహాని కిప్పించాడు.

"నేనూ సరదాగా సినిమాకొచ్చేనోయ్" అంటూ నరసింహాన్ని సినిమా థియేటర్‌కు తీసుకెళ్ళి రెండు ఫస్ట్‌క్లాస్ టిక్కెట్లు కొన్నాడు.


సినిమా అయిపోగానే, బస్‌స్టాండ్‌లో బస్సుకోసం ఎదురు చూస్తున్నప్పుడు, "నరసింహం, మాకో చిన్న సహాయం చేయాలోయ్" నరసింహం వైపు చూస్తూ నైస్‌గా అడిగాడు

"నేను మీకు చేయాల్సిన సహాయమేమిటండీ?"

"నీ చేతిలో ఉన్నదే. నీవు టపాల్ని సార్టింగ్ చేసి, డెలివరీ చేయడానికి బయటకొచ్చి, అయ్యర్ హోటల్లో నీవు టిఫిన్ చేస్తున్నప్పుడు, ధనలక్ష్మి వాళ్ళ ఉత్తరాల కట్టను, రుబ్బురోలు ప్రక్కగా ఉన్న టేబిల్ మీద నీ సంచీతోపాటు ఉంచాలి. నేనేర్పాటు చేసిన ప్రకారం, హోటల్ కుర్రాడు రంగయ్య ఆ కట్టను లోపలి గదిలోకి తీసుకెళ్ళి, ముఖ్యమైన కంపెనీల ఎడ్రసుల్ని రాసుకొని, వెంటనే ఉత్తరాల కట్టనాలాగే తెచ్చిఉంచుతాడు. నీవు టిఫిన్ చేసి, కాఫీ త్రాగేలోపుగానే ఈ పని, హోటల్లో రెండో కంటికి తెలియకుండా జరిగేలా ఏర్పాటు చేశాను. నెల నెలా నీకయ్యే టిఫిన్ డబ్బుల్ని అయ్యర్‌కి నేనిచ్చేస్తాను. ఇదిగాక నీకు నెలకు వంద ముట్టచెబుతాము."

"నాకేమో భయమేస్తూ ఉందండి. ఈ పని చేయటానికి నా మనస్సొప్పటంలేదు. ఈ విషయం బయటికి పొక్కిందంటే, నా ఉద్యోగానికి ముప్పు ఏర్పడడమే గాకుండా ఆ చెన్నయ్యగారు నా చర్మాన్ని ఒలిపించేస్తారు."

"నీకూ, నాకూ, అయ్యరికి, రంగయ్యకే


LIFEBUOY
for health
LIFEBUOY SOAP
ఎక్కడ
లైఫ్‌బాయ్
ఉన్నదో అక్కడ
ఆరోగ్యము ఉన్నది
లైఫ్‌బాయ్ సబ్బుతో స్నానం చేస్తే మీకు
పరిశుభ్రంగా ఉంటుంది. తాజాగా, హాయిగ
వుంటారు. లైఫ్‌బాయ్ వాడకం మీకు ఆరోగ్య
ప్రదమైనది. జ్ఞాపకం వుంచుకోండి.
లైఫ్‌బాయ్
మురికిలో గల క్రిములను
కడిగి వేస్తుంది

కాంపిటీషన్

ఈ ఏర్పాటు గూర్చి తెలుసు, నేనున్నాను. నీ ఉద్యోగం ఊడేంత తప్పు నీవేం చేస్తున్నావనీ! వాళ ఉత్తరాల్ని డెలివరీ చెయ్యకపోతేగా వాళ్ళకు సందేహం కల్గేది. రోజూ టేబిల్ మీద ఉంచేటప్పుడు, లెటర్సుని ముందుగా లెక్కబెట్టి మరీ ఉంచు. కవర్లని విప్పదీయడులే రంగయ్య. కంపెనీల ఏడ్రసుల కోసమే ఈ తాపత్రయమంతా" నరసింహానికి ధైర్యం కలిగేటట్టు నచ్చజెప్పాడు వాసుదేవరావు.

* * *

"చినబాబుగారూ" గుర్నాధం కేకతో గతస్మృతుల భావ తరంగాల వించి తేరుకొన్నాడు వాసుదేవరావు.

"గుర్నాధంగాడి బోడి సలహాల వల్లే చిక్కుల్లో పడ్డాను" మనస్సులో అనుకొని, పైకి మాత్రం గంభీరంగా మొహం పెట్టి, "రావోయ్, చెలాన్లు తయారు చేసేశావా! ఇదిగో క్యాష్ లెక్క పెట్టుకో."

గుర్నాధం అలా వెళ్ళగానే, ధర్మారావు ఇంట్లో కొచ్చేడు.

"ఏమిటి వాసూ అలా దిగాలుగా ఉన్నావ్?"

"నేనో గొడవలో పడ్డానన్నయ్యా"

"అదా, మూడ్రోజుల ముందే తెలుసు నాకు. నీ మూలంగా ఆ నరసింహం చెన్నయ్య చేత చావుదెబ్బలు తిన్నాడు. అయినా ఈ చిన్న విషయానికే బెంబేలు పడిపోతే నీవెలా వ్యాపారం చేస్తావ్!"

"అన్నయ్యా తప్పు జరిగిపోయింది. ఆ రంగయ్యగాడు బొంబాయి ఏడ్రస్‌తో పాటు, వాళ్ళు 'పెయింట్స్' ఏజెన్సీ కోసం ధరావత్తు కట్టాల్సిన గడువు మూడ్రోజులున్నాయనీ చెప్పగా, ఆ ఏజెన్సీని మనం కొట్టేయ్యాలనే ఉద్దేశ్యంతో డబ్బు పదివేలూ కట్టి ఏజెన్సీని మనం పొందాం. తర్వాత ధనలక్ష్మి వాళ్ళు ఆ కంపెనీతో 'కరెస్పాండెన్సు' చేసి, అసలు సంగతి తెలుసుకొన్నట్టుంది."

"అలా జరిగితే నీవు మాత్రం ఊర్కోంటావా చెప్పు."

"వ్యాపార మర్మాల్ని మనస్సులో పెట్టుకొని వ్యాపారం చెయ్యాలనీ, ఎవ్వరినీ సంప్రదించవద్దనీ నీ సలహా ప్రకారమే ఏడ్రసుల సేకరణ సంగతి నీతో చెప్పలేదన్నయా" కళ్ళనీళ్ళ పర్యంత మయింది వాసుదేవరావుకి.

ఆటోమేటిక్ బైనాక్యులర్

జపానులోని హోయా కార్పొరేషను వారు క్రొత్తరకం ఆటోమేటిక్ బైనాక్యులర్సును తయారు చేశారు దీనివలన కదిలే వస్తువులు స్పష్టంగా కన్పించగలవు. ఒకచోటునుండి మరొక చోటుకు కదులుతూ పరిశీలించే వానికి కూడా దృష్టి అతి చక్కగా వుండగలదు. అంతా ఆటోమేటిక్‌గానే జరుగుతుంది బటన్ నొక్కినపుడు యిందులోని రెండు అద్దాలు రెండు ప్రతిబింబాలను ఏర్పాటు చేస్తాయి. వస్తువు వున్న దూరం ఒక ఎలక్ట్రానిక్ యంత్రం లెక్కగట్టి అందిస్తుంది. దాని అనుగుణంగా చిన్న మోటారు దర్పణముల స్థానాన్ని అమర్చగలదు మానవ నేత్రం పనిచేసినంత వేగంగా యివన్నీ జరిగిపోగలవు. కదిలే వస్తువులను పరిశీలించడానికి యిది బహు చక్కగా వుంటుంది.

"ఎంక్వయిరీ ఎప్పుడు వాసూ?"

"మరునాటి ఆదివారమన్నయ్యా."

"ఇంకా మూడు రోజు లున్నాయిగా. పట్నానికి రేపే వెళ్తాస్తా. కలకత్తా కంపెనీ పేరొకటి ఏడ్రస్‌తో పాటు సృష్టించి కాగితంమీద రాసివ్వు. ఎంక్వయిరీలో వాళ్ళ ఆటల్ని కట్టిస్తా" నవ్వుతూ అన్నాడు ధర్మారావు.

* * *

పోస్టల్ ఇన్‌స్పెక్టర్, పోస్టుమాస్టరు, సబ్‌ఇన్‌స్పెక్టర్ పోలీస్ స్టేషన్‌లో టేబిల్ చుట్టూ వున్న కుర్చీలలో కూర్చొన్నారు. ఎదరగా కుర్చీలలో ధనలక్ష్మి కంపెనీతాలూకు చెన్నయ్య, రాధయ్య, వాళ్ళ గుమాస్తా గోపాల్, రావ్ అండ్ రావ్ కంపెనీ వాళ్ళయిన ధర్మారావు, వాసుదేవరావు, గుర్నాధం కూర్చొని వున్నారు. పోస్ట్‌మేన్ నరసింహం, పోస్టల్ క్లర్కు పవనకుమార్. పోలీస్‌స్టేషన్‌లో డ్యూటీలో ఉన్న ముగ్గురు కానిస్టేబిళ్ళు నిల్చొని వున్నారు.

మొదటపోస్టల్ ఇన్‌స్పెక్టర్‌మాట్లాడుతూ "ధనలక్ష్మి కంపెనీవాళ్ళు నాకిచ్చిన కంప్లెయింట్ ననుసరించి, మేము డిపార్టుమెంటు వాళ్ళయిన పోస్టుమాస్టరు గార్ని


ఇప్పుడు 20 పై. తగ్గింపుతో అందుకోండి
ట్రిలో
25% తక్కువ ఖరీదైన
నీలి డిటర్జెంట్ బిళ్ళ!
ట్రిలోతో వచ్చే నురుగు ఎక్కువ—గనక మీరు మరెన్నో బట్టల్ని ఉతికేయొచ్చు. మరే ఇతర డిటర్జెంట్ బిళ్ళతో కన్న మరింత ఎక్కువగా!
ట్రిలో ఎంతో బాగా శుభ్ర పరుస్తుంది—బాగా మురికి పట్టేసిన మీ బట్టల్ని కూడా శుభ్రపరచగల శక్తిగలది ఇది. దీంట్లోనే గల నీలి మందు మీ బట్టల్ని మరింత తెల్లగా బాగా రూపొందిస్తుంది.
ట్రిలో మరెంతోకాలం మన్నుతుంది—ఇది ముద్దగా అయిపోదు. దీన్ని పూర్తిగా అరిగిపోయేదాకా వాడేయొచ్చు.
అదనంగా నురుగు
అదనంగా శక్తి
అదనంగా పొదుపు
Triple Action
Trilo
Extra lather • Extra power • Extra economy
ఇప్పుడే కొని చూడండి—త్రివిధ చర్యగల ట్రిలో ఎంత ఎంతెంత మేలైనదో!
గోద్రెజ్
ఉత్పాదన
CHAITRA-G-144 TEL

కాంపిటీషన్

పోస్ట్‌మేన్ నరసింహాన్ని విచారించి, వాళ్ళ స్టేట్‌మెంట్లని రికార్డు చేశాను. కంప్లె యింట్స్‌లో కనుబరచిన కథనాన్ని ఒప్పు కొంటూ నరసింహం, 'కన్‌ఫెషన్' స్టేట్‌ మెంట్ రాసిచ్చాడు. మనం కాస్త ప్రొసీడ్ అయింతర్వాత అయ్యర్ని, రంగయ్యను పిలిపిద్దాం" అంటూ ఆగేడు.

"వ్యాపారంలో 'కాంపిటీషన్' పేరుతో, 'జెలసీ' రేకెత్తి మాత్సర్యం మనస్పర్థలు ఏర్పడుతాయనే ఉద్దేశ్యంతో నే నెప్పుడో పోస్టుమాస్టారు గార్ని మాకో పోస్టు బాక్సుని 'ఎలాట్' చెయ్యమని కోరాను. ఆయన వీలు కాదన్నారు" ఠక్కున అన్నాడు వాసుదేవరావు.

"ఈ పాయింట్ ఇంట్లో నాతో ఎందుకు చెప్పలేదురా?... దీంతో కేసుని బోల్తా కొట్టిచ్చేస్తా..." మనసులో అనుకొని, "ఇన్‌స్పెక్టర్‌గారూ. మా తమ్ముడు మా తపాలు డెలివరీకై ప్రత్యేకమైన ఏర్పాటును పోస్టుమాస్టరుగార్ని కోరిన సంగతి నోట్ చేసుకోండి," ఉద్వేగంతో అన్నాడు ధర్మారావు.

అందరూ ధర్మరావు వేపు ఆసక్తితో చూశారు.

"మాపై 'కంప్లెయిన్' చేసిన ధవలక్ష్మి కంపెనీ వాళ్ళే మా ఉత్తరాల్లోని విడసులు తెలుసుకొని, మేము వ్యాపారంలో పైకొస్తున్నామనే అసూయతో మా మీద అనవసరంగా రిపోర్టు పంపి మమ్మల్ని కించపరచాలను కొంటున్నారు. మొన్న మా కందిన మా కలకత్తా కంపెనీవాళ్ళు రాసిన ఉత్తరం ప్రకారం మా కంపెనీకి ఆర్థిక స్తోమతలేదని ఎవరో ఆ కంపెనీకి రాశారుట. మా కొచ్చే ఉత్తరాల విడస్‌లు గ్రహించి, ఆ కంపెనీకి ధవలక్ష్మి వాళ్ళే రాశారని మా అనుమానం" చెప్పుకపోతున్నాడు ధర్మారావు.

చిన్నయ్య కోపంతో లేచాడు.

"ధర్మారావుగారు చెప్పిందంతా అబద్ధం" అరిచాడు.

గుర్నాథం అందించిన ఫైల్‌ప్యాడ్‌ను తీసుకొని, ఓ కాగితం దగ్గర తన వేలిముద్ర నుంచి, ప్యాడ్‌ని సబ్‌ఇన్‌స్పెక్టర్‌కి అదించాడు ధర్మారావు.

సబ్‌ఇన్‌స్పెక్టర్ ఆ లెటర్ని చదివి, పోస్టల్ ఇన్‌స్పెక్టర్‌కి ప్యాడ్‌ని అందించాడు. పోస్టల్ ఇన్‌స్పెక్టరు ముఖకవళికలు కొంత

వారఫలం

2-10-1981 శుక్రవారం మొదలు 8-10-1981 గురువారం వరకు

మేషం : అన్ని రంగాలవారికి సదవకాశాలుం టాయి. రావలసిన బాకీలు వసూలు అగుటకు మార్గమున్నది. కళాసాహిత్య రంగాలలో ప్రగతి సూచక వారం. ఆరోగ్యలోపము లేదు. స్త్రీలకు : ఉన్నతి విద్యావకాశాలు వస్తువాహన సేకరణకు అవకాశం గల వారం.

వృషభం : మీ గొప్పదనాన్ని అణచివేయాలని ప్రయత్నించే వారుంటారు. వృత్తివ్యాపారాలు తృప్తిగా నుంటాయి. మిత్ర సహాయం ఆశించరానివారం. వ్యాపారం బాగాసాగి పోతుందని చెప్పటానికి వీలు లేదు. స్వతంత్రంగా వ్యవహరించటం ఏమంత మంచిదిగాదు. స్త్రీలకు: హాయి, ఆనందం, ఆర్థిక లాభంగల వారం.

మిథునం : మానవులకు, కార్యసాధకులకు, వ్యాపార దక్షత గలవారికి సహనంతో వ్యవహరించదగిన వారం. బంధు సహాయం అపేక్షించదగినవారం. క్రయ విక్రయాలలో అనుకూలత గలదు. స్త్రీలకు: కళాసాహిత్యరంగాలలో సంభవం. క్రీడాపనిలో లాభంగలదు.

కర్కాటకం : మీకు సహాయం చేసేవారు జారుకుంటారు. అందువల్ల అన్నివిధాలా హెచ్చరికతో మెలగాలి. వ్యాపారవృత్తులలో మీకు అనుకూలతగలదు. భయంతోనో, భక్తితోనో అన్నిరంగాలలో మెలగాలి. స్త్రీలకు : అధిక విద్యార్జనకు, దూర ప్రాంతాల ప్రయాణానికి, వృత్తిలో ప్రగతికి ఇది అనుకూల వారం.

సింహం: మిమ్మల్ని డబ్బు అడగడానికి చాలమంది ప్రయత్నిస్తారు. ఎంత జాగ్రత్తగా వ్యవహరిస్తే అంతమంచిది. ఉద్యోగవృత్తులందు ప్రగతి సాధించనున్నారు. కొందరికు నూతనంగా ఉద్యోగాలు లభించనున్నాయని గ్రహించాలి. స్త్రీలకు: ఆస్తి కొనుగోలు చేయటం ముఖ్యవిషయం.

కన్య: మోయలేని బరువు నెత్తిన పెట్టుకోకండి. పరులకు సహాయం చేయాలనే తాపత్రయం ఏమంత మంచిది? ఆదాయం బాగానే ఉంటుంది గాని వ్యయం కూడా చెప్పదగినంత గలదు. ఈవారం ఇళ్ళు, నగలు సమకూర్చుకోగలుగుతారు. స్త్రీలు: అన్నిరంగాలలో ముందంజ వేయటానికి అనుకూల కాలం. గ్రహస్థితిలో క్రమంగా అనుకూలత కనిపించనున్నది.

తుల: పరువుప్రతిష్ఠలని, మానం, మేషం ఎంచుతూ కూర్చోకండి. వ్యయ శనిబాధ మరీ అతిశయించే మార్గమున్నది. అనవసరంగా ధన వ్యయం చేయవలసివస్తుంది. జాగ్రత్త వహించండి. రోడ్డు ప్రమాదానికి గురికాకుండా చూచుకోవాలి. స్త్రీలకు: ముందువెనుకలాలోచించి, అన్నిరంగాలలో మెలగాలని గ్రహించాలి.

వృశ్చికం: మీనుండి చాలకాలంగా దూరం పోయిన మిత్రులో, బంధువులో మరలా మీతో చేరే ప్రయత్నాలుండగలవు. బంధుప్రీతికై మిత్రమైత్రికై తహతహలాడుతారు. చాలకాలంగా ప్రగతి గానక నిలచిన వ్యవహారాలు మరలాసాగిపోయే మార్గం కనిపిస్తుంది. వ్యాపారంబాగాసాగిపోతుంది. స్త్రీలకు : విద్యాయోగ్యతలకు అవకాశం ఆదాయాభివృద్ధి ఉత్సాహం కనిపిస్తుంది.

ధనుస్సు: ఆదాయానికి లోపంలేదు వ్యర్థ ప్రయాణాలు, ప్రయత్నాలుండగలవు. ఆరోగ్యం లోపిస్తుంది. రాజ్యభావంలో గురుశనులున్నారుగా. గోచారరీత్యా మీకు వారుఅపకారం చేయనున్నారు. వయసు మీరినవారు మరీ జాగ్రత్త పడాలి. స్త్రీలకు : సుఖసంతోషాలు, ఆదాయాభివృద్ధి అధికారాభివృద్ధి కనిపిస్తుంది.

మకరం : ధన దాయమున్నది. ఉద్యోగంలో అభివృద్ధి కనిపిస్తుంది, క్రయ విక్రయాలలో లాభించే మార్గమున్నది. అధికారులవలన జరుగ వలసిన పనులు సుకరంగా సాగిపోతాయి. బంధు విరోధం కలుగుతుందేమో జాగ్రత్త! స్త్రీలకు : కొందరకు దూరదేశానికో, విదేశానికో ప్రయాణం చేయవలసిన పరిస్థితులేర్పడుతాయి. ఆదాయంగల వారమే

కుంభం : అప్పులు వసూలు చేయటంలో శ్రద్ధవహిస్తే, మీకు అనుకూలదాయకమే జాయింటు వ్యాపారస్థులు జాగ్రత్తగా సంచరించదగినవారము. చిత్రరంగంలో, రాజకీయ రంగంలో సంఘంలో మీకు ప్రతిష్ఠ అతిశయించే మార్గమున్నది. స్త్రీలకు :కుటుంబానందం, ఆదాయం సుఖం, విజయం గలవారం.

మీనం : ఏపని చేసినా, ఏవ్యాపారం పట్టినా ఏ వ్యవహారంలో జోక్యం కలుగజేసికొనినా, ఏవస్తువులు క్రయంచేసినా, శ్రద్ధావసరం. ముఖ్యులెవరో యింటికి రావటం, ముఖ్య విషయాలు తెలిసికోవటం జరుగుతుంది. స్త్రీలకు : వస్తుసేకరణ నూతన విషయాలు తెలిసికోవటం, రాజకీయంగా లాభించటం జరుగుతుంది. ఆరోగ్యలోపంలేదు.

— విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

మారాయి, ఆ కాగితాన్ని చూచి చదివేక—

"ధర్మారావుగారు చెప్పిందాంట్లో నిజం లేకపోలేదు" అన్నాడు సబ్ఇన్‌స్పెక్టర్.

"మేమూ లెటర్ని చూడాలి" అంటూ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ దగ్గరికెళ్ళాడు రాధయ్య.

"డోంట్ బి విక్సయిటెడ్" అన్నాడు సబ్ఇన్‌స్పెక్టర్.

"మీ రెండు కంపెనీల ఉత్తరాల డెలివరి విషయంలో మీకికమీదట మనస్పర్థలురాకుండా మీ లెదర్ బ్యాగ్సును పోస్టుమాస్టారుగారికిస్తే ఉత్తరాల సార్టింగయిన వెంటనే వాటిని బ్యాగులలో ఉంచి మీమీ ఏజెంట్లకు అప్పజెప్పే ఏర్పాటుమ రేపటినుంచే చేయిస్తాను. ఈ ఊళ్ళో మీ కంపెనీలు రెండూ మంచి వ్యాపార సంస్థలు. ఇలా లేనిపోని ఫిర్యాదులు పంపి డిపార్టుమెంటు వాళ్ళని ఇరకాటంలో పెట్టడం భావ్యం కాదం"టూ లేచాడు పోస్టల్ ఇన్‌స్పెక్టర్.

"ఈ కాంప్రమైస్ ఫార్ములా సబబుగా ఉందం"టూ సబ్ఇన్‌స్పెక్టర్ కూడా కుర్చీలోంచి లేచాడు.

ఇంట్లో కొచ్చింతర్వాత వాసుదేవరావు ష్యాడ్‌లోని లెటర్ని చూస్తూ, "కలకత్తా కంపెనీ లెటర్‌హెడ్‌ని 'మోనోగ్రాం'తో సహా ప్రింట్ చేయించి, 'మేటర్' టైప్‌చేయించి రబ్బర్ స్టాంపు కూడా తయారు చేయించి, ఉత్తుత్తి సంతకం కింద స్టాంపు వేయించి, సబ్ ఇన్‌స్పెక్టర్ని నమ్మేలా చేశావన్నయ్యా."


"లెటర్ కంటే ముఖ్యం వందరూపాయలు బాగా పన్జేసినాయ్."

"వంద రూపాయ లేమిటన్నయ్యా?"

"వాసూ! వారం రోజుల క్రితం రైటరొచ్చి, సబ్ఇన్‌స్పెక్టర్ రెండొందల్రూ అప్పుగా అడిగి పట్టుమ్మన్నారని నన్నొప్పుడిగడు. నేనొచ్చి కలుసుకొంటానని రైటర్‌తో చెప్పి వెంటనే సబ్ఇన్‌స్పెక్టర్ని కల్సుకొని నీవు ఇంట్లోని బీరువా తాళాన్ని పట్టుకెళ్ళావనీ, జేబులో వందే ఉందనీ చెబుతూ వందిచ్చి, ఆ సొమ్ముని తిరిగివ్వనవసరం లేదని చెప్పి వచ్చేశాను. ఆ సహాయం వల్లే, సబ్ఇన్‌స్పెక్టర్ వాళ్ళ ఉత్తరాన్ని చూడాలన్న కోరికను తిరస్కరించి మనకెంతో సహాయం చేశాడు. లేకుంటే గొడవయి వుండేది."

"ఆఫీసర్లు అప్పు అడిగితే, కొంత సొమ్ముని ఉచితంగా వాళ మొహాన్ని పారేయటం కూడా వ్యాపార సంబంధమైన కిటుకే" మనస్సులో అనుకొన్నాడు వాసుదేవరావు.





డాక్టర్ సలహాలు

— డా॥ కె. వెంకటేశ్వరరావు

పి. జి. ఎస్. కె. — గుంటూరు

నా పాదాల చుట్టూ పగుళ్ళు వచ్చి చాలా బాధ కలుగచున్నది. దీనికి నివారణ ఏమిటి ?

దీనిని ఎపిడెర్మో ఫైటోసిస్ అని అంటారు. దీనికి బెంజాయిక్ యాసిడ్ ఆయింట్‌మెంట్ పై పూతగా కొన్నాళ్ళపాటు వాడాలి. తడిలో తిరగటం మానాలి. కాళ్ళకి ఇంట్లో కూడా మెత్తని చెప్పులు వేసుకొని నడుస్తూండటం మంచిది.

ఆర్. పి. ఆర్. ఆర్. — శ్రీకాళహస్తి

ఒక్కసారి ఒకస్త్రీ, ఒక పురుషుడు సంభోగించగనే గర్భం వస్తుందా ? తాత్కాలికంగా గర్భనిరోధకానికి మాత్రలు వాడవచ్చా ? అవి వాడుటవలన ఏమైనా ఇబ్బందులుగాని, అపాయాలుగానిఉన్నవా? ఈ మాత్రలు ఎప్పటి నుండి, ఎప్పటి వరకు ఏ మోతాదులో వాడవచ్చును. పురుషులు ఏమివాడవచ్చును. స్త్రీలు ఏ మాత్రలు వాడ వచ్చును ?

ఒకేసారిగా జరిగిన సంభోగానంతరం గర్భం వచ్చే అవకాశం తప్పకుండా ఉన్నది. వోవ్యులేషన్ సమయము సంభోగించిన సమయముూ ఒకటే అయితే ఈ అవకాశం తప్పకుండా ఉంటుంది.

తాత్కాలికంగా పిల్లలు పుట్టకుండాఉండటానికి మాత్రలు వాడవలసి ఉంటుంది. ఈ మాత్రలు వాడకంవల్ల పెద్దగాఇబ్బందులు లేవు. బహిష్టు అయిన అయిదవ రోజు నుంచి ఆ పాకెట్‌లోని 21 లేక 22 మాత్రలు అయ్యేదాకా రోజుకి ఒకటివంతున స్త్రీలు వాడవలసి ఉంటుంది.

పురుషులకి గర్భనిరోధక మాత్రలు ఈ రోజు వరకు వాడుకలో లేవు.

కె. కె. ఎమ్. — శివకోడు

మా వదిన వయస్సు 25 సం.లు. పెళ్లయి 7 సం.లు అయినది. ఇంత వరకూ పిల్లలు కలుగలేదు. డాక్టరు సలహాపై చిన్న ఆపరేషన్ గూడా చేయించినాము. ఆపరేషన్ అయి రెండు సంవత్సరములు అయినది. ఇంత వరకూ గూడా కాన్పు రాలేదు.

పిల్లలు పుట్టక పోవటానికి స్త్రీ పురుషులిరువురిలో ఎవరిలోనైనా లోపం ఉండవచ్చును.

పురుషులలో స్పెర్మ్‌కవుంట్ తక్కువ అవటం, వాటిలో ఎక్కువవాటికి చలనం లేక పోవటం వంధ్యత్వానికి ముఖ్య కారణం. సెమెన్ టెస్ట్ చేయటం వల్ల వీటి పరిస్థితి తెలుస్తుంది.

స్త్రీలలో గర్భాశయం పెరగక పోవటం, గర్భాశయపు లోపలిగోడలు రోగగ్రస్తమవటం, ఫెలోపియన్ ట్యూబ్‌లో మార్గావరోధంఏర్పడటం ముఖ్య కారణాలవుతాయి. వారికి 'డిఅండ్‌సి' ట్యూబ్ టెస్టింగ్ మొదలయిన పరీక్షలు చేయించటం అవసరం. ట్యూబులలో అడ్డం ఉన్న వారికి చిన్న శస్త్రచికిత్స చేయవలసిన అవసరం వుంటుంది.

టి. వి. ఎస్. — అండలూరు

మా మామయ్యగారి అమ్మాయి వయస్సు 7సం.లు. కాని మాట్లాడలేదు. నడువలేదు. తనంతతాను లేచి నిలువలేదు. ఎవరైనా లేచి నిలుచోబెడితే తప్పటడుగులువేసి నడుస్తుంది. కాళ్ళు కొంచము సన్నగా వున్నాయి. నడవలేక దేకుతూ వెడుతుంది. ఇంతకుపూర్వం ఏడవటంగాని, నవ్వటంగాని చేసేదికాదు. ఎవరైనా పిలిచినా తనకు పట్టనట్టు కూర్చొని వుండేది. ప్రస్తుతం కొంచెము మెరుగు. ఇప్పుడు ఏడవటం, నవ్వటం, ఎవ్వరైనా పేరుపెట్టి పిలిస్తే వారివంక తలత్రిప్పి చూడటం చేస్తోంది. కాని మాట్లాడలేక పోవటం, నడవలేక పోవటం మామూలే. ఇదివరలో ఫిట్స్ వస్తూ వుండేవి.

దీనిని సెరిబ్రల్ పాల్సీ అని అంటారు. పుట్టే సమయంలోగాని, అంతకు ముందుగాని ఆక్సిజన్ లేకపోవటంవల్ల మెదడు దెబ్బతింటే ఈ రోగం వస్తుంది.


మొదట్లో ఫిట్సు రావడం, కాళ్ళు, చేతులు బిగుసుకున్నట్లు ఉండటం జరిగి కాలక్రమేణా మెరుగుపడుతుంది. అలాగే మాట్లాడక పోవటం, నడవలేక పోవటంకూడా కొన్ని ఏళ్ళ తర్వాత గానీ మామూలు పరిస్థితికి రావు.

కె. వి. — కళియంబాకం

మీరు డాక్టరు సలహాలలో కుష్ఠువ్యాధిగురించి వ్రాస్తూ, కుష్ఠువ్యాధి మొదటిలక్షణం స్పర్శజ్ఞానంలేని తెల్లని మచ్చలేర్పడటమే అన్నారు.

స్పర్శ జ్ఞానములేని తెల్లని మచ్చలు పోయి, స్పర్శజ్ఞానము కలిగి మరల మామూలుగా ఉండుటకు ఏ మందులు ఎలా వాడాలో, తీసుకోవలసిన జాగ్రత్తలు తెలుప ప్రార్థన?

ఈ మచ్చలు "డాప్సోన్" మాత్రలు రోజుకి 100 మి.గ్రా. (పెద్దవారికి) ప్రతిరోజూ వాడటంవల్ల రెండు మూడు సంవత్సరాలలో మానటం జరిగి స్పర్శజ్ఞానం మరలా వస్తుంది.



నాటకసభకు ప్రారంభోత్సవం !

రాష్ట్ర నాటక అకాడమీ ఆధ్వర్యాన ఆగస్టు 27న హైదరాబాద్ నాటక సభకు సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి రవీంద్రభారతిలో ప్రారంభించారు. ఈ సభకు వాణిజ్య భవనాల శాఖ మంత్రి శ్రీ దివి కొండయ్యచౌదరి దీనికి అధ్యక్షుడు, శ్రీ కళా సుబ్బారావు దీనికి కార్యదర్శి. శ్రీ దివి కొండయ్యచౌదరి స్వాగతోపన్యాసంలో ఈ సభ రాష్ట్ర ప్రభుత్వపు ఆర్థిక సహాయంపై ఆధారపడకూడదని, స్వయంగా ధన సంపాదనకు ప్రయత్నించాలని, ప్రారంభంలో కనీసం నెలకొక నాటకం ప్రదర్శించాలని అన్నారు. శ్రీ రామమూర్తి ప్రసంగిస్తూ, నాటక అకాడెమీ ఏటా ప్రముఖ రంగస్థల కళాకారుల చిత్రాలను ప్రచురిస్తుందని, వృత్తి నాటక సంఘాలు నెలకు మూడు నాటకాలు, ఔత్సాహిక నాటక సంఘాలు నెలకొక నాటకం ప్రదర్శించే ఏర్పాటు చేస్తామని అన్నారు. పిదప శ్రీ శ్రీరామమూర్తి, బళ్ళారి రాఘవ, హరి ప్రసాదరావు, జి. రాజారావు, కన్నాంబ, స్థానం నరసింహారావు, నాటక కర్త గురజాడ అప్పారావు చిత్రాలు గల అకాడెమీ క్యాలెండరును ఆవిష్కరించారు. ఈ సందర్భంలో డాక్టర్ దివాకర్ల వెంకటావధాని సంస్కృత నాటకాలు, పద్య నాటకాలను గురించి, ప్రత్యేకంగా ప్రసంగించారు. అధ్యక్షత వహించిన నాటక అకాడెమీ అధ్యక్షురాలు శ్రీమతి జమునారమణారావు ప్రసంగిస్తూ, బళ్ళారి రాఘవ శత జయంతి సందర్భంగా రాఘవ స్మారక తపాలా బిళ్లను విడుదల చేయడానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించిందని, అక్టోబర్‌లో ఈ తపాలా బిళ్ల విడుదల కాగలదని అన్నారు. ప్రేక్షక సభల సమాఖ్య అధ్యక్షుడు, రాష్ట్ర విధాన సభాపతి శ్రీ కోన ప్రభాకరరావు ప్రసంగిస్తూ, ప్రేక్షక సభలు కళలను ప్రోత్సహించడమే కాక, ప్రేక్షకులలో మంచి అభిరుచిని పెంపొందించాలని కోరారు. శ్రీ కళా సుబ్బారావు వందన సమర్పణ చేశారు.

గూండాలను తెగిస్తే బహుమతి :

ముఖ్య మంత్రి శ్రీ అంజయ్య సెప్టెంబర్ 2వ తేదీన తార్నాకా వద్ద వాణిజ్య భవన సముదాయానికి ప్రారంభోత్సవం చేస్తూ, నిత్యావసర వస్తువులను నల్ల బజారులో అమ్మే వారిని, శాంతి భద్రతలకు భంగం కలిగించేవారిని తెలియజేస్తే ప్రభుత్వం బహుమతిస్తుందని, ఉద్ఘాటించారు. ప్రజలు ఇలాంటి సమాచారాన్ని చేరవేస్తే, దానిని రహస్యంగా ఉంచుతామని, నల్ల వ్యాపారులను, సంఘ విద్రోహులను అణచి వేయడంలో ప్రజల సహకారం అవసరమని ఆయన అన్నారు. "నల్ల బజారులో సరుకులను అమ్మే వారిని, నిత్యావసర వస్తువులను అక్రమంగా నిల్వ చేసే వారిని, శాంతి భద్రతలకు భంగం కలిగించేవారిని సహించము. ఎవరిని ఎక్కడ పెట్టాలో అక్కడ పెడతాం అని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వం ఇచ్చిన వాక్ స్వాతంత్ర్యాన్ని మత స్వాతంత్ర్యాన్ని కొంత మంది దుర్వినియోగం చేస్తున్నారని,మతోన్మాదంతోనేసున్నాచేస్తే ప్రభుత్వం

హైదరాబాద్ నోట్‌బుక్

పూరుకోదని ముఖ్య మంత్రి మరొకసారి హెచ్చరిక చేశారు. ఈ ప్రారంభోత్సవానికి రాష్ట్ర పురపాలక శాఖ మంత్రిణి శ్రీమతి సరోజినీ పుల్లారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ భవన సముదాయాన్ని భాగ్యనగర్ పట్టణాభివృద్ధి సంస్థ నిర్వహించింది. ఈ వాణిజ్య భవన సముదాయం ప్రాంతంలోనే నగరాభివృద్ధి సంస్థ ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థులకై నిర్మించిన స్టేడియంను ముఖ్య మంత్రి విద్యార్థులకు అంకితం చేశారు.

మతం మార్పిడి విచారణ :

మతం మార్పిడి జరిగిన తమిళనాడులో పర్యటించి వచ్చిన సార్వదేశిక ఆర్య ప్రతినిధి సభ ఉపాధ్యక్షుడు శ్రీ వందేమాతరం రామచంద్రరావు ఆగస్టు 30న పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో మాట్లాడుతూ దేశంలోని వివిధ రంగాలను ఇస్లామీకరించడానికి జమాయతే ఇస్లామీ యత్నాన్ని, ఇతర మతాల వారిని మూకుమ్మడిగా ఇస్లాం



హైదరాబాదులోని త్యాగరాయ గానసభలో అరుణిమ నృత్యకళాక్షేత్రం ప్రథమ వార్షికోత్సవంలో కుమారి మామిడి అరుణిమ కూచిపూడి నృత్యం ప్రేక్షకులని అలరించింది.

మతంలో చేర్పించే యత్నాన్ని ఆర్య సమాజ భాగమైన సార్వదేశిక ఆర్య ప్రతినిధిసభ కృత నిశ్చయమై ఉందని నొక్కి చెప్పారు. వాణిజ్యం, బ్యాంకింగ్, విద్య, క్రీడలు, జర్నలిజం, పరిశ్రమలు, కార్మిక సంఘాలు మున్నగు వివిధ రంగాల్లోకి ముస్లింలను నింపి వేయడానికి జమాయతే ఇస్లామీ చేస్తున్నదని దానిని ఎదుర్కోవడానికి తొలి చర్యగా, సార్వదేశిక ఆర్య ప్రతినిధి సభ ప్రధాన కార్యాలయాన్ని హైదరాబాద్‌లో త్వరలో ఏర్పాటు చేయనున్నామని, పిదప తమిళనాడులోని మధురైలో మరొక కార్యాలయాన్ని ఏర్పాటు చేసున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యాలయం సామూహికంగా హిందువులను ఇస్లాంలో చేర్పించే సంఘటనలను నివారించడం కోసం ముస్లింలతో సత్సంబంధాలు పెంచుకొని,చర్చలు జరుపుతుందని, హిందూ ధర్మం గొప్పదనం గురించి వారికి వివరిస్తుందని, ఆయన అన్నారు. హరిజనులకు ఆత్మవిశ్వాసం కలిగించడానికి హిందూ మత సంస్థల అధిపతులు ముందుకు రావడం హర్షింపదగిందని ఆయన అన్నారు. ఇక ముందు పరిస్థితి విషమిస్తే, ప్రత్యక్ష చర్య తీసుకుంటామని ఆయన తెలిపారు. తమ పరిశ్రమలలో పని చేసే హరిజనులను ముస్లిం పరిశ్రమల యజమానులు ఇస్లాంలో చేర్పడానికి ప్రయత్నిస్తున్నారని, విదేశాల జోక్యం వల్లనే మతం మార్పిడులు జరుగుతున్నాయని ఆయన అన్నారు.

ముఖ్యమంత్రి స్పష్టీకరణ :

"పత్రికలు నన్ను గురించి ఎంత వ్రాసినా ఏమీ జరుగదు. పత్రికల కాకిగోలతో జరుగబోయేదేమీ లేదు. నా సంగతి ఇరవైయేళ్లుగా మా అమ్మ శ్రీమతి గాంధీకి తెలుసు. నా అర్హతలేమో, నా యోగ్యత ఏమో ఆమెకు తెలుసు. అవన్నీ తెలిసే ఆమె నాకీ పదవి ఇచ్చింది" అని ముఖ్య మంత్రి శ్రీ అంజయ్య సెప్టెంబర్ 1వ తేదీన పత్రికా విలేఖరుల గోష్ఠిలో కుండ బద్దలు కొట్టినట్లు చెప్పారు. "పార్వతీదేవి నలుగు పిండితో విఘ్నేశ్వరుణ్ని సృష్టించినట్లే నన్ను ముఖ్యమంత్రిని చేసింది. ఆమెకు ఇష్టం ఉన్నంత కాలం నేను ముఖ్య మంత్రిగా ఉంటాను. పదవిని నిలుపుకోవడానికి విధానసభ సభ్యుల వెంట బడనక్కరలేదు. ఢిల్లీకి వెళ్లి వారి వీరి కాళ్లా వేళ్లా పడక్కరలేదు" అని ఆయన స్పష్టంగా చెప్పారు. తాను పెద్ద కుటుంబంలో పుట్టలేదని, పెద్దగా చదువుకోలేదని, రెండణాల కూలీగా జీవితం ప్రారంభించానని అందరికీ తెలుసునని ముఖ్య మంత్రి అన్నారు.

ఉపశ్రుతి :


ఆస్థాన కవి గాయక చిత్ర కారాదులను ముఖ్య మంత్రి నియమించారు గదా. ఆస్థాన విదూషకుణ్ని కూడా నియమిస్తే, బాగుండదా?— అని ప్రశ్నించారు ఒకాయన. ముఖ్య మంత్రి హాస్యరస పూర్ణులు. ఆ నిర్ణయం ఆయనకే వదిలి వేద్దాం— అన్నారు మా సంభాషణ వింటున్న పెద్ద మనిషి ఒకరు.

— తిరుమల రామచంద్ర



everest/81/SH/218-tl

ఓం శ్రీ మాత్రే నమహః



నవశక్తి నిలయం నుంచి భక్తులకు సువర్ణ అవకాశము

దైవదత్తమైన వస్తువులు రూపొందించు సంస్థ

శ్రీశ్రీ జగద్గురువులు కంచి, శృంగేరి, గొండలస్వామివార్ల ఆశీర్వాదముతో

I. చక్రములు - పూజకొరకు : (అధిష్టానదేవత వివరములు ఉపయోగించు పద్ధతితోసహా)

★ 1. శ్రీ మహామేరు (పంచ లోహములు) 4 సెం.మీ. 4 సెం.మీ, వెల రూ. 250—00.

★ 2. శ్రీచక్రం(రాగి) 8సెం.మీ. 8సెం.మీ వెల రూ.115—00 (శ్రీమహామేరుమరియు శ్రీచక్రంయొక్క అధిష్టానదేవతలలితాత్రిపురసుందరి) పూర్వ పుణ్య విశేషముగలవారు మాత్రమే ఈ పూజ చేయు సంకల్పమును కలిగి ఉందురు. అత్యంత శక్తివంతమైన యంత్రము. ఈ పూజ వలన సంపద, సౌభాగ్యము, విజయము చేకూరగలవు. కులము, మతము, లింగబేధములు లేక ఎవరైననూ పూజ సలుపవచ్చును.

★ 3. ధనరక్షణచక్రం : లక్ష్మీదేవి అధిష్టానదైవం. ఈ పూజ చేయువారికి అంతులేని ధనము, సంపద, సుఖసంతోషాలను అనుగ్రహింపగలదు. (రూ. 115—00)

★ 4. శ్రీ మహాగణపతి చక్రం : — ఈ చక్రమునకు అధిష్టానదైవం శ్రీ మహా గణపతి, అన్నివిధములైన కష్టాలనుంచి, బాధలనుంచి వెంటనే విముక్తి గలిగించును. తలపెట్టిన అన్నికార్యములు నిర్విఘ్నముగా పూర్తగునట్లు తోడ్పడును. (రు. 115—00)

★ 5. శ్రీ సుబ్రహ్మణ్య చక్రం : శ్రీ సుబ్రహ్మణ్యస్వామి అధిష్టానదైవము. శరీరక బాధలు, భూత ప్రేత పిశాచ భయమునుంచి భయమును, బాధను తొలగించును. పిచ్చి, నరముల దుర్బల్యము, దుష్టగ్రహబాధలు, గాలిచేష్టలు, మొదలైన అన్ని పీడలను ఈపూజవలన తొలగించుకొని సుఖముగా ఉండవచ్చును. (రు. 115—00)

★ 6. బాల మహా త్రిపురసుందరి చక్రం : ఈ చక్రముయొక్క అధిష్టానదేవత తొమ్మిదిశక్తులలో చిన్నదైన బాల త్రిపురసుందరి. అత్యంత మహిమాన్వితమైన దేవత. 48 దినములు నియమానుసారము పూజ సల్పినవారికి అష్ట మహాసిద్ధులు లభింపజేసి పేరు ప్రఖ్యాతులు సౌభాగ్యమును సిద్ధింపచేయును. శ్రీ విద్యాపూజకు ఇది నాంది (రు. 115—00)

★ 7. దృష్టినివర్తి యంత్రము : ఆధునిక కాలమునకు మిక్కిలి ఉపయోగ్యమైనది. భగవాన్ దత్తాత్రేయస్వామి వారిచే లోకమునకు ఈ యంత్రము ప్రసాదించబడినది. ఈ యంత్రమును కలిగియున్నవారికిదుష్టశక్తుల ప్రభావాన్ని తొలగించి, దృష్టిదోషమును హరించి, ప్రమాదములు మొదలైనవి జరుగకుండాను, ఎటువంటి ఒడుదుడుకులు, కష్టములు సంభవించకుండా కాపాడును. గృహములోగాని, కార్యాలయములోగాని, దుకాణములోగాని, కారు, లారి, స్కూటరు (రోడ్డు ప్రమాదాల నివారణకు) కూడ ఉంచుకొనవచ్చును. వ్యాపారంలో లాభాన్ని అభివృద్ధిపరచి గృహములో సౌభాగ్యమును పెంపొందించును. (రు. 45—00)

II. వెండి దేవతామూర్తులుగల డాలర్లు : (శరీరముపై ధరించుటకు)

★ 8.	శ్రీ కామాక్షి డాలర్ (విజయము సంపద, సౌభాగ్యములు, సంతోషములకు)	రు. 45—00.
★ 9.	శ్రీదేవి కుమారి డాలర్ (లోక శ్రేయస్సుకు, శత్రు జయమునకు)	రు. 45—00.
★10.	వివాహప్రాప్తి డాలర్ (శీఘ్ర కల్యాణానికి, ప్రేమ విజయానికి)	రు. 45—00.
	మీ నక్షత్రము తెలియపర్చిన ఎడల మీ పేర్న పూజ చేయబడును. 108 రోజులలో ఫలితము ఇవ్వగలదు	రు. 45—00.
★11.	ధనప్రాప్తి డాలర్ (సర్వసంపదలు, ధనము, భాగ్యలాభమునకు)	రు. 45—00.
★12.	బాలారిష్టము డాలరు (1 నుంచి 7 ఏండ్ల వయసు గల పిల్లలు ధరించుటకు కకువాయి దగ్గు, ఫిట్సు, ఇతర చిన్నబిడ్డ చేష్టలను రూపుమాపును)	రు. 25—00,
★13.	మాంగల్యభాగ్యడాలరు (స్త్రీలధారణకు) భర్త దీర్ఘాయువునకు, సంతోషకరమైన వివాహ జీవితమునకు)	రు. 45—00.
★14.	దృష్టినివృత్తిడాలరు (అన్ని రకముల దృష్టిదోషములు తొలగించును (పై 7వ ఐటం చూడుము)	రు. 45—00.

★15. జపమాలలు : (a) అసలు రుద్రాక్షమాల (54) వెండి తీగతో రూ. 250—00.
(b) స్ఫటిక మాల (54) డిటో 60—00.
(c) తులసి మాల (54) డిటో 60—00.

మీరు ఆర్డరు పంపునపుడు వస్తువు వెలలో 50 శాతమును, ఆర్డరుతో పంపవలెను. వస్తువును, పూజ చేసిన అనంతరము వి.పి.పి. ద్వారా మీకు పంపబడుతుంది. ఆర్డరు ఇచ్చునపుడు మీ జన్మ నక్షత్రము, పేరును తప్పక తెలియచేయండి.

ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో మాత్రమే.

Visvakarmagnya Swami Sri S. T. Muruga Bushanam,
Sri Vidya Upasakar and President,
NAVASAKTHI NILAYAM,
153, Lloyds Road (Opp. to State Bank), GOPALAPURAM,
MADRAS-600086, (Phone 812013)

ధర్మపథం

దాంపత్య తత్త్వం

భరించబడేది భార్య, భరించేవాడు భర్త అని భార్యా భర్తృ శబ్దాల అర్థం. దీనిని బట్టి తన సతీమణిని పోషించవలసిన బాధ్యత పురుషునికి వున్నదని తెలుస్తున్నది అంతే కాని, కొందరు భ్రాంతి పడుతున్నట్లు భర్తకంటే భార్య చాలా తక్కువ అని అభిప్రాయం కాదు.

ప్రాచీనకాలం నుంచి మహిళలకు ఎక్కువ గౌరవం ఉంటున్నది. భార్యకు 'అర్థాంగి' అనే పేరు ఉన్నది. అంటే తన శరీరంలో సగమన్నమాట. తన శరీరాన్ని ఎంత భద్రంగా కాపాడుకొంటున్నాడో, అలాగే భార్యను కాపాడుకోవాలి. మనస్సులలో కూడా భార్యాభర్తలకు అభిప్రాయ భేదాలు ఉండకూడదు. భార్యాభర్తలు అభిన్నంగా ఉండాలనే అభిప్రాయాన్నే జంపతీ, దంపతీ పదాలు తెలియ జేస్తున్నవి. ఆ పదాలలో ఒక్కొక్క దానికీ భార్యాభర్తలు ఇద్దరూ అర్థం. ఈ శబ్దాలే వారి ఐక్యతను వెల్లడిస్తున్నవి.

మానవులలోనే కాదు. దేవతలలో కూడా భార్యల యెడ ప్రగాఢమైన గౌరవాభిమానాలు కానవస్తున్నవి. తక్కినవారి సంగతి అలావుంచి త్రిమూర్తుల సంగతే చూడవచ్చును. బ్రహ్మదేవుడు సరస్వతిని నోట ఉంచుకుంటాడు. విష్ణువు లక్ష్మీదేవిని హృదయంపై నిలుపుతాడు. మహేశ్వరుడు పార్వతికి తన శరీరంలో సగ భాగాన్నే ఇచ్చివేసాడు. ఇది ఇప్పటి వారికి కొంత వికారంగానూ, హాస్యాస్పదంగానూ కనబడవచ్చును. కాని దీని అంతరార్థాన్ని తెలుసుకుంటే ఎలాంటి ఆక్షేపణ ఉండదు.

సరస్వతి వాగ్దేవి. వాగ్రూపమైనది. బ్రహ్మ వాక్కును నోటిలోనే కదా ఉంచుకోవాలి. అంటే— ఆయన ఆమెను మిక్కిలి ప్రశంసిస్తూ ఉంటాడన్నమాట. విష్ణువు లక్ష్మీదేవిని హృదయంపై ఉంచుకొన్నాడంటే— ఆమె యెప్పుడూ అతని హృదయంలోనే ఉంటుందన్నమాట. శివుడు అర్ధనారీశ్వరుడంటే ఏమిటి? తన భార్యను తన శరీరంలో సగ భాగంగా భావించి అధికంగా ప్రేమిస్తున్నాడన్నమాట!

"గృహిణీ గృహ ముచ్యతే." ఇంటికీ ఇల్లాలికీ భేదం లేదన్నమాట. గృహిణిలేని గృహం అడవిలోని పర్వత గుహ వంటిదే! భార్య వుంటేనే గృహం కలకల లాడుతూ వుంటుంది. శ్రమపడి యింటికి వచ్చిన యజమానికి ఆమె కనబడితేనే ఆనందం. మన పూర్వులు ఈ విధంగానే భావించారు. వివాహానికి వధూవరుల పరస్పర ప్రేమయే ప్రధానమని తెలిసిన వారందరూ ఒప్పుకొంటారు. కట్నాలమీదా, కానుకలమీదా ఆధారపడి జరిగే వివాహాలు తగిన వివాహాలు కావు

— బులుసు వేంకటరమణయ్య

వింత నౌక!

జపాను లోని సుమిటోమో భారీ పరిశ్రమల సంస్థవారు క్రొత్తరకం నౌకను తయారు చేస్తున్నారు. దీనిని నడపటానికి ఒక్క కెప్టెను మాత్రం చాలు. కెప్టెను గొంతును విని ఆయన ఆజ్ఞలను పాటించే పరికరాలను యీ నౌకలో అమర్చుతున్నారు. అందువలన కెప్టెను ఆజ్ఞలను యీ నౌక పూర్తిగా పాటించగలదు. మొదట కెప్టెన్ యొక్క ఆజ్ఞలు ఒక రేడియో రిసీవర్ ద్వారా గొంతును గుర్తించే పరికరాన్ని చేరుకుంటాయి. ఆ తర్వాత అవి ఎలక్ట్రిక్ సిగ్నల్స్‌గా మారి నౌకలోని ఇంజన్ను, యితర భాగాలను పని చేయించగలవు. ఈ నౌకా నిర్మాణం వచ్చే సంవత్సరానికి పూర్తి కాగలదు. ఆ తర్వాత యీ సంస్థ వారు మరికొన్ని మార్పులతో ఒకే కెప్టెన్ నడపగల మరికొన్ని నౌకలను నిర్మించ మన్నారు.

Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press, Mallikarjuna Rao Street Gandhinagar. Vijayawada-3. Editor : S. Radhakrishna.

క్లియరసిల్

ఇప్పుడు


అంతర్జాతీయమైన క్రొత్త ప్యాక్‌లో




క్లియరసిల్ మొటిమలను అదుపు చేసి, ముఖాన్ని తేట పరిచి, ఎంతో అందంగా కన్పించడానికి సహాయపడుతుంది.




అద్భుతమైన త్రివిధ చర్య
ఒక్క క్లియరసిల్ మాత్రమే త్రివిధ చర్యగలది.



1. మొటిమలను తెరుస్తుంది.
--ప్రత్యేక ఔషధీ యుక్త చర్య మొటిమల పైభాగాన్ని తుడిచి వేస్తుంది.




2. మొటిమలను మటుమాయం చేస్తుంది.
హానికరంగా ఒత్తకుండానే రసిని వెలికి వచ్చేట్లు చేస్తుంది.



3. మొటిమలను అరబెడుతుంది.
అదనపు నూనెను పీల్చి మొటిమలను మటుమాయం చేయడానికి తోడ్పడుతుంది.

ఉచితం క్లియరసిల్ ప్యాక్ కొన్న ప్రతిసారీ ఒక హెయిర్ బ్రష్ దాంతో ఉచితం

త్వరపడండి! సరుకు వున్నంత వరకే యీ కానుక.



క్లియరసిల్ ప్రపంచంలోని నం. 1 మొటిమల మందు

OBM/7411 TL



ఆసియాలో అత్యధిక సంఖ్యలోగల
'సుల్‌జర్' యంత్రాలపై నేయబడిన
ప్రతివారికీ నచ్చే, ప్రతి ఫ్యాషన్‌లోనూ
తయారయ్యే దర్జా అయిన సూటింగులు!
బొంబే డయింగ్
సూటింగులు
ఈ పేరు చెప్పగానే గుర్తించేది!